
దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176
epaper : https://varthaprabha.com
సమగ్ర వార్తా దినపత్రిక
విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ



సురేష్ కమ్యూనికేషన్స్
CSC
పాన్ కార్డు, పాస్‌పోర్టు
ఎ.ఎన్.యం రిజిస్ట్రేషన్. & రెన్యూవల్
డ్రైవింగ్ లైసెన్స్ స్లాట్ బుకింగ్స్
రైల్వే టికెట్లు బస్ టిక్కెట్లు రిజర్వేషన్
మనీ ట్రాన్స్‌ఫర్, మనీ విత్‌డ్రా
బైక్, కారు, ఆటో, ఇన్సూరెన్స్,
ఆర్.టి.ఎ సర్వీసెస్
ఆన్‌లైన్ జాబ్ & ఎగ్జామ్ అప్లికేషన్స్
జి.యన్.యం, బి.ఎస్సీ
లైఫ్ సర్టిఫికెట్లు
డోర్ నెం. 14-5-16, లేపాక్షి ఎదురుగా, గాంధీనగర్, విజయవాడ - 03



| విజయవాడ | సంపుటి : 25 | సంచిక : 128 | ది. 21-8-2026 | శుక్రవారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 25 | Issue No : 128 | Date : 21-8-2026 | Friday | Pages : 8 | Rs.1/- |


# దక్షిణాది ప్రగతికి సమష్టి అడుగులు

## 31వ సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశంలో ప్రసంగించిన ముఖ్యమంత్రి చంద్రబాబు

- రాష్ట్రాల మధ్య సహకారంతోనే వికసిత్ భారత్ లక్ష్యం
- 2047 నాటికి 10 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా దక్షిణాది రాష్ట్రాలు
- ఏపీ పునర్విభజన చట్టంలో అపరిష్కృత అంశాలపై తక్షణ నిర్ణయం
- షెడ్యూల్ 9, 10 సంస్థల విభజనపై త్వరిత నిర్ణయం తీసుకోవాలని కేంద్రానికి విజ్ఞప్తి
- గోదావరి--కావేరి అనుసంధానంతో 500 టీఎంసీలకు పైగా వరద జలాల సద్వినియోగం
- కుప్పం మీదుగా బుల్లెట్ రైలు.. దక్షిణాది రాష్ట్రాల ఉమ్మడి మౌలిక వసతుల ప్రతిపాదనలు



**మహాబలిపురం,ఆగష్టు 20 (వార్తాప్రభ) :** రాష్ట్రాల మధ్య ఉన్న సమస్యలను పరస్పర సహకారం, సమన్వయంతో పరిష్కరించుకోవాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. దక్షిణాది రాష్ట్రాలు కలసికట్టుగా ముందుకు సాగితే భారతదేశ అభివృద్ధికి మరింత బలమైన చోదకశక్తిగా నిలుస్తాయని పేర్కొన్నారు. 2047 నాటికి దక్షిణ భారత్ 10 ట్రిలియన్ డాలర్లకు పైగా ఆర్థిక వ్యవస్థగా ఎదిగే సామర్థ్యం ఉందన్నారు. తమిళనాడులోని మహాబలిపురంలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా అధ్యక్షతన జరిగిన 31వ సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశంలో సీఎం చంద్రబాబు ప్రసంగించారు. 24 అంశాలతో కూడిన ఎజెండాపై సమావేశంలో చర్చించారు. ఏపీ సహా దక్షిణాది రాష్ట్రాల సమగ్ర అభివృద్ధి గురించి ముఖ్యమంత్రి తన ప్రసంగంలో ప్రస్తావించారు. దక్షిణాది రాష్ట్రాల మధ్య పరస్పర సహకారం సాధించటమే లక్ష్యమని సీఎం పేర్కొన్నారు. కేంద్ర రాష్ట్రాల మధ్య విశ్వాసం, పరస్పర సహకారంతో సమస్యల పరిష్కారం జరగాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. ఏపీ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలను కలుపుతూ కుప్పం మీదుగా బుల్లెట్ రైలు కారిడార్‌ను అభివృద్ధి చేయాలని చంద్రబాబు ప్రతిపాదించారు. అమరావతి--బెంగళూరు--చెన్నై నగరాలను అనుసంధానించే ఈ మార్గం మూడు రాష్ట్రాల మధ్య ఆర్థిక కార్యకలాపాలకు మరింత ఊతం ఇస్తుందని వివరించారు. దక్షిణాది రాష్ట్రాల్లో ఉమ్మడి లాజిస్టిక్స్ నెట్‌వర్క్, డ్రై పోర్టుల ఏర్పాటు, దక్షిణ గ్రిడ్‌ను జాతీయ విద్యుత్ గ్రిడ్‌తో అనుసంధానం చేయడం, యూనివర్సిటీలు, ఇతర స్కిల్లింగ్ సంస్థలతో కలిసి సంయుక్త నైపుణ్యాభివృద్ధి వ్యవస్థను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రకృతి విపత్తుల సమయంలో ఏ రాష్ట్రం ఒంటరిగా ఉండకుండా పరస్పర సహాయానికి ప్రత్యేక విపత్తు నిర్వహణ టాస్క్ ఫోర్సును ఏర్పాటు చేయాలని కేంద్రానికి ప్రతిపాదించారు.

**తిరుపతి నుంచి అయోధ్య వరకు తీర్థయాత్ర సర్క్యూట్..** దక్షిణాది ప్రముఖ పుణ్యక్షేత్రాలను ఉత్తర భారతదేశంలోని ఆధ్యాత్మిక కేంద్రాలతో అనుసంధానిస్తూ ప్రత్యేక వారసత్వ, పర్యాటక, తీర్థ యాత్ర సర్క్యూట్ ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. తిరుపతి, శ్రీశైలం, కాంచీపురం, మధురై, రామేశ్వరం, మైసూరు వంటి ప్రాంతాలను వారణాసి, అయోధ్య, చార్ ధామ్ ప్రాంతాలతో అనుసంధానించడం ద్వారా దేశవ్యాప్తంగా ఆధ్యాత్మిక పర్యాటకానికి ప్రోత్సాహం కల్పించే అవకాశం ఉంటుందని ముఖ్యమంత్రి ప్రతిపాదన చేశారు. దేశ స్థూల ఉత్పత్తిలో దక్షిణాది ఐదు రాష్ట్రాల వాటా ప్రస్తుతం 31 శాతంగా ఉందని చంద్రబాబు పేర్కొన్నారు. 2047 నాటికి భారత్ 30--35 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగాలన్న లక్ష్యానికి దక్షిణాది రాష్ట్రాలు ప్రధాన భూమిక పోషిస్తాయని తెలిపారు. ఏపీ 2.4 ట్రిలియన్ డాలర్లు తమిళనాడు 2.6, కర్ణాటక 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థలుగా లక్ష్యాలు నిర్దేశించుకున్నాయని సమష్టిగా దక్షిణ భారత్ లోని రాష్ట్రాలన్నీ 10 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా ఎదుగుతాయని ముఖ్యమంత్రి వివరించారు.

**విభజన హామీల పరిష్కారం..** ఆంధ్రప్రదేశ్ పునర్విభజనకు సంబంధించిన పెండింగ్ అంశాలను చంద్రబాబు సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. రాష్ట్ర విభజన జరిగి 12 సంవత్సరాలు గడిచినా షెడ్యూల్ 9, 10లోని సంస్థల విభజన పూర్తికాలేదని పేర్కొన్నారు. ఆస్తులు, అప్పులు, సంస్థల విషయంలో సమ న్యాయం జరగాల్సిన అవసరం ఉందన్నారు. విభజన చట్టంలోని సెక్షన్ 66 కింద ఉన్న అంశాలపై కేంద్ర నిర్ణయం కోసం గడచిన 9 ఏళ్లుగా ఎదురుచూస్తున్నామని అన్నారు. విభజన చట్టంలోని సెక్షన్ 56లోని సమస్యలు, వనరుల లోటు, ఆర్థిక భారానికి సంబంధించిన అంశాలను కూడా పరిష్కరించాలని కేంద్రాన్ని కోరారు. ఏపీ అభివృద్ధిలో కేంద్రం అందిస్తున్న సహకారానికి చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. హామీ ఇచ్చిన 11 జాతీయ సంస్థల్లో 10 ఇప్పటికే ఏర్పాటు కావడం సంతోషదాయకమని అన్నారు. పోలవరం, సౌత్ కోస్ట్ రైల్వే జోన్, అమరావతి నిర్మాణంలో కేంద్ర సహకారం కీలకమన్నారు. ఢిల్లీలోని ఏపీ భవన్ అంశాన్ని కూడా ముఖ్యమంత్రి ప్రస్తావించారు. అమరావతి రాజధానికి చట్టబద్ధత కల్పించిన కేంద్రానికి ధన్యవాదాలు తెలిపారు. నీటి వనరులు, పచ్చదనం, జీవన ప్రమాణాలు, కనెక్టివిటీ, ఆర్థిక అవకాశాలను దృష్టిలో ఉంచుకుని నూతన రాజధాని నిర్మాణం చేస్తున్నామని సీఎం వివరించారు. చట్టంలోని షెడ్యూల్--13 కింద ఉన్న ప్రాజెక్టులకు వేగంగా అనుమతులు ఇవ్వాలని సీఎం కోరారు.



# స్థానిక ఎన్నికలు ప్రత్యక్షం.. వైసీపీకి గోల్డెన్ ఛాన్స్!

**అమరావతి,ఆగష్టు 20 (వార్తాప్రభ) :** రాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామం. పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి మున్సిపల్ చైర్మన్ లను, నగరపాలక సంస్థ మేయర్లను ప్రజలు నేరుగా ఎన్నుకునేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్లు ఏకగ్రీవంగా ఆమోదం పొందింది.
ఇకనుంచి మున్సిపల్ చైర్మన్ తో పాటు మేయర్లను ప్రజలే నేరుగా ఎన్నుకుంటారు. గతం మాదిరిగా కౌన్సిలర్లు, కార్పొరేటర్లు నుంచి ఒకరిని ఎన్నుకునే అవకాశం ఉండదు. ప్రతి పార్టీ నుంచి ఒకరే బరిలో దిగుతారు. అదే ఈ ప్రభుత్వానికి రెఫరెండం. ప్రతిపక్ష పనితీరుకు కూడా ప్రజలు ఆమోదించేందుకు అవకాశం. ముఖ్యంగా ఇది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అరుదైన ఛాన్స్ కూడా. ఎందుకంటే కూటమి ప్రభుత్వంపై తీవ్ర ప్రజా వ్యతిరేకత ఉందని చెబుతున్నారు జగన్మోహన్ రెడ్డి. అదే జరిగితే ఇది ప్రత్యక్ష ఎన్నిక కావడంతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఏకపక్షంగా విజయం సాధించేందుకు అవకాశం ఉంటుంది.

**చాలా సులువు..** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఒక్క మేయర్ అభ్యర్థిని.. మున్సిపల్ అభ్యర్థిని రంగంలోకి దించితే చాలు.. ఒకవేళ జగన్ మోహన్ రెడ్డి భావిస్తున్నట్లు ప్రభుత్వం పై తీవ్ర వ్యతిరేకత ఉంటే.. కచ్చితంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఏకపక్షంగా విజయం సాధించే అవకాశం ఉంది. గతం మాదిరిగా కౌన్సిలర్ల నుంచి.. కార్పొరేటర్ల నుంచి ఒకరిని ఎన్నుకుంటే మాత్రం ప్రలోభాల పర్వం నడుస్తుంది. ఆర్థిక భారం తప్పదు. క్యాడర్ కూడా ముందుకు రాని పరిస్థితి. అదే బలమైన అభ్యర్థిని బరిలో దించి చూస్తే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలం ఏ పాటిదో ఇట్టే తెలిసిపోతుంది. అందుకే ఈ ప్రత్యక్ష ఎన్నిక అనేది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఒక అవకాశంగానే చెప్పుకోవచ్చు. స్థానిక సంస్థల ఎన్నికల ద్వారా ఆ పార్టీ పుంజుకోవచ్చు కూడా.

**ఏకగ్రీవాలు లేకుండా..** వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎట్టి పరిస్థితుల్లో స్థానిక సంస్థల కు సంబంధించి ఏకగ్రీవాలు ఉండకూడదు అని పార్టీ శ్రేణులకు ఆదేశాలు ఇచ్చారు. ఎక్కడైనా ఏకగ్రీవలు జరిగితే ఊరుకునే అవకాశం లేదని తేల్చి చెప్పారు. అటువంటి చోట నియోజకవర్గ ఇన్చార్జిలను మార్చేస్తానని కూడా హెచ్చరించారు. అయితే అరుదైన అవకాశం ప్రభుత్వం వైసీపీకి ఇచ్చింది. ఎందుకంటే ప్రత్యక్ష ఎన్నిక అనేది ఒక సాహసం అని చెప్పవచ్చు. కానీ ఇటువంటి నిర్ణయానికి కూటమి వచ్చిందంటే పట్టణ ప్రజల్లో ప్రభుత్వం పట్ల సానుకూలత ఉంది అనేది బలంగా నమ్ముతోంది ప్రభుత్వం. ఒకవేళ ప్రజా వ్యతిరేకత విపరీతంగా ఉందని జగన్మోహన్ రెడ్డి బలంగా చెబుతున్న వేళ... ఈ ప్రత్యక్ష ఎన్నికల్లో మాత్రం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఓడిపోతే తప్పకుండా ఇబ్బందులు తప్పవు. పుంజుకున్నామన్న దశ నుంచి.. ఉనికి చాటుకోవాలన్న దశకు ఆ పార్టీ పడిపోవడం ఖాయం. అదే సమయంలో అధికార పార్టీకి ప్రతికూల ఫలితం వస్తే మాత్రం కౌంట్ డౌన్ మొదలైనట్టే.

# రాజీవ్ గాంధీ దార్శనికతతోనే ఆధునిక భారత నిర్మాణం


## -శ్రీ పెరంబుదూరులో రాజీవ్ గాంధీకి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఘన నివాళి



**శ్రీపెరంబుదూరు,ఆగష్టు 20 (వార్తాప్రభ) :** దివంగత మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా తమిళనాడులోని శ్రీపెరంబుదూరులో ఉన్న రాజీవ్ గాంధీ మెమోరియల్ వద్ద కర్నాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్, తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఘన నివాళులు అర్పించారు. దేశ నిర్మాణంలో రాజీవ్ గాంధీ అందించిన సేవలను ఈ సందర్భంగా ఆయన స్మరించుకున్నారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. రాజీవ్ గాంధీ తన దార్శనికత, ఆధునిక ఆలోచనలతో భారతదేశాన్ని 21వ శతాబ్దం వైపు నడిపించారని అన్నారు. ముఖ్యంగా సాంకేతిక, టెలికాం రంగాల్లో విప్లవాత్మక మార్పులకు ఆయన పునాది వేశారని పేర్కొన్నారు. కంప్యూటర్లు, ఐటీ రంగాల అభివృద్ధికి ఆయన తీసుకున్న నిర్ణయాలు నేటి డిజిటల్ భారత నిర్మాణానికి బలమైన పునాదిగా నిలిచాయని అన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, టెలికాం రంగాన్ని గ్రామస్థాయి వరకు విస్తరించేందుకు, రాజీవ్ గాంధీ కృషి చేశారని భట్టి విక్రమార్క తెలిపారు. దేశ ప్రజాస్వామ్య వ్యవస్థలో యువత భాగస్వామ్యాన్ని పెంచేందుకు ఓటింగ్ వయసును 21 ఏళ్ల నుంచి 18 ఏళ్లకు తగ్గించిన ఘనత రాజీవ్ గాంధీకే దక్కుతుందని ఆయన అన్నారు. స్థానిక స్వపరిపాలనను బలోపేతం చేసేందుకు పంచాయతీరాజ్ వ్యవస్థకు రాజ్యాంగబద్ధత కల్పించే దిశగా ఆయన కీలకమైన సంస్కరణలకు శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. స్థానిక సంస్థల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లను ప్రతిపాదించడం ద్వారా మహిళా సాధికారతకు కూడా బాటలు వేశారని చెప్పారు. విద్యా రంగానికి రాజీవ్ గాంధీ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇచ్చిందని భట్టి విక్రమార్క తెలిపారు. 1986లో జాతీయ విద్యా విధానాన్ని తీసుకురావడంతో పాటు, గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభావంతులైన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు జవహర్ నవోదయ విద్యాలయాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారని గుర్తుచేశారు. సాంకేతికత, విద్య, ప్రజాస్వామ్యం, స్థానిక పాలన వంటి కీలక రంగాల్లో రాజీవ్ గాంధీ చేపట్టిన సంస్కరణలు ఆధునిక భారతదేశ నిర్మాణంలో చిరస్థాయిగా నిలిచిపోయాయని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు.

# 71.80 లక్షల ఇళ్లకు చేరుకున్న టీడీపీ శ్రేణులు

- నేడు 2,53,832 ఇళ్లను సందర్శించిన పార్టీ నాయకులు, కార్యకర్తలు
- 70 లక్షల మైలురాయిని దాటి మరింత విస్తృతంగా ఇంటింటి పర్యటనలు
- ప్రజలతో పెరుగుతున్న ప్రత్యక్ష సంబంధాన్ని బలోపేతం చేస్తున్న 'ఇంటింటికీ తెలుగుదేశం'




**అమరావతి,ఆగష్టు 20 (వార్తాప్రభ) :** కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేయడంతో పాటు.. క్షేత్రస్థాయిలో ప్రజలతో ప్రత్యక్ష సంబంధాన్ని మరింత బలోపేతం చేసేందుకు తెలుగుదేశం పార్టీ నిర్వహిస్తున్న "ఇంటింటికీ తెలుగుదేశం -- 2 ఏళ్ల నమ్మకం -- అభివృద్ధి, సంక్షేమం" కార్యక్రమం 25వ రోజూ రాష్ట్రవ్యాప్తంగా ఉత్సాహంగా కొనసాగింది. 70 లక్షల ఇళ్ల సందర్శనల మైలురాయిని దాటి ముందుకు సాగుతున్న ఈ కార్యక్రమంలో భాగంగా 25వ రోజు రాష్ట్రవ్యాప్తంగా 2,53,832 ఇళ్లను టీడీపీ నాయకులు, కార్యకర్తలు సందర్శించారు. దీంతో ఇప్పటివరకు మొత్తం 71.80 లక్షల ఇళ్లకు పార్టీ శ్రేణులు చేరుకున్నారు. ప్రతి నియోజకవర్గంలోనూ ఇంటింటి పర్యటనలు విస్తృతంగా కొనసాగుతుండటంతో కార్యక్రమం మరింత వేగాన్ని అందుకుంది. ఇంటింటి పర్యటనల్లో భాగంగా కూటమి ప్రభుత్వం రెండేళ్లలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు అందుతున్న ప్రయోజనాలను పార్టీ శ్రేణులు వివరిస్తున్నారు. రైతులు, మహిళలు, యువత, పేదలు, మధ్యతరగతి వర్గాలకు ప్రభుత్వం అందిస్తున్న ప్రయోజనాలను ఆయా కుటుంబాల వద్దకు తీసుకెళ్తున్నారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల వివరాలను తెలియజేయడంతో పాటు ప్రజలతో నేరుగా మాట్లాడి వారి స్పందనను తెలుసుకోవడంపై పార్టీ శ్రేణులు ప్రత్యేకంగా దృష్టి సారిస్తున్నారు. స్థానికంగా ఉన్న అవసరాలు, మౌలిక వసతుల పరిస్థితి, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై వారి నుంచి సమాచారాన్ని సేకరిస్తున్నారు. ప్రజల నుంచి వచ్చిన అంశాలను సంబంధిత నాయకులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లేలా క్షేత్రస్థాయిలో సమన్వయం చేస్తున్నారు. ఇప్పటికే 71.80 లక్షల ఇళ్లకు చేరుకున్న 'ఇంటింటికీ తెలుగుదేశం-2026'.. కేవలం సంఖ్యాపరమైన లక్ష్యాన్ని చేరుకోవడానికే పరిమితం కాకుండా ప్రతి కుటుంబంతో ప్రత్యక్ష సంబంధాన్ని ఏర్పరచుకునే కార్యక్రమంగా ముందుకు సాగుతోంది.

# బెంగాల్లో భారీ విజయంతో సత్తా చాటిన మమత..!

## బార్ కౌన్సిల్ ఎన్నికలలో 15-3 తేడాతో సువేందు చిత్తు..!



**కోల్‌కతా, ఆగష్టు 20 (వార్తాప్రభ) :** పశ్చిమ బెంగాల్లో ఈ ఏడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత వరుస ఎదురుదెబ్బలు తింటున్న మాజీ ముఖ్యమంత్రి మమతా బెనర్జీని ఇవాళ ఘన విజయం వరించింది.రాష్ట్రంలో జరిగిన ఓ కీలక ఎన్నికల్లో మమత పార్టీ టీఎంసీ సత్తా చాటుకుంది. అదీ భారీ తేడాతో అధికార బీజేపీని చిత్తు చేసి మరీ ఈ విజయం సాధించింది. దీంతో రాష్ట్రంలో ఇంకా మమత పార్టీ టీఎంసీ బలంగానే ఉందని నిరూపితమైంది. పశ్చిమ బెంగాల్ బార్ కౌన్సిల్ కు తాజాగా నిర్వహించిన ఎన్నికల్లో మమతా బెనర్జీ పార్టీ టీఎంసీ సత్తా చాటుకుంది. పార్టీ నిలబెట్టిన 15 మంది అభ్యర్థులు ఇందులో ఘన విజయం సాధించారు. మొత్తం 23 సీట్లకు జరిగిన బార్ కౌన్సిల్ ఎన్నికల్లో మమత పార్టీ ఏకంగా 15 సీట్లు గెల్చుకుంది. ఇప్పటికే ఆయా సీట్లలో టీఎంసీ లాయర్లే ఉన్నారు. అయితే మరోసారి ఈ స్థానాల్ని మమత ప్రస్తుత పరిస్థితుల్లో నిలబెట్టుకోవడం సంచలనం రేపుతోంది. అంతే కాదు బార్ కౌన్సిల్ పైనా మమత పట్టును ఈ విజయం స్పష్టం చేసింది. పశ్చిమ బెంగాల్‌లో ప్రస్తుతం అధికారంలోకి ఉన్నప్పటికీ, మమత పార్టీ టీఎంసీ నుంచి వరుస ఫిరాయింపులతో పైచేయి సాధిస్తున్నప్పటికీ.. సీఎం సువేందు అధికారి నేతృత్వంలోని బీజేపీ మాత్రం ఈ ఎన్నికల్లో కేవలం 3 సీట్లకు పరిమితమైంది. గతంలోనూ బీజేపీకి ఇక్కడ 3 సీట్లే ఉన్నాయి.


**IN THE COURT OF THE PRINCIPAL CIVIL JUDGE (JUNIOR DIVISION) NANDIGAMA**

E.A. No. /2026 in E.P. No. 40/2025 in O.S.No.263/2021
Between:
Chitrapu Venkata Naga Siva Krishna,
S/o Nageswara Rao, Hindu, Business and cultivation, resident of Nandigama Nagar Panchayat, Nandigama Mandal, NTR District
--------Petitioner-Decree Holder-Plaintiff
And
Smt. Neelam Malathi, W/o S.V.B.R. Prasad,
D/o late Jayana Satyanarayana, Hindu, Home Maker, resident of Door No.11-62-121A, Near Vinayak Temple, I Town, Vijayawada, Krishna District
--------Respondent-2nd Judgment debtors-2nd Defendant

పై నెంబరు పిటీషన్ లో Respondent/Defendant అయిన మీకు శ్రీ కోర్టు వారు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననూ తీసుకోనందున పేపర్ ద్వారా నోటీసు ఉత్తర్వులు ఇచ్చియున్నారు. వాయిదా ది.15-9-2026 నకు అయి ఉన్నది. కావున సదరు వాయిదా తేదీన ఉదయం గం.10.30ని॥లకు మీరు స్వయంగా గానీ లేదా న్యాయవాది గారి ద్వారా గానీ పై కోర్టు వారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను లేని యెడల మీకు పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా మీకు తెలియజేయడమైనది.

**(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము)**
**వాయిదా తేది : 15-9-2026**
ఇట్లు
**గోపు వెంకట శ్రవణ్ కుమార్, బి.యల్.,**
న్యాయవాది/నోటరి సెల్ : 9849348063



**కోర్టు నోటీసు**

**విజయవాడ 14వ అదనపు జిల్లా మరియు అదనపు ఫ్యామిలీ జడ్జి వారి కోర్టులో**
GWOP NO: 60/2026
పిటిషనర్: సలాది. విజయదుర్గ, కృష్ణలంక, విజయవాడ.
రెస్పాండెంట్స్: ఎవరూ లేరు (Nil).

విజయవాడ, కృష్ణలంక నివాసి దివంగత సలాది. వెంకట నాగేశ్వరరావు భార్య సలాది. విజయదుర్గ తన మైనర్ కుమార్తె సలాది. యజ్ఞప్రియ (12 సం॥) చదువు, శ్రేయస్సు నిమిత్తం, కింది షెడ్యూలు ఆస్తిలో మైనర్ కు గల 1/2 వాటాను విక్రయించేందుకు అనుమతి కోరుతూ పై పిటిషన్ దాఖలు చేశారు. అమ్మకం సొమ్ము కోర్టు ఉత్తర్వుల ప్రకారం మైనర్ పేరున బ్యాంకులో డిపాజిట్ చేయబడును.
ఈ ఆస్తి విక్రయ అనుమతిపై ఎవరికైనా అభ్యంతరాలు ఉన్నచో, వారు 02-09-2026 వ తేదీన ఉదయం గం॥ 10:30 నిమిషములకు గౌరవ కోర్టు ఎదుట స్వయంగా లేదా ప్లీడర్ ద్వారా హాజరై తెలియజేయవచ్చును. లేనిచో చట్టప్రకారం అనుమతి మంజూరు చేయబడును.

**షెడ్యూలు ఆస్తి:**
జవహర్ ఆటోనగర్, విజయవాడ లోని హౌసింగ్ కాంప్లెక్స్ గ్రౌండ్ ఫ్లోర్ లోని E.W.S. No. 213, డోర్ నెం. 54-12-13/1 గల 235 చ. అడుగుల R.C.C భవనం (సర్వే నెం: 467, 468, కొత్త అసెస్‌మెంట్ నెం. 1073142315). సరిహద్దులు: **తూర్పు :** కార్పొరేషన్ రోడ్డు, **దక్షిణం :** E.W.S 214 ఆస్తి, **పడమర :** E.W.S 231 ఆస్తి, **ఉత్తరం :** E.W.S 212 ఆస్తి.

**టి. శరత్ బాబు, ఎమ్. వి. వరప్రసాద్, పి. రాణా ప్రతాప్.**
అడ్వకేట్లు, విజయవాడ.
విజయవాడ.
తేదీ: 20-08-2026



**దస్తావేజులు పోయినవి**

ఎన్‌టీఆర్ జిల్లా, విజయవాడ టౌన్, కృష్ణలంక, రాణిగారితోట, మాదంశెట్టి శీతయ్య వీధి, డోరు నెం.41-28-1రు కాపురస్తుడు కొ్రపాటి వెంకటేశ్వర్లు గారి కుమారుడు కొ్రపాటి కనకదుర్గారావు అనే నా పేరిట నా తండ్రిగారైన కొ్రపాటి వెంకటేశ్వర్లు గారు పటమట సబ్‌రిజిస్ట్రారు కార్యాలయంలో 1వ పుస్తకం, నెం.3454/2008రు కన్వేయన్స్ డీడ్ మరియు లింకు సవరణ దస్తావేజు నెం.4043/2012రుగా రిజిస్ట్రీ కాబడిన ఒరిజినల్ దస్తావేజులతో పాటు మరికొన్ని కాగితములు కలిగిన కవర్‌ను ఇంటి సామానులతోపాటు ఇళ్లు మారే సందర్భంలో ఎక్కడో జారిపడిపోయినవి. చుట్టుప్రక్కల మరియు మా ఇంటిలో ఎక్కడ వెదకిననూ ఒరిజినల్ దస్తావేజులు కనపడలేదు. కావున ఎవరికైనా దస్తావేజులు కనపడిన యెడల నాకు తెలియపరచినచో తగిన పారితోషికం అందజేయబడును. వాటిని ఎవ్వరైనా దుర్వినియోగపరచినచో చట్టప్రకారం చర్యలు తీసుకొందునని, సదరు దస్తావేజులను ఎవరికినీ తాకట్టు పెట్టుటగానీ, అన్యాక్రాంతములు చేయుటగానీ జరిగి యుండలేదని యిందుమూలముగా తెలియజేయుచున్నాను.

సెల్ నెం.9390905764

## జర్నలిజంలో డిప్లమా కోర్స్ కు దరఖాస్తు గడువు సెప్టెంబర్ 5 కు పొడగింపు

**విజయవాడ,ఆగష్టు 20 (వార్తాప్రభ) :** సి.ఆర్.మీడియా అకాడమీ, నాగార్జున యూనివర్సిటీ సంయుక్తంగా నిర్వహిస్తున్న "జర్నలిజంలో డిప్లమో కోర్సు"కు దరఖాస్తు గడువును సెప్టెంబర్ 5 వరకు పొడిగించి నట్లు మీడియా అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేశ్ కుమార్ ఆగస్టు 20న ఒక ప్రకటనలో తెలిపారు. కోర్సు పట్ల వివిధ వర్గాల నుండి వస్తున్న విచారణలు, డిమాండ్ దృష్ట్యా మరియు జర్నలిస్టు సంఘాలు, పాత్రికేయుల విజ్ఞప్తి మేరకు గడువును పొడిగించామని ఆయన తెలిపారు. ఈ కోర్సుకు దరఖాస్తు చేసుకునే జర్నలిస్టులు రూ.2 వేలు, ఇతర అభ్యర్థులు రూ.2 వేల 500 కోర్సు ఫీజును చెల్లించాల్సి ఉంటుంది. ఫీజును సెక్రెటరీ, సి.ఆర్. మీడియా అకాడమీ పేరున ఏదైనా జాతీయ బ్యాంకు నుంచి డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో తీసుకోవాల్సి ఉంటుంది. జర్నలిస్టులకు ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత, జర్నలిజంలో అభిరుచి కలిగిన ఇతర అభ్యర్థులకు డిగ్రీ ఉత్తీర్ణత అర్హతగా నిర్ణయించారు.

## ప్రారంభానికి ముందే శిథిలావస్థకు చేరిన పబ్లిక్ టాయిలెట్లు



**తిరువూరు,ఆగష్టు 20 (వార్తాప్రభ) :** ప్రజల అవసరాల కోసం లక్షల రూపాయల ప్రజాధనంతో నిర్మించిన పబ్లిక్ టాయిలెట్లు ప్రారంభానికి ముందే శిథిలావస్థకు చేరడం పట్ల స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్టీఆర్ జిల్లా తిరువూరులో ప్రధాన ప్రభుత్వ కార్యాలయాలు, పోలీస్ స్టేషన్, ఎమ్మార్వో కార్యాలయం, మండల కార్యాలయం, కోర్టు తదితర కార్యాలయాలు ఉన్న ప్రాంతంలో సుమారు ఐదేళ్ల క్రితం పబ్లిక్ టాయిలెట్లను నిర్మించారు. అయితే నిర్మాణం పూర్తయినప్పటికీ ఇప్పటివరకు ప్రజల వినియోగానికి అందుబాటులోకి రాకపోవడంతో అవి నిరుపయోగంగా మారాయి. నిర్వహణ లేకపోవడంతో భవనం, పరిసరాలు దెబ్బతింటూ శిథిలావస్థకు చేరుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. ప్రతిరోజూ వివిధ ప్రభుత్వ కార్యాలయాలకు పనుల నిమిత్తం వచ్చే ప్రజలకు, ముఖ్యంగా మహిళలకు సరైన మరుగుదొడ్డి సదుపాయం లేక తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఇతర ప్రాంతాల నుంచి కార్యాలయ పనుల కోసం తిరువూరుకు వచ్చే మహిళల పరిస్థితి మరింత ఇబ్బందికరంగా ఉందని స్థానికులు పేర్కొంటున్నారు. ప్రజాధనంతో నిర్మించిన సదుపాయాన్ని ఐదేళ్లుగా ప్రారంభించకపోవడానికి కారణం ఏమిటో అధికారులు స్పష్టం చేయాలని ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పబ్లిక్ టాయిలెట్లను వెంటనే వినియోగంలోకి తీసుకురావడంతో పాటు అవసరమైన మరమ్మతులు, శుభ్రత, నిర్వహణ చర్యలు చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## అసెంబ్లీలో కట్లేరు బ్రిడ్జిపైగళం విప్పిన ఎమ్మెల్యే కొలకపూడి



**తిరువూరు,ఆగష్టు 20 (వార్తాప్రభ) :** అసెంబ్లీలో కట్లేరు బ్రిడ్జిపైగళం విప్పిన ఎమ్మెల్యే కొలకపూడి తిరువూరు నియోజకవర్గం గంపల గూడెం-కట్లేరు బ్రిడ్జి పై అసెంబ్లీలో గళం విప్పిన తిరువూరు శాసన సభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు రాష్ట్రానికిపోలవరం-తిరువూరు నియోజకవర్గానికి కట్లేరు బ్రిడ్జిబితిరువూరు నియోజకవర్గానికి ప్రతిష్టాత్మకమైన గంపలగూడెం కట్లేరు బ్రిడ్జి సమస్యపై ఈరోజు అసెంబ్లీలో కొలికపూడి శ్రీనివాసరావు గారు మాట్లాడారుబిఈ బ్రిడ్జి వలన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో మరియు తిరువూరు, గంపలగూడెం ప్రాంత ప్రజలకు ఎదురవుతున్న ఇబ్బందులను సభ దృష్టికి తీసుకెళ్లి,వెంటనే పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రజల చిరకాల కోరిక అయిన ఈ బ్రిడ్జి నిర్మాణం పూర్తయితే లక్షలాది మంది రైతులకు, విద్యార్థులకు,సామాన్య ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిన గౌరవ శాసనసభ్యులు.


## ఆదిత్య పాఠశాలలో ఘనంగా స్పేస్ క్విజ్ పోటీలు



**కాకినాడ,ఆగష్టు 20 (వార్తాప్రభ) :** స్థాని శ్రీనగర్ ఆదిత్య పాఠశాలలో విద్యార్థుల్లో అంతరిక్ష విజ్ఞానంపై ఆసక్తిని పెంపొందించే లక్ష్యంతో నిర్వహించిన స్పేస్ క్విజ్ పోటీ గ్రాండ్ ఫినాలే కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఎంతో ఆసక్తిగా, ఉత్సాహంగా, పాల్గొని తమ ప్రతిభను చాటారు. అంతరిక్షం, గ్రహాలు, ఉపగ్రహాలు, రాకెట్ ప్రయోగాలు, శాస్త్ర సాంకేతిక రంగాలకు సంబంధించిన ప్రశ్నలతో నిర్వహించిన ఈ క్విజ్ విద్యార్థుల్లో విజ్ఞానాసక్తిని మరింత పెంపొందించింది. వివిధ దశల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు గ్రాండ్ ఫినాలేలో హటరీరాహోరీగా పోటీపడి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా ఆదిత్య స్కూల్ డైరెక్టర్ శృతి మాట్లాడుతూ విద్యార్థుల్లో పుస్తకజ్ఞానంతో పాటు సమకాలీన విజ్ఞానం, శాస్త్రీయ ఆలోచనా విధానం పెంపొందించేందుకు ఇటువంటి క్విజ్ పోటీలు దోహదపడతాయన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ టి.రమేష్ మాట్లాడుతూ విద్యార్థుల్లో ప్రశ్నించే తత్వాన్ని, పరిశోధనా దృక్పధాన్ని పెంపొందించడమే ఇటువంటి కార్యక్రమాల ప్రధానం ఉద్దేశ్యం అన్నారు. పోటీలో పాల్గొన్న ప్రతి విద్యార్థిని అభినందించారు. వైస్ ప్రిన్సిపాల్ విజయ ఉమాపతి మాట్లాడుతూ, విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించేందుకు క్విజ్ చక్కటి వేదికన్నారు. అంతరిక్ష విజ్ఞానం పట్ల విద్యార్థుల్లో ఏర్పడిన ఆసక్తి భవిష్యత్తులో మరిన్ని శాస్త్రీయ ఆవిష్కరణలకు ప్రేరణగా నిలుస్తుందన్నారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అభినందనలు, ప్రశంసా పత్రాలు, బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# 47వ జాబ్ మేళాలో 18 మందికి ఉద్యోగాలు

● ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు అందించిన సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్





**రామచంద్రపురం,ఆగష్టు 20 (వార్తాప్రభ) :** రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రామచంద్రపురం నియోజకవర్గంలో నిరుద్యోగ నిర్మూలన లక్ష్యంగా ప్రతి వారం నిర్వహిస్తున్న జాబ్ మేళాలు యువతకు ఉపాధి అవకాశాలను కల్పిస్తూ విజయవంతంగా కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో రామచంద్రపురం ఉపాధి భవన్‌లో నిర్వహించిన 47వ జాబ్ మేళాలో మొత్తం 18 మంది అభ్యర్థులు వివిధ కంపెనీలలో ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఇంటర్వ్యూల అనంతరం డిక్సన్ కంపెనీకి 15 మంది, నియో లింక్ కంపెనీకి 3 మంది ఎంపికయ్యారు. కంపెనీ హెచ్ఆర్ ప్రతినిధి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎంపిక ప్రక్రియ నిర్వహించబడింది. ఎంపికైన అభ్యర్థులకు సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ అధినేత వాసంశెట్టి సత్యం నియామక పత్రాలు అందజేసి అభినందించారు. విజయవంతంగా జాబ్ మేళా నిర్వహిస్తున్న రామ్ కుమార్ ను, హెచ్ఆర్ శ్రీనివాస్ ను ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం అభినందించారు. ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ నియోజకవర్గంలో నిరుద్యోగ సమస్యను తగ్గించేందుకు మంత్రి వాసంశెట్టి సుభాష్ మార్గదర్శకత్వంలో ఇప్పటివరకు 47 జాబ్ మేళాలు నిర్వహించామని తెలిపారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ఈ ప్రక్రియను నిరంతరం కొనసాగిస్తామని చెప్పారు. అర్హత కలిగిన ప్రతి యువకుడు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని తమ భవిష్యత్తును ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని సూచించారు. ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులు తమకు ఈ అవకాశం కల్పించిన మంత్రి వాసంశెట్టి సుభాష్, వాసంశెట్టి సత్యం, ఉపాధి అధినేత రామ్ కుమార్లకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షులు ఉండవల్లి శివ, క్లస్టర్-2 ఇన్‌చార్జి కంచుమర్తి బాబురావు, కో క్లస్టర్ ఏలూరి యేసుదాసు తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమ వివాహం చేసుకున్న యువతిని బలవంతంగా తీసుకెళ్లిన కుటుంబ సభ్యులు





**హనుమాన్ జంక్షన్,ఆగష్టు 20 (వార్తాప్రభ) :** ప్రేమ వివాహం చేసుకుని భర్తతో కలిసి ఉంటున్న యువతిని కుటుంబ సభ్యులు, మరికొందరు వ్యక్తులు బలవంతంగా ఇంట్లో నుంచి కారులో ఎక్కించుకుని తీసుకెళ్లిన ఘటనపై వీరవల్లి పోలీసులు కేసు నమోదు చేసి, ప్రత్యేక దర్యాప్తు చేపట్టారు. పోలీసులు వేగంగా స్పందించి యువతిని రక్షించి, ఘటనకు పాల్పడిన వారిని అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం.. బాపులపాడు మండలం మల్లవల్లి గ్రామానికి చెందిన నీలపు మధు కిరణ్ (27), గొల్లపల్లి గ్రామానికి చెందిన నల్లిబోయిన రాజేశ్వరి (19) ఈ నెల 3న హైదరాబాద్‌లో ప్రేమ వివాహం చేసుకున్నారు. వివాహం అనంతరం రాజేశ్వరి తన భర్త మధు కిరణ్‌తో కలిసి మల్లవల్లి గ్రామంలోని ఆయన ఇంట్లో కాపురం ఉంటున్నారు. ఈ నేపథ్యంలో ఈ నెల 19న రాత్రి సుమారు 9 గంటల సమయంలో రాజేశ్వరి కుటుంబ సభ్యులు, మరికొందరు వ్యక్తులు మధు కిరణ్ ఇంట్లోకి దౌర్జన్యంగా ప్రవేశించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇంట్లో ఉన్న వారిని అడ్డుకున్న సమయంలో వారిపై కర్రలతో దాడి చేసినట్లు, ఇంట్లోని సామగ్రిని ధ్వంసం చేసినట్లు తెలిపారు. అనంతరం రాజేశ్వరిని బలవంతంగా కారులో ఎక్కించుకుని అక్కడి నుంచి తీసుకెళ్లినట్లు ఫిర్యాదు అందింది. ఘటనపై సమాచారం అందిన వెంటనే కృష్ణా జిల్లా ఎస్పీ శ్రీ వి. విద్యాసాగర్ నాయుడు ఆదేశాల మేరకు వీరవల్లి పోలీస్ స్టేషన్‌లో క్రైం నంబర్ 139/2026 కింద బీఎన్ఎస్‌లోని 137(2), 324(4), 329(4), 115(2), 118(1), 351(2) ఆర్/డబ్ల్యూ 3(5) సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. గన్నవరం డీఎస్పీ శ్రీ ధర్మేంద్ర పర్యవేక్షణలో హనుమాన్ జంక్షన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎల్. రమేష్ ఆధ్వర్యంలో ప్రత్యేక దర్యాప్తు బృందాలను ఏర్పాటు చేసి, యువతి ఆచూకీ కోసం దర్యాప్తు ముమ్మరం చేశారు. వివిధ కోణాల్లో విచారణ చేపట్టిన ప్రత్యేక బృందాలు గురువారం మధ్యాహ్నం సుమారు 2 గంటల సమయంలో రాజేశ్వరిని రక్షించి పోలీసుల తీసుకొచ్చారు. అదే సమయంలో య-ువతిని బలవంతంగా తీసుకెళ్లిన ఘటనలో సంబంధం ఉన్న వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారణ అనంతరం కోర్టులో హాజరుపరిచినట్లు తెలిపారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలపై పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఫిర్యాదు అందిన వెంటనే పోలీసులు స్పందించి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం, తక్కువ సమయంలోనే యువతిని గుర్తించి రక్షించడం పట్ల స్థానికంగా పోలీసుల చర్యలపై ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి. శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా దౌర్జన్యాలకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.

## శ్రీ కృష్ణ జన్మాష్టమి రోజు పాఠశాల విద్యార్థులకు శ్రీకృష్ణ /గోపికా వేషధారణ పోటీలు..

### భగవద్గీత శ్లోక పఠన పోటీలు మరియు వక్తృత్వ పోటీలు






**విజయవాడ,ఆగష్టు 20 (వార్తాప్రభ) :** త్రైత సిద్ధాంతం- ప్రబోధ సేవాసమితి మరియు ఇందూ జ్ఞానవేదిక విజయవాడ కమిటీ వారి ఆధ్వర్యంలో, స్థానిక క్రొత్త రాజరాజేశ్వరి పేట విఎంసి పార్క్ గ్రౌండ్ లో 04.09.2026 తేదీన శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు మొదలై 09.09.2026 తేదీన దేవాది దేవుని పల్లకి సేవ- ఊరు ఎరిగింపు (ఊరేగింపు) తో ముగుస్తాయి. ఈ వేడుకలలో భాగంగా వేదిక వద్ద సెప్టెంబర్ 4, 5, 6 తేదీలలో సాయంత్రం ఐదు గంటలకి స్కూల్ పిల్లలకు శ్రీకృష్ణ/గోపిక వేష ధారణ పోటీలు, భగవద్గీత శ్లోక పఠన పోటీలు, మరియు వక్తృత్వ పోటీలు నిర్వహించడం జరుగును. వీటిలో పాల్గొనాలి అనుకొనేవారు, సెప్టెంబర్ 1వ తేదీ లోపల తమ పేర్లను రిజిస్టర్ చేసుకోవాలనీ నిర్వాహకులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నర్సరీ నుండి 5 వ తరగతి విద్యార్థులను జూనియర్స్ గ్రూప్ గా, 6 నుండి 10 వ తరగతి విద్యార్థులను సీనియర్స్ గ్రూప్ గా పరిగణించి ఈ పోటీలు జరుపబడునన్నారు. గెలుపొందిన విజేతలకు బహుమతులు అందచేయబడతాయన్నారు. ఈ పోటీలలో పాల్గొనమని ది.20-08-2026 గురువారం రోజున కొత్త రాజరాజేశ్వరి పేట పరిసర ప్రాంత గవర్నమెంట్, ప్రయివేట్ పాఠశాలలకు సభ్యులు వెళ్లి, ఆహ్వానించడం జరిగిందనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవాసమితి-ఇందూ జ్ఞానవేదిక - విజయవాడ కమిటీ అధ్యక్షుడు సత్యం , సభ్యులు తిరుపతిరావు, ప్రవీణ, రాజేశ్వరి, నాగరాజు, నాగమణి, ఉషశ్రీ లు పాల్గొని విద్యార్థులను బాగా శ్లోకాలు చదవమని, శ్రీకృష్ణుల వారి గూర్చి, భగవద్గీత గూర్చి తెలుసుకొమ్మని ప్రోత్సహించారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో అందర్నీ పాల్గొనమని, దైవ కృప కు పాత్రులు కమ్మని అందరికీ ఉత్సవ నిర్వహకులు సత్యం విజ్ఞప్తి చేస్తున్నారు. సెల్ నెంబర్లు : 9963188209, 9133353709 లలో రిజిస్ట్రేషన్ కొరకు సంప్రదించవచ్చు అన్నారు.

## పెదగంచిప్రోలు లో ఎం.ఆర్.పి.ఎస్. జాతీయ కోర్ కమిటీ చైర్మన్ డా..మున్నంగి నాగరాజు మాదిగ



**పెనుగంచిప్రోలు,ఆగష్టు 20 (వార్తాప్రభ) :** పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఆగస్టు 19న పెనుగంచిప్రోలు మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో ఎం ఆర్ పి ఎస్ --ఎం ఎస్ పి నూతన మండల కమిటీ ఎన్నిక సమావేశం మండల ఇంచార్జ్ ప్రొద్దుటూరు రాజశేఖర్ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎం ఆర్ పి ఎస్ జాతీయ కోర్ కమిటీ చైర్మన్, ఎన్ టీ ఆర్ జిల్లా ఇంచార్జ్ డాక్టర్ మున్నంగి నాగరాజు మాదిగ ఎన్ టీ ఆర్ జిల్లా కో-ఇంచార్జ్ ఆదూరి నాగమల్లేశ్వరరావు మాదిగ హాజరయ్యారు. గ్రామ పెద్దలతో కలిసి జ్యోతిరావు పూలే, డా. బి.ఆర్. అంబేద్కర్, బాబు జగజ్జీవన్ రావు విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డా. మ-ున్నంగి నాగరాజు మాదిగ మాట్లాడుతూ, ఎం ఆర్ పి ఎస్ ఉద్యమంలోకి వచ్చే యువత ప్రధానంగా 25 సంవత్సరాల లోపు వయస్సు, 10వ తరగతి, ఇంటర్ లేదా డిగ్రీ విద్యార్హత కలిగి, జాతి కోసం పూర్తి సమయం కేటాయించే వారై ఉండాలని సూచించారు. నూతన కమిటీల్లోకి వచ్చే వారు ఇతర రాజకీయ పార్టీల సభ్యత్వానికి దూరంగా ఉండాలని, బలమైన రాజకీయ సంబంధాలు లేని యువతకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ఈ అర్హతలను పరిగణనలోకి తీసుకుని పెనుగంచిప్రోలు మండలంలోని గ్రామ కమిటీలను పునర్నిర్మించిన అనంతరం పూర్తిస్థాయి మండల కమిటీని ప్రకటిస్తామని తెలిపారు. కార్యక్రమం అనంతరం డా. మున్నంగి నాగరాజు మాదిగ, ఆదూరి నాగమల్లేశ్వరరావు మాదిగలను ఎం ఆర్ పి ఎస్ నాయకులు, కార్యకర్తలు, మాదిగ కుల పెద్దలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. అలాగే కార్యక్ర మంలో పాల్గొన్న మాదిగ పెద్దలను డా. మున్నంగి నాగ రాజు మాదిగ శాలువాలతో సత్కరించారు.ఈ కార్యక్రమం లో జగ్గయ్యపేట మండల ఇంచార్జ్ చింతిరాల గోపి మాదిగ, జగ్గయ్యపేట మండల కమిటీ సభ్యుడు అమ్మనబోయిన రారాజు మాదిగ,ముండ్లపాటి ప్రసాద్ మాదిగ,పాము నాగేశ్వరరావు మాదిగ, మారిపోగు తనీష్ మాదిగ, జిల్లేపల్లి సామంత్ మాదిగ, కోట ప్రసాద్ మాదిగ, ముళ్ళపాటి సునీల్ మాదిగ, ముండ్లపాటి వంశీ మాదిగ, ముండ్లపాటి రాము మాదిగ, బొప్పిడి తిరుపతిరావు మాదిగ, కత్తుల వెంకటేశ్వర్లు మాదిగ, కోట రాజా మాదిగ, కత్తులు వెంకటేశ్వర్లు మాదిగ, చాట్ల రమేష్ మాదిగ, కోట ప్రసాద్ మాదిగ, పి మధు మురళి మాదిగ, ముండ్లపాటి వెంకటేష్ మాదిగ, పడిమర్తి సాయి మాదిగ, ముండ్లపాటి విజయ్ కుమార్ మాదిగ, కనకం రమేష్ మాదిగ, నందిగామ నరేష్ మాదిగ, శివ గోపి మాదిగ, మారిపోగు నరసింహారావు మాదిగ, పొట్టపింజర్ జాన్ మాదిగ, కోట అజయ్ మాదిగ, ముండ్లపాటి రాజేష్ మాదిగ, ముండ్లపాటి సురేంద్ర మాదిగ, ముండ్లపాటి గోపి మాదిగ,బొప్పిడి రమేష్ మాదిగ మరియు ఎం ఆర్ పి ఎస్ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు,మాదిగ కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## పెడనలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



**పెడన,ఆగష్టు 20 (వార్తాప్రభ) :** భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 82వ పుట్టినరోజు సందర్భంగా పెడన పట్టణం లో గురువారం ఘనంగా జరిపారు. స్థానిక బంటుమిల్లి రోడ్ లో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు రాగి రమేష్ ఆధ్యవర్యం లో రాజీవగాంధీ చిత్రపటానికి లింగాల సుధాకర రావు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. సీనియర్ కాంగ్రేస్ నాయకులు డాక్టర్ అప్పారావు ఆకురాతి జనార్ధన రావు లింగాల సుధాకర రావు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ దేశ ప్రధాని గా ఎన్నో సంస్కరణలు చేసారన్నారు.ముఖ్యంగా ఐటీ రంగాన్ని ప్రవేశ పెట్టి దేశాన్ని అభివృద్ది పదంలో నడిపారని యువతకు 18 సంవత్సరాలకే ఓటు హక్కు కల్పించిన ఘనత ఆయనకే దక్కిందని అన్నారు . ఈ కార్యక్రమం లో నాయకులు రామకృష్ణ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## నేలకొండపల్లిలో డొక్కు వారి ఇలవేల్పు రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయం ప్రారంభోత్సవానికి సిద్ధం





**పెడన,ఆగష్టు 20 (వార్తాప్రభ) :** కృష్ణా జిల్లా లోని పెడన మండలం నేలకొండపల్లి గ్రామంలో నిర్మితమయిన "డొక్కు " వంశీకుల రేణుక ఎల్లమ్మ తల్లి అమ్మవారి ఆలయం ప్రారంభోత్సవానికి సిద్దమయ్యింది. ఈనెల 26వ తేదీన ఆలయంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవానికి నిర్వాహకులు సన్నాహాలు చేస్తున్నారు.డొక్కు వారి కుటుంబ సభ్యులు ఆలయాన్నిసుమారు 40 లక్షల రూపాయలు తో నిర్మించారు. మరో 20 లక్షల రూపాయలు సంబరం నిమిత్తం ఖర్చుపె దుతున్నారు.గుడి నిర్మాణం నిమిత్తం మె-ుత్తం 14 సెంట్లు స్థలాన్ని సేకరించారు. ఇందులో ఏడు సెంట్లు కొనుగోలు చేయగా మరో ఏడు సెంట్లు స్థలాన్ని స్థానికులు విరాళంగా ఇచ్చారు. ఈ సందర్భంగా 28, 29,30 తేదీలలో పలు కార్యక్రమాలతో సంబరాలు జరుపనున్నారు. తొలిరోజు పంబలాయనతో కూడి ఏటి స్థానం మారమ్మ పోతురాజు పూజలు ఊరేగింపు తో ఆలయానికి చేరుకుంటారు.రెండవరోజు పేగుబంధం మూడవరోజు కుంభం పోసి పూజలు జరుగుతాయి. 26 వ తేదీన అన్నసమారాధన ఏర్పాటు చేసారు. జిల్లాలో ఉన్న డొక్కు వంశీకులందరూ ఈ సంబరాలలో పాల్గొని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు. ఆలయానికి రంగులు వేసి విద్యుత్ దీపాలతో అలంకరించారు.

## నిత్య అన్నదానం పరిశీలించిన చైర్మన్


### భక్తులతో కలిసి భోజనం స్వీకరణ..



**పెనుగంచిప్రోలు,ఆగష్టు 20 (వార్తాప్రభ) :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన పెనుగంచిప్రోలు శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానంలో భక్తుల కోసం నిర్వహిస్తున్న నిత్య అన్నదాన పథకం ను దేవస్థాన చైర్మన్ చుంచు రమేష్ గురువారం పరిశీలించారు,ఈ సందర్భంగా అన్నదాన హాలును ఆకస్మికంగా తనిఖీ చేసి, భక్తులకు అందిస్తున్న ఆహార నాణ్యతను పరిశుభ్రతను అధికారులను అడిగి తెలుసుకున్నారు, అనంతరం చైర్మన్ స్వయంగా క్యూలైన్లో నిలబడి భక్తులతో పాటు కూర్చుని అన్నదానాన్ని స్వీకరించారు,భక్తులకు వడ్డించే అన్నం, పప్పు, సాంబార్ తదితర వంటకాల రుచిని స్వయంగా పరిశీలించారు,అన్నదానం బాగుందని, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా నాణ్యమైన భోజనం అందించాలని సిబ్బందిని ఆదేశించారు భక్తులకు మెరుగైన వసతులు పరిశుభ్రమైన వాతావరణం కల్పించడంలో దేవస్థాన సిబ్బంది మరింత అంకితభావంతో పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, సిబ్బంది మరియు భక్తులు పాల్గొన్నారు ..

## ఉపాధ్యాయ సేవాదళ్ సేవలు ప్రశంసనీయం..

-దేవస్థానం చైర్మన్ చుంచు రమేష్ బాబు



**పెనుగంచిప్రోలు,ఆగష్టు 20 (వార్తాప్రభ) :** ఉపాధ్యాయ సంఘాలు హక్కులతో పాటు పిల్లల్లో శాస్త్ర విజ్ఞానం పెంచడానికి కృషిచేయడం అభినందనీయమని పెనుగంచిప్రోలు శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థాన ధర్మకర్తల మండలి చైర్మన్ చుంచు రమేష్ బాబు అన్నారు. గురువారం నాడు ఆయన డెమోక్రటిక్ పిఆర్టియు, ఉపాధ్యాయ సేవాదళ్ ఆధ్వర్యంలో అబ్దుల్ కలాం ఫౌండేషన్ పేరిట చేపట్టబోయే సైంటిఫిక్ కార్యక్రమాల గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సేవాదళ్ జాతీయ కన్వీనర్ దూబల శ్రీను ఢిల్లీ కేంద్రంగా నడుస్తున్న అబ్దుల్ కలాం ఫౌండేషన్ తరపున తెలుగు రాష్ట్రాల్లో శుక్రవారం నుండి తమ సేవలు ప్రారంభమవుతున్నాయని, అమ్మవారి పట్ల విశ్వాసంతో ఇక్కడే గోడ పత్రిక ఆవిష్కరించామని తెలిపారు. పెనుగంచిప్రోలు మండలంలోని ఏడు ఉన్నత పాఠశాలలకు కలాం ఫౌండేషన్ సేవలు అందించడానికి నిర్ణయించడం పట్ల రమేష్ బాబు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ రమేష్ బాబును దుశ్శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నక్కా బాబురావు, కె జలజ, యూనియన్ నాయకులు ముక్కా సత్యనారాయణ, వేగినేటి వెంకటరమణ, రాము మాస్టారు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి డివిజన్ అధ్యక్షులుగా కిషన్ గోలి

**అభినందించిన మాజీ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి**



**శేరిలింగంపల్లి,ఆగస్టు 20 (వార్తాప్రభ):**నల్లగండ్ల డివిజన్ నూతన అధ్యక్షులుగా నియమితులైన కిషన్ గోలి గురువారం గౌలిదొడ్డిలోని కార్పొరేటర్ బీజేపీ కార్యాలయంలో గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా కిషన్ గోలికి గంగాధర్ రెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ బీజేపీ పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని సూచించారు.ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని,వాటి పరిష్కారానికి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని అన్నారు.నల్లగండ్ల డివిజన్‌లో పార్టీని క్షేత్రస్థాయి నుంచి మరింత బలోపేతం చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆకాంక్షించారు.నూతన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ పార్టీ సిద్ధాంతాలు,ఆశయాలకు అనుగుణంగా పనిచేసి ప్రజల విశ్వాసాన్ని చూరగొనాలని,బీజేపీ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కిషన్ గోలిని కోరారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు హీరన్, సాయిరామ్, అంబన్, దేవేందర్, అరుణ్, మధు, శంకర్‌తో పాటు పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## "బస్తీ బాట" కార్యక్రమంలో.... మాజీ ఎమ్మెల్యే కె.ఎస్.రత్నం, బిజెపి ఇంచార్జ్ రవికుమార్ యాదవ్



**శేరిలింగంపల్లి,ఆగస్టు 20 (వార్తాప్రభ):**అంజయ్యనగర్ డివిజన్‌లో బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన "బస్తీ బాట" కార్యక్రమంలో చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కె.ఎస్.రత్నం, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి,శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి రవికుమార్ యాదవ్ పాల్గొన్నారు.అంజయ్యనగర్, బంజారా బస్తీల్లో పర్యటించి స్థానిక సమస్యలను తెలుసుకున్నారు.అనుమతులు లేకుండా నిర్మిస్తున్న బహుళ అంతస్తుల భవనాలు,పొంగుతున్న డ్రైనేజీ, అధ్వానంగా ఉన్న రోడ్ల సమస్యలను అధికారులు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.రేషన్ దుకాణాలను పరిశీలించిన వారు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఉచిత బియ్యంపై ప్రజలకు అవగాహన కల్పించారు.రేషన్ షాపుల వద్ద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వాటాలను తెలియజేసే ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## పేదలకు అండగా సీఎం సహాయ నిధి : ఎమ్మెల్యే గాంధీ



**శేరిలింగంపల్లి,ఆగస్టు 20 (వార్తాప్రభ):**వేంకటేశ్వర నగర్ డివిజన్ పాపారాయుడు కాలనీకి చెందిన గోన సరస్వతి అత్యవసర వైద్య చికిత్స కోసం సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా రూ.5 లక్షల సీఎంఆర్‌ఎఫ్ ఎల్‌ఓసీ మంజూరైంది.మంజూరి పత్రాన్ని పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ బాధిత కుటుంబానికి అందజేశారు.ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ పేదలకు సీఎం సహాయ నిధి అండగా నిలుస్తోందని అన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదలకు ఆర్థిక భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.వైద్య చికిత్సకు సహాయం అందించిన గాంధీకి బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు నాయినేని చంద్రకాంత్ రావు, పోతుల రాజేందర్, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారత, బడుగు బలహీన వర్గాల సంక్షేమ కోసం రాగం సుజాత యాదవ్ సేవలు చిరస్మనీయం.

**-మాజీ హోం మంత్రి సబితా ఇంద్రారెడ్డి**



**శేరిలింగంపల్లి,ఆగస్టు 20 (వార్తాప్రభ):**తెలంగాణ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ బోర్డు మాజీ చైర్‌పర్సన్, ప్రముఖ సామాజిక సేవకురాలు కీ.శే.రాగం సుజాత యాదవ్ మృతి పట్ల మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.నల్లగండ్లలోని శేరిలింగంపల్లి మాజీ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ స్వగృహానికి గురువారం విచ్చేసిన సబితా ఇంద్రారెడ్డి,రాగం నాగేందర్ యాదవ్‌తో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.అనంతరం రాగం సుజాత యాదవ్ చిత్రపటాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.. మహిళా సాధికారత,బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం రాగం సుజాత యాదవ్ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు.ఆమె మృతి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు.సుజాత యాదవ్ ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు మనోధైర్యం ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో పలువురు సీనియర్ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# టిమ్స్‌కు మర్రి చెన్నారెడ్డి పేరు పెట్టడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం - బీసీవై పార్టీ

**- సనత్‌నగర్ టిమ్స్‌కు కంజర్ల శంకర్ యాదవ్ పేరు పెట్టాలి**

**- అల్వాల్ టిమ్స్‌కు పండుగ సాయన్న, ఎల్.బి. నగర్ టిమ్స్‌కు కొండా లక్ష్మణ్ బాపూజీ పేర్లు పెట్టాలి**



**హైదరాబాద్, ఆగస్టు 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)** తెలంగాణ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (టిమ్స్) సనత్‌నగర్ ఆసుపత్రికి మర్రి చెన్నారెడ్డి పేరు పెట్టాలని తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని భారత చైతన్య యువజన పార్టీ తెలంగాణ రాష్ట్ర నాయకులు తీవ్రంగా వ్యతిరేకించారు. తొలి దశ ప్రత్యేక తెలంగాణ ఉద్యమానికి తూట్లు పొడిచి, తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని కాంగ్రెస్ రాజకీయ ప్రయోజనాలకు తాకట్టు పెట్టిన మర్రి చెన్నారెడ్డి పేరును టిమ్స్‌కు పెట్టడం తెలంగాణ ఉద్యమ చరిత్రను, ప్రజల ఆత్మగౌరవాన్ని అవమానించడమేనని వారు పేర్కొన్నారు. సనత్‌నగర్ టిమ్స్‌కు మర్రి చెన్నారెడ్డి పేరు పెట్టాలనే నిర్ణయాన్ని తెలంగాణ ప్రభుత్వం వెంటనే పునఃపరిశీలించి వెనక్కి తీసుకోవాలని బీసీవై పార్టీ డిమాండ్ చేసింది. ప్రభుత్వ సంస్థలకు పేర్లు పెట్టే విషయంలో రాజకీయ ప్రాధాన్యతకే కాకుండా సామాజిక న్యాయం, ప్రజాసేవ, స్థానిక ప్రజలతో ఉన్న అనుబంధం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని పార్టీ తెలంగాణ పీఏసీ సభ్యులు అన్నారు. సనత్‌నగర్ ప్రాంతంలో విద్యా, సామాజిక రంగాల్లో విశేష సేవలందించిన బీసీ నేత లికంజర్ల శంకర్ యాదవ్‌లి సేవలను గుర్తిస్తూ సనత్‌నగర్ టిమ్స్ ఆసుపత్రికి ఆయన పేరు పెట్టాలని వారు డిమాండ్ చేశారు. అలాగే నిర్మాణ దశలో ఉన్న లిఅల్వాల్ టిమ్స్ ఆసుపత్రికి పండుగ సాయన్న పేరు,, లిలిఎల్.బి. నగర్ టిమ్స్ ఆసుపత్రికి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టాలని కోరారు. తెలంగాణ సమాజ నిర్మాణంలో బడుగు, బలహీన వర్గాలకు చెందిన మహనీయులు, ప్రజాసేవకులు, ఉద్యమకారులు అందించిన సేవలకు ప్రభుత్వ సంస్థల నామకరణంలో సముచిత గుర్తింపు కల్పించాలని వారు స్పష్టం చేశారు. లి"బీసీల ఓట్లు కావాలి కానీ బీసీ నాయకులకు గుర్తింపు ఇవ్వరా...?"లి అని బీసీవై పార్టీ పీఏసీ సభ్యులు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో బీసీల ప్రాధాన్యతను గుర్తిస్తూ, ప్రభుత్వ సంస్థల నామకరణంలో మాత్రం బీసీ నాయకులకు తగిన గుర్తింపు ఇవ్వకపోవడం సామాజిక న్యాయ సూత్రాలకు విరుద్ధమని అన్నారు. ప్రభుత్వ సంస్థల పేర్లలో ఒకే సామాజిక వర్గానికి ప్రాధాన్యత ఇవ్వడం సామాజిక న్యాయం కాదని, తెలంగాణ సమాజంలోని అన్ని వర్గాల సేవలు, త్యాగాలు, చరిత్రకు సముచిత గౌరవం దక్కేలా ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోవాలని బీసీవై పార్టీ డిమాండ్ చేసింది. సనత్‌నగర్ టిమ్స్ పేరు విషయంలో ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకుని, స్థానిక ప్రజల అభిప్రాయాన్ని గౌరవించాలని, లేనిపక్షంలో బీసీలకు జరుగుతున్న అన్యాయంపై బీసీవై పార్టీ ప్రజాక్షేత్రంలో ప్రభుత్వాన్ని నిలదీస్తుందని తెలంగాణ రాష్ట్ర నాయకులు స్పష్టం చేశారు.

# 20 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయండి.

**● వినయ్ కృష్ణారెడ్డికి వినతిపత్రం అందజేత ● తోటకూర వజ్రేష్ యాదవ్, శాంతి కోటేష్ గౌడ్**



**జవహర్ నగర్, ఆగస్టు 20(వార్తా ప్రభ):**మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధి జవహర్ నగర్ డివిజన్ లో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, సిసి రోడ్ల నిర్మాణానికి 20 కోట్ల రూపాయలు మంజూరు చేయాలని కార్పొరేషన్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డికి వినతిపత్రం అందజేశారు.మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ ఆధ్వర్యంలో జవహర్ నగర్ డివిజన్ అధ్యక్షుడులు మాజీ మేయర్ దొంతగాని శాంతి కోటేష్ గౌడ్ బుధవారం కమిషనర్ ను కలిశారు. జవహర్ నగర్ డివిజన్ లోని పలు కాలనీలలో దెబ్బతిన్న డ్రైనేజ్ వ్యవస్థ, రోడ్లను పునరుద్ధరించాల్సిన అవసరం ఉందని తెలిపారు. 20 కోట్లతో సమగ్ర అభివృద్ధి పనులు చేపట్టేందుకు వెంటనే అనుమతులు ఇవ్వాలని కోరారు.ఈ సందర్భంగా కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి సానుకూలంగా స్పందించారు. ప్రతిపాదనలను పరిశీలించి త్వరలో నిధులు మంజూరుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.గ్రామకంఠ పరిధిలో, పాత ఇళ్లకు ఇంటి నిర్మాణ అనుమతులు ఇవ్వాలని కూడా వినతిపత్రంలో కోరారు. అర్హులైన వారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా అనుమతులు మంజూరు చేస్తామని కమిషనర్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు బల్లి శ్రీనివాస్, చింతల శ్రీనివాస్, మాట్లా వినయ్, బొబ్బిలి మంజుల, విజయరాయ్, గాజ్వెల్ శంకర్, వెంకటేశ్వర్, సుబ్రహ్మణ్యం, సాయి తదితరులు పాల్గొన్నారు.

# భూగర్భ డ్రైనేజీ పనులు చేశారు, రోడ్డు వేయడం మరిచారు

**మురుగు నీరు వాసనతో సతమతమవుతున్న సిద్ధార్థ కాలనీవాసులు**



**దమ్మాయిగూడ, ఆగస్టు 20(వార్తా ప్రభ)** దమ్మాయిగూడ లోని సిద్ధార్థ నగర్ కాలనీ కి వెళ్లే ప్రధాన రహదారి సాయి సిద్ధార్థ హై స్కూల్ వరకు గత నెలలో డ్రైనేజీ పనులు అంటూ రోడ్డును తవ్వి పైపులు వేశారు.



కానీ రోడ్డుకు ఇరువైపులా ఉన్న డ్రైనేజీ పైపులను కొన్ని కలిపి కొన్ని కల్పకపోవడంతో పాత డ్రైనేజ్ లో నుండి మురుగునీరు రోడ్లపై నిలవడంతో దారిలో వెళ్లే ప్రజలకు మురుగు వాసనతో పాటు బాటసారులకు రాకపోకల కు రోడ్డు అద్వానంగా తయారయింది. అని ఇక్కడి కాలనీవాసులకు ఇబ్బందికరంగా మారడంతో బైక్ మీద వెళ్లే వాహనదారులు బురదలో పడి కింద పడిపోతున్నారు. నిత్యం రద్దీగా ఉండే ఈ దారి సిద్ధార్థ హై స్కూల్ యాజమాన్యం కూడా పట్టించుకోవడంలేదని వాళ్ల బస్సులే రద్దీగా తిరుగుతున్నాయి. ఆ బస్సుల వల్లనే డ్రైనేజీ పైపులు పగిలిపోతున్నాయని బస్సులు కూడా రోడ్లపై పార్కింగ్ చేస్తున్నారని ఇటు తల్లిదండ్రులు అటు కాలనీవాసులు ఇబ్బందికరంగా మారడంతో ఎవరికి చెప్తే ఏం లాభం ఇప్పటికీ రెండు నెలలు గడుస్తుంది ఇంకా ఎన్నిరోజులు పడుతుందో తెలియదని అంటున్నారు. అధికారులు స్పందించి త్వరగా సిసి రోడ్డు వేయించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

# సత్యభామ సింఫనీ ఆఫ్ స్పైసెస్ రెస్టారెంట్ శుభారంభం.

**ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్, బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్**





**హైదరాబాద్ ఆగష్టు 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)**శేరిలింగంపల్లి, నల్లగండ్లలో "సింఫనీ ఆఫ్ స్పైసెస్ రెస్టారెంట్" ప్రోప్రైటర్ శ్రీనివాస్ ఆహ్వానం మేరకు ప్రారంభోత్సవ కార్యక్రమానికి బిసి ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచంద్ర యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత తమ సొంత వ్యాపార రంగంలో ముందుకు రావాలి అని అన్నారు. రెస్టారెంట్ దినదినాభివృద్ధి చెందాలని ప్రోప్రైటర్ శ్రీనివాస్ కి లాభాలు చేకూరాలని అన్నారు. శ్రీనివాస్ మంచి రుచికరమైన ఆహారం కస్టమర్స్ కి అందియ్యాలి ప్రజల మన్నలలో పొందాలి వ్యాపార రంగంలో మంచి పేరు సంపాదించాలి వ్యాపారం విజయవంతం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గోల్డ్ మ్యాన్ కొండ విజయ్, టి కుమార్ ముదిరాజ్, సందీప్ యాదవ్, బేరి చంద్రశేఖర్ యాదవ్, నవీన్ యాదవ్, రాజు గౌడ్, సాయి కృష్ణ పద్మశాలి, నాయి బ్రాహ్మణ కిషోర్, రజక సంఘం రమేష్, మరియు ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొని రెస్టారెంట్ యజమాని కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.



వార్తా ప్రభ

# హైదరాబాద్

## నాగారం డివిజన్ అభివృద్ధికి రూ.25 కోట్ల నిధుల కోసం ఎం ఎం సి కమిషనర్ కు వినతి



**కీసర, నాగారం, ఆగస్టు 20(వార్తా ప్రభ)**తార్నాకలోని ఎం ఎం సి (మేడ్చల్--మల్కాజిగిరి) కార్పొరేషన్ కార్యాలయంలో, మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ ఆధ్వర్యంలో నాగారం డివిజన్ అభివృద్ధికి రూ.25 కోట్ల నిధులు మంజూరు చేయాలని ఎం ఎం సి కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి ని కోరడం జరిగింది.ఈ వినతిపై కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి సానుకూలంగా స్పందించి, నిధులు విడుదల చేయడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో నాగారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూమయ్య యాదవ్, మాజీ నాగారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్, మాజీ కౌన్సిలర్ మాదిరెడ్డి వెంకట్రెడ్డి, నల్లోల కుమార్, అన్నంరాజు సురేష్, జీవన్ రెడ్డి, ఓంప్రకాశ్ గౌడ్, పంగా సంతోష్, దొడ్డి నరసింహ, బల్లి శ్రీనివాస్, కోటేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ కలలు కన్న భారత సాంకేతిక నిర్మాణం... దేశానికే మార్గదర్శకం

**జవహర్ నగర్ లో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 82వ జయంతి వేడుకలు.**

**టి పి సి సి రాష్ట్ర వైస్ చైర్మన్ గడ్డం శ్రీనివాస్.**

**మాజీ మేయర్ జవహర్ నగర్ డివిజన్ అధ్యక్షురాలు శాంతి కోటేష్ గౌడ్.**





**జవహర్ నగర్ ఆగస్టు 20 (వార్తా ప్రభ):** భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ కలలు కన్న భారత సాంకేతిక నిర్మాణం దేశానికే మార్గదర్శకమని ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని టిపిసిసి రాష్ట్ర వైస్ చైర్మన్ గడ్డం శ్రీనివాస్ పేర్కొన్నారు. మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ జవహర్ నగర్ లో మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 82వ జయంతి వేడుకలు జవహర్ నగర్ కాంగ్రెస్ శ్రేణుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టిపిసిసి రాష్ట్ర వైస్ చైర్మన్ డాక్టర్ గడ్డం శ్రీనివాస్ హాజరై రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం కేక్ కట్ చేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "మీ బోధనలే మాకు బలం మీ జ్ఞాపకాలే మాకు ధైర్యం మీరు కలలుగన్న భారత్ నిర్మాణం మాకు మార్గదర్శకంగా" ఉంటుందని తెలిపారు. నవభారత భారత నిర్మాత టెక్నాలజీకి ఆది పురుషుడు రాజీవ్ గాంధీయేనని భారత్ ఐటీ రంగంలో పురోగ వృద్ధి సాధించిందంటే దానికి మూల కారణం స్వర్గీయ రాజీవ్ గాంధీ యే నని ఆయనతెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ దొంతగాని శాంతి కోటేష్ గౌడ్, మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లేపల్లి సదానందం, కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు బల్లి శ్రీనివాస్ గుప్త, ఓబీసీ భాగం చైర్మన్ పసుపులేటి వీర భాస్కరరావు, అనంతలక్ష్మి, సుబ్రహ్మణ్యం ,నర్సింగ్ ముఖేష్, చింతా విజయ్, విజయరాయి, వెంకటేశ్వర్లు, శ్రావణ్ కుమార్, కిరణ్, బొబ్బిలి మంజుల, సుంకరి శ్రీనివాస్, నర్సింగ్, చెక్కుల శ్రీనివాస్, కృష్ణ, సాయి, కాంగ్రెస్ శ్రేణులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆర్ జి కె కాలనీలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

**మేడ్చల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు ఈగ శ్వేతా రాజు ముదిరాజ్.**



**దమ్మాయిగూడ, ఆగస్టు 20(వార్తా ప్రభ):**మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా కీసర సర్కిల్ దమ్మాయిగూడ పరిధిలోని నాలుగవ డివిజన్ ఆర్ జి కే కాలనీ లో మేడ్చల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు ఈగ శ్వేతా రాజు ముదిరాజ్ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు సమర్పించి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేడ్చల్ జిల్లా జనరల్ సెక్రెటరీ సురగంటి శ్రీకాంత్ రెడ్డి, మరియు గోవర్ధన్ రెడ్డి, ఆర్ జి కే కాలనీ జనరల్ సెక్రెటరీ ఈగ రాజు ముదిరాజ్, మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పరశురాం, సులోచన, ఎల్లయ్య, ముబారక్, ప్రవీణ్, గౌస్, సైదా, లావణ్య, దర్శిని, రాజు, రవి, ఓజల్ లక్ష్మి, లావణ్య, ప్రసాద్, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## డిప్యూటీ చైర్మన్... హుందాగా టీడీపీ

శాసన మండలి డిప్యూటీ చైర్మన్ పదవి కీలకమైనదిగానే చూడాలి. ఎందుకంటే ఇది పెద్దల సభ. అంతే కాదు చైర్మన్ డిప్యూటీ చైర్మన్లకు ప్రోటోకాల్ ఉంటుంది. అలాగే చైర్మన్‌తో సమానంగా డిప్యూటీ చైర్మన్‌కు తగిన గౌరవ మర్యాదలు లభిస్తాయి. రాష్ట్రంలోని మేధావులు, వివిధ రంగాల నిపుణులు సభ్యులుగా ఉండే ఈ సభలో సంయమనం, హుందాతనం కాపాడడంలో డిప్యూటీ చైర్మన్ బాధ్యత ఎంతో ఉంటుంది. ఇంతటి కీలకమైన పదవి కష్టకాలంలో వైసీపీ పరం అయింది. నిజానికి సంఖ్యా బలం రిత్యా వైసీపీదే మండలిలో పైచేయి. మొత్తం 58 మంది సభ్యులు కలిగిన సభలో 30 మందికి పైగా సభ్యులు వైసీపీకి ఉన్నారు. ఆ విధంగా మెజారిటీ ఆ పార్టీకి ఉంది. దాంతో డిప్యూటీ చైర్మన్ ఆ పార్టీకే దక్కింది. సరిగ్గా ఇక్కడే టీడీపీ కూటమి హుందాతనం గురించి చెప్పుకోవాలని అంటున్నారు. టీడీపీ కూటమి తలచుకుంటే పోటీకి దిగవచ్చు. ఆ తరువాత ఎన్నిక జరిగితే రసకందాయంలో అంతా సాగుతుంది. అదే సమయంలో వైసీపీలో ఉన్న ఎమ్మెల్సీలను కూడా తమ వైపు ఆకట్టుకుని ఎలాగైనా వ్యూహాలతో టీడీపీ తమ విజయాన్ని నమోదు చేయవచ్చు అని అంటున్నారు. అధికారంలో ఉన్న పార్టీ, పైగా శాసన సభ అంతా పరచుకున్న పార్టీ తలచుకుంటే ఏమైనా చేయవచ్చు. కానీ ఇక్కడే కూటమి పెద్దన్న టీడీపీ హుందాతనాన్ని పాటించింది అని అంటున్నారు. దాంతో వైసీపీ ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు ఎన్నిక ఏకగ్రీవం అయింది అని గుర్తు చేస్తున్నారు. ఇక వైసీపీ కూడా వ్యూహాత్మకంగా వ్యవహరించింది అని అంటున్నారు. తమ ఎమ్మెల్సీలలో పలువురు ఈ పదవిని ఆశిస్తున్నా కూడా సమర్ధుడు బలమైన సామాజిక వర్గానికి చెందిన మాధవరావుని ఎంపిక చేసింది. తూమాటి మాధవరావు కమ్మ సామాజిక వర్గానికి చెందిన వారు. ఆయన ప్రకాశం జిల్లాకు చెందిన వారు. వైసీపీలో ఆయన చురుకుగా వ్యవహరిస్తున్నారు. అంతే కాదు మండలిలో ఆయన పెద్ద గొంతుకగా ఉంటూ పార్టీ తరపున గట్టిగా మాట్లాడుతున్నారు. దాంతో ఆయన చిత్తశుద్ధికి అంకితభావానికి వైసీపీ పెద్ద పీట వేసింది అని అంటున్నారు. నిత్యం ఏపీ రాజకీయాల్లో టీడీపీ వర్సెస్ వైసీపీ ఢీ అంటే ఢీ కొడుతూ ఉంటాయి. అదే విధంగా రాజకీయ వేడి కూడా ఘాటుగానే ఉంటుంది. అలాంటి చోట ఇంత సామరస్యంగా హుందాగా ఒక కీలకమైన పదవికి ఎన్నిక ముగియడం అంటే మంచి సంప్రదాయానికి ప్రాధాన్యత ఇచ్చారు అని అనుకోవాల్సిందే. ఇదే తీరున ఆవేశ కావేశాలను తగ్గించి అధికార విపక్షాలు కలసికట్టుగా ఉంటే రాష్ట్ర సమస్యలకు తగిన విధంగా పరిష్కారం దక్కుతుందని అంటున్నారు. రాజకీయాలు హుందగా ఉంటేనే జనాలు కూడా ఆనందిస్తారు అని కూడా ప్రజాస్వామ్య ప్రియులు మేధావులు అంటున్నారు. ఇదిలా ఉంటే తనను అంతా కలసి ఏకగ్రీవంగా డిప్యూటీ చైర్మన్ గా ఎన్నుకున్నందుకు తూమాటి మాధవరావు సభలోనే ధన్యవాదాలు చెప్పారు. ఇక ఆయన నాయకత్వంలో సభను చక్కగా నడుపుతారని అంతా ఆశిస్తున్నారు.

## మెరుగైన వైద్యం కోసం ఎల్ ఓ సీ పత్రాలు అందజేత



**విజయవాడ పశ్చిమ ఆగష్టు 20 :(వార్త ప్రభ ప్రతినిధి)** ఎమ్మెల్యే సుజనా చౌదరి ప్రజల ఆరోగ్య భద్రతే లక్ష్యంగా నిరుపేదలకు మెరుగైన వైద్య సేవలను అందించేందుకు లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్. ఓ. సి ) లను జారీ చేస్తున్నారు. ఎమ్మెల్యే , ఆదేశాలతో ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్, కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ కూటమి నేతలతో కలిసి భవానిపురం, ఎన్డీయే కార్యాలయంలో బాధితులకు ఎల్ ఓ సీ పత్రాలను అందజేశారు. 47 వ డివిజన్ కు చెందిన కే మనోజ్ (29) శ్వాస కోస, నాడీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ వైద్య సాయం కోసం దరఖాస్తు చేసుకోగా మంజూరైన రూ 13 లక్షల 80 వేల విలువైన ఎల్ ఓ సీ ను అందజేశారు.. చిట్టి నగర్ కు చెందిన వీ జయలక్ష్మి (22) తీవ్రమైన అనారోగ్యం తో బాధపడుతూ వైద్య సాయం కోసం దరఖాస్తు చేసుకోగా మంజూరైన రూ 4 లక్షల ఎల్ ఓ సీ ను అందజేశారు.. చిట్టినగర్ కు చెందిన పీతల రోహిత్ (18) పైలోనిడల్ సైనస్ తో బాధపడుతూ వైద్య సాయం కోసం దరఖాస్తు చేసుకోగా మంజూరైన రూ 4 లక్షల విలువైన ఎల్ ఓ సీ ను అందజేశారు..త్వరితగతిన స్పందించి ఎల్ ఓ సీ ను అందజేసిన ఎమ్మెల్యే సుజనా చౌదరి కు బాధితుల కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు..బీజేపీ మైనార్టీ మోర్చా వైస్ ప్రెసిడెంట్ షర్మిల,మాజీ కార్పొరేటర్లు బుల్లా విజయ్ కుమార్, గుడివాడ నరేంద్ర రాఘవ, కూటమి నేతలు పచ్చిపులుసు వెంకట శివప్రసాద్, బెన్నా భక్తుల సోమేశ్వరరావు, దేవిన హరి ప్రసాద్, దుక్కా దుర్గారావు ,పీ బాజీ, సుజనా మిత్రా కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

## అవగాహనతో సైబర్ నేరాలు దూరం



**విజయవాడ పశ్చిమ ఆగష్టు 20:(వార్త ప్రభ ప్రతినిధి)** అంతర్జాల వ్యవస్థ, సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగిఉండటం ద్వారా సైబర్ నేరాల ప్రమాదానికి గురికాకుండా తప్పించుకోవటం దాదాపుగా సాధ్యమవుతుందని టూ టౌన్ సిఐ ఎస్.సిహెచ్ కొండలరావు అన్నారు. కెబిఎన్ కళాశాల ఎన్.ఎస్.ఎస్ విభాగం ఆధ్వర్యంలో గురువారం విద్యార్థులకు సైబర్ నేరాల పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కొండలరావు మాట్లాడుతూ డిజిటల్ ప్లాట్ ఫామ్స్ లో అనవసరమైన లింకులు తెరవకుండా ఉండటం, ఓటీపీలను ఇతరులకు, అనధికారిక వ్యక్తులకు తెలియజేకుండా ఉండటం మొదలైన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎప్పటికప్పుడు కొత్త విధానాల్లో సైబర్ నేరస్తులు దాడిచేసే ప్రమాదం ఉందని, గోప్యంగా ఉండాల్సిన ఆర్థిక విషయాల్లో పూర్తిస్థాయి జాగ్రత్త తీసుకోవాలని సూచించారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వేంకటేశ్వరరావు మాట్లాడుతూ డిజిటల్ ప్లాట్ ఫామ్ లకు బానిసలు కావటం వల్ల కూడా విద్యార్థులు సైబర్ నేరాలకు గురవుతున్నారన్నారు. హిందూ హై స్కూల్స్ కమిటీ పరిపాలనాధికారి డాక్టర్ వి.నారాయణరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి తమ ప్రసంగాల్లో విద్యార్థులకు వివిధ జాగ్రత్తలు సూచయించారు. వైస్ ప్రిన్సిపాల్ పి.ఎల్.రమేష్, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ గౌతమీదేవి, డి.పవన్ కుమార్, ఎం.శాంతిబాబు పాల్గొన్నారు. ఎన్.సాంబశివరావు కార్యక్రమాన్ని నిర్వహించారు.

# దోమల నివారణకు వీఎంసీ విస్తృత చర్యలు





**విజయవాడ పశ్చిమ ఆగష్టు 20 :(వార్త ప్రభ ప్రతినిధి)**ప్రపంచ దోమల దినోత్సవం సందర్భంగా దోమల ద్వారా వ్యాపించే మలేరియా, డెంగ్యూ, చికెన్‌గున్యా వంటి వ్యాధుల నివారణకు నగరవాసులు అప్రమత్తంగా ఉండాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యాన చంద్ర ఆదేశాల మేరకు వీఎంసీ ముఖ్య వైద్య ఆరోగ్య అధికారి డా. గోపాల్ నాయక్ ఆధ్వర్యంలో బయాలజిస్ట్ సూర్య నాయక్ దోమల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ ఇన్చార్జ్ డాక్టర్ గోపాల నాయక్ మాట్లాడుతూ, నగరంలో దోమల నివారణతో పాటు దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల నియంత్రణకు ప్రజారోగ్య విభాగం ఆధ్వర్యంలో విస్తృత చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. యాంటీ –లార్వా ఆపరేషన్లు: మురుగు కాలువలు, నిల్వ నీటి ప్రదేశాల్లో దోమల లార్వా వృద్ధిని అరికట్టేందుకు ఎం.ఎల్. ఆయిల్, అబేట్ పిచికారీతో పాటు అవసరమైన ప్రాంతాల్లో డ్రోన్ల ద్వారా స్ప్రేయింగ్ నిర్వహిస్తున్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో దోమల సాంద్రతను గుర్తించి నియంత్రించేందుకు 'స్మార్ట్ మాస్కిటో ఎలిమినేటర్', 'సెన్సార్ ట్రాపర్స్' వంటి ఆధునిక పరికరాలతో పాటు ఆధారిత ఫాగింగ్ మిషన్లను వినియోగిస్తున్నారు. నిల్వ ఉన్న స్వచ్ఛమైన నీటిలో దోమల లార్వాలను తినే గంభూషియా చేపలను విడుదల చేసి దోమల వృద్ధిని సహజ పద్ధతిలో నియంత్రిస్తున్నారు. నగరంలోని అన్ని వార్డుల్లో అవసరమైన ప్రాంతాల్లో క్రమం తప్పకుండా ఫాగింగ్ నిర్వహిస్తూ, ప్రతి శుక్రవారం 'డ్రై డే'గా పాటించేలా ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారు. బయాలజిస్ట్ సూర్య కుమార్ మాట్లాడుతూ, ఇళ్ల పరిసరాల్లో పాత టైర్లు, కొబ్బరి బొండాలు, ప్లాస్టిక్ కప్పులు, పూల కుండీలు తదితర వస్తువుల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని సూచించారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు అవసరమైన సందర్భాల్లో దోమతెరలను వినియోగించాలని తెలిపారు. దోమల రహిత విజయవాడ నిర్మాణంలో ప్రతి నగరవాసి భాగస్వామి కావాలని కోరారు. ప్రజలు తమ ఇళ్లలోనూ, పరిసరాల్లోనూ నీరు నిల్వ ఉండకుండా చూసుకుంటే దోమల వృద్ధిని గణనీయంగా అరికట్టవచ్చని అధికారులు తెలిపారు. వీఎంసీ చేపడుతున్న దోమల నివారణ చర్యలకు ప్రజలు సహకరించి, ఆరోగ్యకరమైన విజయవాడ నిర్మాణానికి తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. ఏ శ్రవణ్ బాబు , జిల్లా మలేరియా అధికారి డి రాజు నాయక్ , విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ముఖ్య వైద్య ఆరోగ్య అధికారి డా. గోపాల్ నాయక్ , బయాలజిస్ట్ శ్రీ సూర్య కుమార్ , మలేరియా సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అన్న క్యాంటీన్లలో ఆహార నాణ్యత, సేవలపై ప్రజల నుంచి నేరుగా అభిప్రాయాలు తెలుసుకున్న కమిషనర్ ధ్యానచంద్ర





**విజయవాడ పశ్చిమ ఆగష్టు 20 :(వార్త ప్రభ ప్రతినిధి)**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర గురువారం గులాబీతోటలోని అన్న క్యాంటీన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా క్యాంటీన్‌లో అందిస్తున్న అల్పాహారం, భోజనం నాణ్యత, పరిశుభ్రత, పారిశుద్ధ్య నిర్వహణ, ప్రజలకు అందుతున్న సేవలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. క్యాంటీన్‌కు భోజనం చేసేందుకు వచ్చిన ప్రజలతో కమిషనర్ గారు నేరుగా మాట్లాడి, అన్న క్యాంటీన్‌లో అందిస్తున్న ఆహారం రుచి, నాణ్యత, పరిమాణం, ధరలు, సమయపాలన, సౌకర్యాలు తదితర అంశాలపై వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు అందిస్తున్న ఫీడ్‌బ్యాక్‌ను స్వీకరించి, వారి సూచనలు మరియు సమస్యలను నమోదు చేసుకుని, అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అన్న క్యాంటీన్లు పేద, మధ్యతరగతి ప్రజలకు అందుబాటు ధరల్లో నాణ్యమైన ఆహారం అందించే ముఖ్యమైన సేవా కేంద్రాలని కమిషనర్ పేర్కొన్నారు. క్యాంటీన్లలో ఆహార నాణ్యత విషయంలో ఎటువంటి రాజీ ఉండకూడదని, పరిశుభ్రత ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని అధికారులకు సూచించారు. క్యాంటీన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచడంతో పాటు, వంటశాల, భోజన ప్రదేశం, తాగునీటి సదుపాయాలు తదితర ప్రాంతాలను పరిశుభ్రంగా నిర్వహించాలని ఆదేశించారు. ప్రజలకు సౌకర్యవంతమైన, నాణ్యమైన సేవలు అందేలా నిరంతరం పర్యవేక్షించాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. ప్రజల నుంచి నేరుగా అందే అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని అన్న క్యాంటీన్ల సేవలను మరింత మెరుగుపరచేందుకు చర్యలు చేపడతామని కమిషనర్ తెలిపారు.

## అర్బన్ 'ఇ'(మీ) సేవ ఉద్యోగుల పోరాటానికి సిపిఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ జీ ఈశ్వరయ్య

### కేంద్ర కమిటి సభ్యులు కామ్రేడ్ ముప్పాళ్ల నాగేశ్వరరావు సంపూర్ణ మద్దతు





**విజయవాడ పశ్చిమ ఆగష్టు 20 :(వార్త ప్రభ ప్రతినిధి)** ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 2003 సం:లో ప్రారంభించిన 'ఇ' సేవ వ్యవస్థలోని ప్రభుత్వ అర్బన్ 'ఇ' సేవ సెంటర్లలో గత 18 సంవత్సరాలనుండి విధులు నిర్వహించిన 607 మంది ఉద్యోగులను గత ప్రభుత్వం అన్యాయంగా ఉద్యోగాల నుండి తొలగించింది. వారికి యువగళం పాద యాత్రలో నారా లోకేష్ ఇచ్చిన హామీ ప్రకారం తిరిగి ఉద్యోగాలు కల్పించాలని కోరతూ ఇ సేవా రాష్ట్ర యూనియన్ ఆధ్వర్యంలో విజయవాడ ధర్నా చౌక్ లో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు సిపిఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీ ఈశ్వరయ్య పాల్గొని ఇ సేవ ఉద్యోగుల పోరాటానికి మద్దతు పలికారు. ఆయన మాట్లాడుతూ 18 ఏండ్లు పనిచేసిన ఉద్యోగులను జగన్ మోహన్ రెడ్డి తీసేయడం దుర్మార్గం అయితే, హామీ ఇచ్చి కూడా తిరిగి విధుల్లోకి తీసుకోక పోవడం చంద్రబాబు ది ఇంకా పెద్ద దుర్మార్గమ న్నారు. ప్రభుత్వాలకు ప్రజలకు అనుసంధానంగా పనిచేస్తూ. ప్రభుత్వ శాఖలకు ఆదాయం తెచ్చిన ఉద్యోగులను 18 ఏండ్ల తరువాత రోడ్డు మీద పడేస్తే వారి కుటుంబాలు ఎలా బ్రతకాలి అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కాబట్టి నారా లోకేష్ ఇచ్చిన హామీ వెంటనే నిలబెట్టుకుని వారికి ఉద్యోగాలు కల్పించాలని లేదా భవిష్యత్తులో ఇ సేవ ఉద్యోగులు చేసే పోరాటాలకు సిపిఐ పార్టీ పూర్తిగా మద్దతు ఇచ్చి అవసరం అయితే వారికోసం మేము కూడా ప్రత్యక్ష పోరాటానికి సిద్ధం అవుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ధర్నాకు మద్దతు ప్రకటించిన వారిలో ఆంధ్రప్రదేశ్ చేతి వృత్తి దారుల సంఘము అధ్యక్షులు కామ్రేడ్ తాడి పైడియ్య ఉన్నారు. ధర్నాలో రాష్ట్ర కమిటి సభ్యులు రవికిరణ్, వీరేంద్ర, నాగమణి, సునీత, రాజకుమార్, గౌరీశ్వరరావ్ పాల్గొన్నారు.

## ప్రత్యేక క్యాంపెయిన్ డేస్‌ను సద్వినియోగం చేసుకోవాలి

### ఓటర్ జాబితాలో తమ వివరాలను పరిశీలించుకోవాలి
### వీఎంసీ కమిషనర్, డెప్యూటీ జిల్లా ఎన్నికల అధికారి ధ్యానచంద్ర




**విజయవాడ పశ్చిమ ఆగష్టు 20 :(వార్త ప్రభ ప్రతినిధి)** భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈ నెల 22, 23 మరియు 29, 30 తేదీల్లో అనగా శని, ఆదివారాల్లో ప్రత్యేక క్యాంపెయిన్ డేస్ నిర్వహిస్తున్నట్లు విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ మరియు డెప్యూటీ జిల్లా ఎన్నికల అధికారి ధ్యానచంద్ర తెలిపారు. ఈ ప్రత్యేక క్యాంపెయిన్ డేస్‌లో భాగంగా అన్ని పోలింగ్ కేంద్రాల్లో సంబంధిత బూత్ లెవెల్ అధికారులు ముసాయిదా ఓటర్ జాబితాతో పాటు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు అందుబాటులో ఉంటారని కమిషనర్ పేర్కొన్నారు. ప్రజలు తమ ఓటు వివరాలను ముసాయిదా ఓటర్ జాబితాలో తప్పనిసరిగా పరిశీలించుకోవాలని ఆయన సూచించారు. ఓటర్ జాబితాలో కొత్తగా పేరు నమోదు చేసుకోవాలనుకునేవారు, పేరు లేదా ఇతర వివరాల్లో మార్పులు, చేర్పులు, సవరణలు చేయించుకోవాలనుకునేవారు, అలాగే ముసాయిదా ఓటర్ జాబితాపై ఏవైనా అభ్యంతరాలు ఉన్నవారు సంబంధిత పోలింగ్ కేంద్రంలో అందుబాటులో ఉన్న బి ఎల్ ఓ లను సంప్రదించి తమ దరఖాస్తులను సమర్పించుకోవచ్చని తెలిపారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఈ ప్రత్యేక క్యాంపెయిన్ డేస్‌ను సద్వినియోగం చేసుకుని తమ ఓటు వివరాలను పరిశీలించుకోవాలని, ఓటర్ జాబితాలో ఏవైనా తప్పులు లేదా మార్పులు అవసరమైతే నిర్ణీత ప్రక్రియ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు. ప్రజలకు ఓటర్ జాబితా సంబంధిత సందేహాలు, సహాయం అవసరమైన పక్షంలో ఎన్టీఆర్ జిల్లా హెల్ప్‌లైన్ నంబర్ 9154970454ను సంప్రదించాలని సూచించారు.

## ఐటీడీపీ డిజిటల్ సైనికులు సమిష్టిగా పనిచేసి పార్టీని బలోపేతం చేయాలి



### పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జ్ బుద్ధా వెంకన్న పిలుపు

**విజయవాడ పశ్చిమ ఆగష్టు 20 :(వార్త ప్రభ ప్రతినిధి)** విజయవాడ పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జ్ బుద్ధా వెంకన్న ఆధ్వర్యంలో నియోజకవర్గ ఐటీడీపీ సభ్యులతో గురువారం ఒక ముఖ్యమైన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బుద్ధా వెంకన్న ఐటీడీపీ సభ్యులకు భవిష్యత్తు కార్యాచరణపై దిశా నిర్దేశం చేశారు. ప్రభుత్వ మరియు పార్టీ సేవా కార్యక్రమాలను సోషల్ మీడియా వేదికగా ప్రతి ఇంటికీ, ప్రతి వ్యక్తికీ తెలిసే విధంగా విస్తృతంగా ప్రచారం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. పశ్చిమ నియోజకవర్గంలోని 22 డివిజన్లలో డివిజన్ స్థాయి నుంచి ఐటీడీపీని బలోపేతం చేయాలని, డిజిటల్ వేదికలపై పార్టీ విజయాల కోసం అందరూ సమిష్టిగా కృషి చేయాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గ ఐటీడీపీ అధ్యక్షులు మధురాంతకం సాయి చైతన్య, ప్రధాన కార్యదర్శి బోగవల్లి రమేష్, ఉపాధ్యక్షులు ఎన్ రెడ్డి గౌరీ, బొల్లు అనుదీప్, అధికార ప్రతినిధి సతీష్ కుమార్, జిల్లా ఐటీడీపీ నాయకులు పుప్పాల దుర్గ, ఆర్గనైజింగ్ సెక్రటరీలు బండారు దుర్గారావు, కొత్తమల్ రాజు, కార్యదర్శులు అమర మల్లేశ్వరి, షేక్ మునీర్ తదితరులు పాల్గొన్నారు.

## చిట్టినగర్ నగరాల దేవస్థానం నూతన కమిటీ కి ఘన సత్కారం



**విజయవాడ పశ్చిమ ఆగష్టు 20 :(వార్త ప్రభ ప్రతినిధి)** ఎన్టీఆర్ జిల్లా విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలో ని చిట్టినగర్ శ్రీ



నగరాల సీతారామస్వామి శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం కి నూతనంగా ఎన్నికైన 27 మందికి. కేఎల్ రావు నగర్ లో రాష్ట్ర సంఘం ఆఫీస్ రాకేష్ పబ్లిక్ స్కూల్ నందు..శ్రీ నగరాల సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు నల్లాన. సూర్యారావు....వ్యవస్థాపక అధ్యక్షుడు నాగోతి వెంకటేశ్వరరావు ఎన్ వి రావు సమక్షంలో నూతన కమిటీ వాళ్లకి ఘన సత్కారం నిర్వహించారు వ్యవస్థాపక అధ్యక్షుడు నాగోతి వెంకటేశ్వరరావు మరియు..రాష్ట్ర అధ్యక్షుడు నల్లన సూర్యారావు మాట్లాడుతూ. ఈ దేవస్థానానికి ఎప్పుడు లేని విధంగా మన నగరాల సంఘం నాయకులు. కుల పెద్దలు.. మరియు పార్టీ నేతలు అందరూ సమీక్ష కృషితో ఈసారి మన దేవస్థానానికి ఎన్నికలు లేకుండా ఏకగ్రీవంగా కమిటీని ఏర్పాటు చేసి యువతకి మంచి అవకాశాలు కల్పించి ఐకమత్యమే మహాబలం అనే విధంగా మన దేవస్థానం కమిటీకి ఏకగ్రీవానికి కృషి చేసినటువంటి అందరికీ ప్రత్యేక కంగ్రాట్యులేషన్స్ చెప్పుతో మన నగరాల కులానికి ఉన్నటువంటి ఈ దేవస్థానాలను గతంలో కంటే ఇంకా భిన్నంగా దైవ కార్యక్రమాలు చేస్తూ మన ఆలయాలనుఅభివృద్ధిలో ప్రతి ఒక్క సభ్యులుజాగ్రత్తగా భక్తిశ్రద్ధలతో ఆలయాల్లో జరిగే దైవ కార్యక్రమాలన్నీటికి సభ్యులందరూ అధ్యక్షుడు పోతిన బేస్ కంటేశ్వరుడుతో కలిసికట్టుగాకార్యక్రమాలు చేపట్టాలని అన్నారు మన దేవస్థానంలో జరిగే నిరంతర కార్యక్రమాలకు నా పూర్తి సహకారాలు ఉంటాయని. చైర్మన్ గా నియమితులైనటువంటి పోతిన బేస్ కంటేశ్వరుడికి సిరి సత్కారంచేసి. అభినందించారు.. కార్యక్రమంలో శ్రీ నగరాల సంఘం ఆంధ్ర ప్రదేశ్ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ బాయన శేఖర్ బాబు..ప్రధాన కార్యదర్శి శీరం వెంకటరావు..శ్రీ అడ్డూరి రాము, కోశాధికారి.. మరుపిళ్ళ రాజేష్. సంఘ ఉపాధ్యక్షులు. నాగోతి శ్రీనివాసరావు, ( (ఎన్ఎస్ఆర్), జాయింట్ సెక్రటరి.. ఇంకా ఈ కార్యక్రమంలో సన్మాన గ్రహీతలతో పాటు వివిధ నగరాల నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థిని కి బొలియశెట్టి శ్రీకాంత్ ఆర్థిక సాయం



**ఇబ్రహీంపట్నం ఆగస్టు 20 : (వార్తా ప్రభ ప్రతినిధి):** కంచికచర్ల మండలం పరిటాల గ్రామంలోని సరిపెళ్ళ శ్రీనివాస్ అమ్మాయి సరిపెళ్ళ దివ్యశ్రీ ఎం ఎస్ సి గుజరాత్ విశ్వవిద్యాలయంలో మెరిట్ పైన ఫ్రీ సీట్ రావడం తో రెండు సంవత్సరాలు అక్కడ ఉండి చదువుకోవడానికి హాస్టల్ ఖర్చుల నిమిత్తం ఆ కుటుంబం పేదరికంతో ఇబ్బంది పడుతుండగా ఈ విషయం జనసేనపార్టీ ఉమ్మడి కృష్ణాజిల్లా ఉపాధ్యక్షులు బోలియశెట్టి శ్రీకాంత్ దృష్టికి తీసుకురాగా వారు వెంటనే స్పందించి శ్రీకాంత్ దంపతులు 10 వేలు ఆర్థిక సహాయం అందించారు మిత్రులు తిరువూరు నియోజక వర్గం జనసేన పార్టీ నాయకులు రామిశెట్టి జగన్ 5 వేలు రూపాయిలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో పరిటాల గ్రామం జనసేన పార్టీ నాయకులు కాళేశ్వరం పాల్గొన్నారు.

## ఆత్మగౌరవం శ్రేష్టము

డబ్బుతో కొనలేనిది
సృష్టిలో విలువైనది
గౌరవం ఒక్కటే
ఉచితంగా దొరకనిది
చేస్తే మంచి పనులు
చూపితే సుగుణాలు
వస్తుంది గౌరవము
ఉంటే హుందాతనము
సిరి సంపదల కన్న
ఎంతో ఎంతో మిన్న
ఆత్మగౌరవం కదా
గుర్తించుకో సదా
నైతిక విలువలతో
ఉన్నత చేతలతో



గౌరవం వరించును
మంచి పేరు తెచ్చును

**-గద్వాల సోమన్న,**
ఎమ్మిగనూరు,
సెల్ :9966414580

# తిరుపతి విద్యార్థుల భవిష్యత్తుకు 'మల్లారెడ్డి' బాటలు

**మల్లవరంలో మల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ప్రారంభం: ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్ రెడ్డి సారథ్యంలో విద్యా ప్రస్థానం**







**తిరుపతి: ఆగష్టు 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుపతి నగరంలో విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక విద్యను అందించేందుకు మరో ప్రతిష్టాత్మక ఇంజనీరింగ్ కళాశాల అందుబాటులోకి వచ్చింది. మల్లవరం ప్రాంతంలో మల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలను చైర్మన్ మల్లారెడ్డి, వైస్ ఛాన్సలర్ మహేందర్ రెడ్డి, ప్రో ఛాన్సలర్ షాలినిరెడ్డి, ప్రిన్సిపల్ సుధాకర్ రెడ్డి చే ఎంతో ఘనంగా ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యా రంగంలో విశేష గుర్తింపు పొందిన మల్లారెడ్డి యూనివర్సిటీ అనుబంధంగా ఈ కళాశాల ఏర్పాటు కావడంతో తిరుపతి జిల్లా విద్యార్థులకు ఉన్నత విద్యలో మరిన్ని అవకాశాలు లభించనున్నాయి.విద్యార్థులను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో తీర్చిదిద్దాలనే లక్ష్యంతో కళాశాలను అత్యాధునిక వసతులతో తీర్చిదిద్దుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు. విశాలమైన ఆహ్లాదకరమైన వాతావరణంలో డిజిటల్ తరగతి గదులు, అధునాతన ప్రయోగశాలలు, సమృద్ధిగా పుస్తకాలు మరియు డిజిటల్ వనరులతో కూడిన గ్రంథాలయం వంటి సౌకర్యాలను విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొచ్చారు. విద్యార్థినీ, విద్యార్థులకు ప్రత్యేకంగా హాస్టల్ వసతులను కూడా ఏర్పాటు చేస్తున్నారు.ఈ కళాశాలకు ప్రిన్సిపాల్‌గా అనుభవజ్ఞుడైన విద్యావేత్త డాక్టర్ సుధాకర్ రెడ్డి బాధ్యతలు స్వీకరించడం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. గతంలో తిరుపతిలోని ఓ ఇంజనీరింగ్ కళాశాలలో సుమారు 15 సంవత్సరాల పాటు ప్రిన్సిపాల్‌గా సేవలందించిన ఆయన, కేవలం 300 మంది విద్యార్థులతో ప్రారంభమైన కళాశాలను సుమారు 10 వేల మంది విద్యార్థులు చదివే స్థాయికి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషించారు. విద్యా రంగంలో ఆయన చేసిన సేవలకు పలు అవార్డులు, పురస్కారాలు లభించాయి. రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రిన్సిపాల్‌గా కూడా అవార్డు అందుకున్నారు.ఇదే అనుభవంతో మల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలను కూడా విద్యా ప్రమాణాల్లో ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లేందుకు డాక్టర్ సుధాకర్ రెడ్డి కృషి చేస్తున్నారని విద్యార్థులు, స్థానికులు అభిప్రాయపడుతున్నారు. కేవలం తరగతి గది విద్యకే పరిమితం కాకుండా విద్యార్థుల్లో సాంకేతిక నైపుణ్యాలు, పరిశోధనా దృక్పథం, కమ్యూనికేషన్ స్కిల్స్, ఉద్యోగ నైపుణ్యాలను పెంపొందించేందుకు ప్రత్యేక శిక్షణ అందించనున్నట్లు తెలిపారు.రానున్న రోజుల్లో ప్రముఖ జాతీయ, అంతర్జాతీయ కంపెనీలతో అనుసంధానం పెంచి కళాశాలలో చదివే విద్యార్థులకు మెరుగైన ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తామని ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్ రెడ్డి తెలిపారు. తిరుపతి నగరానికి ప్రతిష్టాత్మక విద్యాసంస్థగా మల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ఎదగాలని ఆకాంక్షించారు.తిరుపతి నగరంలో ఆధునిక సాంకేతిక విద్యకు పెద్దపీట వేస్తూ మల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు కావడం పట్ల విద్యార్థులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. స్థానికంగానే నాణ్యమైన ఇంజనీరింగ్ విద్య, ఆధునిక వసతులు, మెరుగైన ఉపాధి అవకాశాలు అందుబాటులోకి రావడం తమకు ఎంతో ప్రయోజనకరమని వారు పేర్కొన్నారు.

## మంగినపూడి తీరంలో 63 అడుగుల మహాగణపతి మట్టి విగ్రహం

**టెంపుల్ టూరిజం అభివృద్ధిలో భాగంగా ఏర్పాట్లు..**
**పనులను పరిశీలించిన మంత్రి కొల్లు రవీంద్ర**



**మచిలీపట్నం ఆగష్టు 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)** టెంపుల్ టూరిజం అభివృద్ధిలో భాగంగా మంగినపూడి సముద్రతీరంలో ఏర్పాటు చేస్తున్న 63 అడుగుల మహాగణపతి విగ్రహ నిర్మాణ పనులను రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర గురువారం పరిశీలించారు. అనంతరం సాగర తీర మహా వినాయక ఉత్సవ కమిటీ కార్యాలయాన్ని ప్రారంభించారు.11 రోజుల పాటు నిర్వహించనున్న మహాగణపతి ఉత్సవాలకు ఘనంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. గతంలో నిర్లక్ష్యానికి గురైన మంగినపూడి బీచ్‌ను ఆధ్యాత్మిక పర్యాటక అభివృద్ధి కేంద్రంగా తీర్చిదిద్దుతున్నామని మంత్రి పేర్కొన్నారు.మచిలీపట్నం సముద్రతీరానికి ఎంతో ప్రాధాన్యత ఉందని, మహాగణపతి ఉత్సవాలను మంగినపూడి తీరంలో నిర్వహించాలని పెద్దలంతా సంకల్పించారని చెప్పారు. ఆ సంకల్పాన్ని కార్యరూపంలోకి తీసుకువచ్చేందుకు గత 11 రోజులుగా పనులను వేగవంతం చేసినట్లు తెలిపారు. సుమారు 63 అడుగుల మహాగణపతి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నామని, మచిలీపట్నం ప్రాంతంపై స్వామివారి ఆశీర్వాదాలు ఉండాలని కోరుకుంటున్నట్లు మంత్రి అన్నారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు గోల్డ్ ప్రిన్స్ నరసింహారావు, మెహర్ బాబా తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి- ఎస్సై కే చాణిక్య



**కోడూరు, ఆగష్టు 20 (వార్తా ప్రభ):** విద్యార్థులు సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని కోడూరుఎస్ఐ కే చాణిక్య అన్నారు. కోడూరు పంచాయతీలోని జీవి అకాడమీ పాఠశాలలో గురువారం జనచైతన్యం కార్యక్రమాన్ని ఎస్సై కె చాణిక్య నిర్వహించారు. జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఆదేశాల మేరకు అవనిగడ్డ డి.ఎస్.పి అభిషేక్ సూచనల మేరకు అలాగే అవనిగడ్డ సీఐ యువ కుమార్ ఆధ్వర్యంలో జీవి అకాడమీ పాఠశాలలో చైతన్యం కార్యక్రమాన్ని ఎస్సై కే చాణిక్య నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై కె చాణిక్య విద్యార్థులతో మాట్లాడుతూ, నేటి రోజులలో పెరుగుతున్న సైబర్ నేరాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలన్నారు. విద్యార్థులు చెడు వ్యసనాల జోలికి వెళ్లకుండా, సద్బుద్ధితో మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. ప్రభుత్వ యంత్రాంగం, వివిధ రకాల హెల్ప్ లైన్ వివరాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు.

## ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రేషన్ డీలర్ల కు కమిషన్ పెంచి. 30 వేల కుటుంబాలకు అండగా ఉండాలి

**ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రేషన్ డీలర్ల కమిషన్ పెంచాలి.**



**విజయవాడ పశ్చిమ ఆగష్టు 20 :(వార్త ప్రభ ప్రతినిధి)**ఆంధ్రప్రదేశ్. ఏ రాష్ట్రంలో లేని విధంగా కార్డుదారులకుసేవలందిస్తున్న 29,796 మంది రేషన్ డీలర్ల కుటుంబాల ఆర్థిక భద్రతను దృష్టిలో పెట్టుకొని ఎండియు వ్యవస్థను రద్దు చేసిన సందర్భంలో గత 15 నెలల క్రితం ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం కమిషన్ పెంపుదల చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రేషన్ డీలర్ సంక్షేమ సంఘకార్యవర్గం తీర్మానం చేయడం జరిగింది..ముఖ్యంగా దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా ఆంధ్రప్రదేశ్లో రేషన్ డీలర్ల ద్వారా 65 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు దివ్యాంగులకు నేరుగా వారి ఇంటి వద్దనే క ప్రతినెల 20 లక్షల పైగా కార్డుదారులకునిత్యావసర సరుకులు పంపిణీ చేస్తూ సేవలు అందించడంజరుగుతుందని అలాగే ప్రభుత్వం ఏ విధానాన్ని తీసుకువచ్చినాఆంధ్రప్రదేశ్ రేషన్ డీలర్లు ప్రభుత్వానికి అండగా ఉంటూ ప్రతి మార్పుని స్వాగతించి రాష్ట్రంలోనే మెరుగైన ప్రజా పంపిణీ వ్యవస్థ అమలు చేయటానికి తోడ్పాటు అందిస్తున్నారని రాష్ట్ర అధ్యక్షులు మండాది వెంకటరావుపేర్కొన్నారు. గత ఏడు సంవత్సరాలుగా ఈ రాష్ట్రంలో రేషన్ డీలర్లకు ఎటువంటి కమిషన్ పెంపు జరగలేదని దేశంలోని మిగిలిన రాష్ట్రాలతో పోల్చుకుంటేఆంధ్రప్రదేశ్లోనే ప్రస్తుతం అతి తక్కువ కమిషన్ తో రేషన్ డీలర్లు విధులునిర్వహిస్తున్నారని ఆయన తెలిపారు .. దక్షిణ భారతదేశంలో ఉన్న మిగిలిన నాలుగు రాష్ట్రాలతో పోల్చుకుంటే అతి తక్కువ కమిషన్ ఆంధ్రప్రదేశ్ రేషన్ డీలర్లకు మాత్రమే వర్తిస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం కర్ణాటకలో అక్కడి ప్రభుత్వం ఒక క్వింటాకు 150 రూపాయలు కమిషన్ ఇస్తుందని తెలంగాణ రాష్ట్రంలో కూడా ఒక క్వింటాకు 140 రూపాయల కమిషన్ ఇస్తున్నదని తమిళనాడు రేషన్ డీలర్లను కో-ఆపరేటివ్ సొసైటీ ఉద్యోగస్తులుగా గుర్తించి వారికి వేతనాలు అందించడమే కాకుండా అదనంగా ప్రతి క్వింటాకు 20 రూపాయల కమిషన్ అందిస్తుందని కేరళ రాష్ట్రంలో రేషన్ డీలర్లకు ఉన్న రేషన్ కార్డుల పరిధిని దృష్టిలో పెట్టుకొని 18వేల నుండి అత్యధికంగా 46 వేల రూపాయల వరకు కమిషన్ వచ్చే విధంగా కేరళ ప్రభుత్వం ఒక స్లాబ్ సిస్టం అమలు చేస్తుందని తెలియజేశారు దక్షిణాది రాష్ట్రాలను దృష్టిలో పెట్టికొనయిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రేషన్ డీలర్ల కమిషన్ ప్రస్తుతం ఇక్కడ అమలు చేస్తున్న పనిబారాన్ని దృష్టిలో పెట్టుకుని క్వింటాకు 200 రూపాయల వరకు కమిషన్ పెంపుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి రాష్ట్ర రేషన్ డీలర్ సంక్షేమ సంఘ 483/18 కార్యవర్గ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానం చేస్తూ విజ్ఞప్తి చేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు బుగత వెంకటేశ్వరరావు. ప్రధాన కార్యదర్శి పి చిట్టి రాజు కోశాధికారి రమేష్ కార్యనిర్వాహ అధ్యక్షులు ఎమ్మెల్యే ప్రవీణ్ బి రవికుమార్ కాటా ఆంజనేయులు. విజయవాడ నగర్ నాయకుడు మద్దిల శ్రీనివాసరావు... ఇంకా పెద్ద సంఖ్యలో రేషన్ డీలర్లు. జిల్లా నగర నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది..

## దేశంలో సాంకేతిక విప్లవానికి పునాది వేసిన రాజీవ్ గాంధీ

**రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా కాంగ్రెస్ నివాళులు**



**ఇబ్రహీంపట్నం, ఆగష్టు 20(వార్తా ప్రభ ప్రతినిధి):** దేశంలో సాంకేతిక విప్లవానికి పునాది వేసిన ఘనత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీకే చెల్లుతుందని, దేశంలో ఆయన పలు విప్లవాత్మక మార్పులు నాంది పలికారని తెలిపారు ఎన్టీఆర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొర్రా కిరణ్. మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా కొండపల్లి బి కాలనీ సెంటర్ లో గల రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు కాంగ్రెస్ నాయకులు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిజిటల్ భారత్‌కు పునాది వేసి, యువతకు రాజకీయ శక్తినిచ్చిన నాయకుడు రాజీవ్ గాంధీ అన్నారు.భారత ఐటీ, టెలికాం రంగాల పితామహుడు,21వ శతాబ్దపు ఆధునిక సాంకేతికతకు ఆద్యుడు అన్నారు.ఓటు హక్కు వయస్సును 18 ఏళ్లకు తగ్గించి,దేశ రాజకీయాల్లో యువతకు అగ్రపీఠం వేసిన నాయకుడు రాజీవ్. పంచాయతీ రాజ్ వ్యవస్థ ద్వారా అధికారాలను గ్రామ స్థాయికి చేర్చి,73, 74 రాజ్యాంగ సవరణల ద్వారా పంచాయతీ రాజ్ వ్యవస్థను బలోపేతం చేసి, గ్రామ స్వరాజ్యానికి,గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి బాటలు వేశారు.ఈ కార్యక్రమం లో గొంది సురేష్, అక్కల ప్రసాద్, చెరుకు ఆనందరావు, పోతురాజు థామస్ పాల్, బసవయ్య, పురిటిగడ్డ బుజ్జి మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం తోనే సంక్షేమం సాధ్యం.... పిన్నెంటి



**కృత్తివెన్ను, ఆగష్టు 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కృత్తివెన్ను మండలం మునిపెడ పంచాయితీ లో(బూత్ నెం,171,బూత్ నెం,172)లో యూనిట్ 32 రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రెండేళ్ళ నమ్మకం కార్యక్రమంలో బాగంగా గురువారం ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం లో "శాసన సభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ ఆదేశాలమేరకు తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు పిన్నెంటి రత్తయ్య మాజీ నీటి సంఘం అధ్యక్షులు దాసరి ఆదినారాయణ పాలపర్తి రాజేష్ కాకర బాలశౌరి కాకర మోహన్ రావు జే వి ఆర్ ఒడిమే శాంతయ్య,కార్య కర్తలు మరియు గ్రామస్తులు పాల్గొని ప్రతి ఇంటిని సందర్శించి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలు గురించి వివరిస్తూ త్వరలో జరిగే స్తానిక సంస్థలు ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించుకుని శాసన సభ్యులకు బహుమతిగా ఇచ్చి గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని కోరారు మునిపెడ దళితవాడ అంగన్వాడి కేంద్రంన్ని పరిశీలించి ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం పరిశీలించి నాణ్యతల గురించి పిల్లల తల్లి తండ్రులును అడిగి తెలుసుకుని సంతృప్తి చెందరు పిల్లలను బాలింతలకు అంగన్వాడి టీచర్ కాకర నాగలక్ష్మి మరియు అంగన్వాడి ఆయా అందుబాటులో ఉంటు పౌష్టికాహారం లో నాణ్యత పాటిస్తున్నారని గ్రామస్తులు నాయకులుకు తెలిపారు .ఎ లీ నో ప్రభావంతో వర్షాభావ పరిస్తితి ఉన్నందున రైతులందరు ప్రదానమంత్రి ఫసల్ భీమాను ఉపయోగించుకుని ఎకరాలకు 830 రూపాయిలు చెల్లించి ఇన్సూరెన్సు చేస్తే క్లిష్ట పరిస్థితుల్లో ఉపయోగపడుతుంది అని రైతులకు తెలియచేసారు.

## స్థానిక సంస్థల్లో బీసీలకు 34శాతం రిజర్వేషన్ల పట్ల బీసీ నేతలు హర్షం



**కాకినాడ, ఆగష్టు 20 :(వార్తా ప్రభ ప్రతినిధి):** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని ఆంధ్రప్రదేశ్ బీసీ కులాలకు చెందిన నేతలు హర్షం వ్యక్తం చేశారు. గురువారం స్థానిక వెంకీ రెసిడెన్సీలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో బీసీ నేతలు సమావేశంలో మాట్లాడుతూ గ్రామీణ స్థానిక సంస్థల్లో 34 శాతం, పట్టణ స్థానిక సంస్థల్లో 33.33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ రాష్ట్ర బీసీల తరపున ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో న్యాయపరమైన చిక్కుల వల్ల రిజర్వేషన్లు 24 శాతానికి తగ్గడంతో బీసీలు దాదాపు 16,800 పదవులను కోల్పోయారని, ప్రస్తుత ప్రభుత్వం ఆ లోటును భర్తీ చేస్తూ పూర్తిస్థాయి రిజర్వేషన్ల అమలుకు పూనుకోవడం అభినందనీయమన్నారు. ప్రకటించిన రిజర్వేషన్లకు పటిష్టమైన చట్టబద్ధత కల్పిం కల్పించాలని కోరారు. చట్టబద్ధత కలిగిన రోజున ఆయా నాయకుల చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తామని ప్రకటించారు. రాబోయే ఎన్నికల్లో బీసీ యువతకు, తగిన ప్రాతినిధ్యం లేని ఉప కులాలకు ప్రాధాన్యత ఇవ్వాలని, రోస్టర్ విధానాన్ని పక్కాగా కొనసాగించడంతో పాటు బీసీ రక్షణ చట్టాన్ని త్వరితగతిన అమలు చేయాలని బీసీ నేతలు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వీవర్స్ ఫ్రంట్ అధ్యక్షుడు పప్పు దుర్గ రమేష్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ చొల్లంగి వేణుగోపాల్, సుందరపల్లి వివిఎస్ గోపాలకృష్ణ, తెలగ్రాపు లక్ష్మీ గణేష్, బొబ్బిలి గోవిందు, గదుల సాయిబాబా, మన్నే నాగేశ్వరరావు, కొక్కిలిగడ్డ గంగరాజు, నక్కిన విజయలక్ష్మి, వెల్ల పాపారావు, కలిదిండి సురేష్, కొండేటి గంగాధర్, పలివెల లక్ష్మీ, ఆవుపాటి నూకరాజు, కొమ్మన తాతారావు తదితర వివిధ బీసీ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## చైతన్య స్కూల్‌లో సైబర్ ఫ్రాడ్స్, పోక్సో చట్టంపై అవగాహన



**పెనుగంచిప్రోలు - ఆగష్టు 20( వార్త ప్రభ )** పెనుగంచిప్రోలు మండలం లోని అనిగండ్లపాడు గ్రామం లో చైతన్య స్కూల్‌లో విద్యార్థులకు సైబర్ ఫ్రాడ్స్, ఆన్‌లైన్ మోసాలు మరియు పోక్సో చట్టంపై అవగాహన కార్యక్రమం గురువారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై అర్జున్ విద్యార్థులకు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనుమానాస్పద ఫోన్ కాల్స్, మెసేజ్‌లు, లింకులకు స్పందించవద్దని, వ్యక్తిగత వివరాలు, ఓటీపీ లను ఎవరితోనూ పంచుకోవద్దని వివరించారు.అలాగే చిన్నారుల రక్షణకు సంబంధించిన పోక్సో చట్టం, బాలలపై జరిగే నేరాల నుంచి రక్షణ పొందేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు..ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


## సర్‌పై నాలుగు రోజుల ప్రత్యేక ప్రచారం

- **ఈ నెల 22, 23, 29, 30 తేదీల్లో నిర్వహణ**
- **క్లెయిమ్‌లు, అభ్యంతరాల స్వీకరణ, పరిష్కారంపై ప్రత్యేక దృష్టి**
- **ఓటర్లకు సేవలందించేందుకు సమన్వయంతో కృషి**
- **జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



**విజయవాడ, ఆగష్టు 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియలో భాగంగా జులై 31న ముసాయిదా జాబితా ప్రచురణ జరిగిందని.. అప్పటి నుంచి ఈ నెల 30వ తేదీ వరకు క్లెయిమ్‌లు, అభ్యంతరాల స్వీకరణ జరగనున్న నేపథ్యంలో ఈ నెల 22, 23, 29, 30 తేదీలను ప్రత్యేక ప్రచార దినాలుగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. ఈ ప్రత్యేక ప్రచార కార్యక్రమం విజయవంతమయ్యేలా క్షేత్రస్థాయిలో అధికారులు, బీఎల్‌వోలు చర్యలు తీసుకోవాలని, సమన్వయంతో పనిచేసి ఓటర్లకు సేవలందించాలని సూచించారు.గురువారం సచివాలయం నుంచి రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ (సీఈవో) వివేక్ యాదవ్.. అన్ని జిల్లాల కలెక్టర్లతో సర్‌పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీసీకి జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, జిల్లా అధికారులు హాజరయ్యారు. అక్టోబర్ 3వ తేదీన తుది జాబితా ప్రచురణ చేయాల్సి ఉన్నందున షెడ్యూల్ ప్రకారం అన్ని పనులను పూర్తిచేయాలని వివేక్ యాదవ్ సూచించారు. ఈ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై దిశానిర్దేశం చేశారు. వీసీ అనంతరం కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ నోటీసుల జారీ, ధ్రువపత్రాల పరిశీలన, విచారణ, తుది ఉత్తర్వుల జారీ తదితర అంశాలపై ప్రత్యేకంగా దృష్టిసారించి ప్రక్రియ సజావుగా జరిగేలా కృషిచేయాలన్నారు. ఫారం - 6, ఫారం - 7, ఫారం - 8ల పరిష్కారానికీ చర్యలు తీసుకోవాలన్నారు. ప్రత్యేక ప్రచార దినాల్లో బీఎల్‌వోలు పోలింగ్ కేంద్రం వద్ద ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు అందుబాటులో ఉండి సేవలందించాలన్నారు. ముసాయిదా జాబితాతో పాటు ఏఎస్‌డీడీ జాబితా, నోటీసులు జారీ అయిన వారి వివరాలు వంటివి అందుబాటులో ఉంచుకొని దరఖాస్తులు స్వీకరించడంతో పాటు సందేహాలు నివృత్తి చేయాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు.సమావేశంలో డీఆర్‌వో ఎం.లక్ష్మీనరసింహం, ఎన్నికల విభాగం అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చేజర్లలో ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య శిబిరం



**చేజర్ల ఆగష్టు 20 (వార్తాప్రభ)** చేజర్ల గ్రామంలో అరుంధతీయ వాడ కమ్యూనిటీ హాల్ నందుఎల్ వి ప్రసాద్ కంటి హాస్పిటల్ వెంకటాచలం వారి ఆధ్వర్యంలో 64 మందికి కంటి పరీక్షలు నిర్వహించడం జరిగింది.వారిలో 16 మందికి కంటి శుక్లాలు ఉన్నట్లుగా గుర్తించి వారికి కంటి ఆపరేషన్ చేయాలని సూచించారు.మిగిలిన వారికి కంటి అద్దములు వాడాలని తెలిపారు.ఈ కార్యక్రమం అనంతరం హాస్పిటల్ సిబ్బందిని చేజర్ల నాయకులు సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ ఎస్సి సెల్ అధ్యక్షులు సోమవరపు హాజరత్తయ్య ఆత్మకూరు రవికుమార్ ఎం పురుషోత్తం కంటి హాస్పటల్ సిబ్బంది ఎం.నక్షత్ర పి.అనూబ్ బాబు సండి శ్రీనివాసులు ఆశ వర్కర్స్ ఆత్మకూరు పవిత్ర కుమారి యల్లంటి పెంచలమ్మ పాల్గొనడం జరిగింది.

## రోగులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా నిరంతర వైద్య సేవలు

**రోగులకు సౌకర్యాల కల్పనపై ఆరా**
**న్యూ జీజీహెచ్ లో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆకస్మిక తనిఖీ**



**విజయవాడ, ఆగష్టు 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)**జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ గురువారం రాత్రి న్యూ జీజీహెచ్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని అత్యవసర చికిత్స విభాగాన్ని పరిశీలించిన కలెక్టర్, అక్కడ రోగులకు అందుతున్న వైద్య సేవలు, సిబ్బంది అందుబాటు, రోగులకు సౌకర్యాలను పరిశీలించారు.అత్యవసర పరిస్థితుల్లో ఆసుపత్రికి వచ్చే రోగులకు తక్షణ వైద్యం అందేలా వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, ఇతర సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. రోగులు, వారి సహాయకులకు ఆసుపత్రిలో అవసరమైన సౌకర్యాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అనే అంశాన్ని కలెక్టర్ పరిశీలించారు.

## సిసి రోడ్లు శంకుస్థాపన

శంకుస్థాపన చేసిన మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు



ఇబ్రహీంపట్నం, ఆగస్టు 20(వార్తా ప్రభ ప్రతినిధి):కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఇబ్రహీంపట్నం 24వ డివిజన్ ఆర్టీసీ డిపో రోడ్డు, పూల కోట్లు గుంట ప్రాంతాలలో సిసి రోడ్లు మరియు డ్రైనేజీల అభివృద్ధి కొరకు డి ఎం ఎస్ నిధులతో 27 లక్షలు మంజూరుయినట్లు డివిజన్ కౌన్సిలర్ పులి అరుణ కుమారి /పులి దాస్ లు తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాలకు గురువారం కొండపల్లి మున్సిపల్ చైర్మన్ శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా చైర్మన్ చిట్టిబాబు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఉన్నటువంటి ఈ సమస్య శాశ్వతంగా పరిష్కారం ఏర్పడిందని అన్నారు. డిఎంఎఫ్ నిధులతో ఈ ప్రాంతం అభివృద్ధికి నిధులు మంజూరు చేసినట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ చనుమోలు నారాయణరావు, కొండపల్లి మున్సిపల్ పార్టీ అధ్యక్షుడు కరిమికొండ బాలాజీ, ప్రధాన కార్యదర్శి రావి ఫణి, కార్యదర్శి కూచిపూడి దిలీప్ కుమార్,మేడా శ్రీనివాసరావు,పులి వీరయ్య,బొక్కినాల బెనర్జీ, కాంట్రాక్టర్ కరెంటు శ్రీను, కొండపల్లి మున్సిపల్ ఏ ఈ మోస్మి గనియా, తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలు కురవాలని పెడనలో ముస్లింల ప్రత్యేక ప్రార్థనలు



పెడన ఆగష్టు 20 :(వార్తా ప్రభ ప్రతినిధి) అల్లాహ్(భగవంతుడు) కృపతో పెడన నియోజవర్గంలో వర్షాలు సమృద్ధిగా కురిసి రైతులతో పాటు అన్ని వర్గాల ప్రజలకు మేలు జరగాలని పెడన జామియా మసీదు కమిటీ అధ్యక్ష కార్యదర్శులు అబ్దుల్ ఖదీర్ అయుబ్ ఖాన్ పేర్కొన్నారు. గురువారం ఉదయం పెడనలోని అహలె సున్నత్ వల్జమాత్ ఈద్గాహ్ (పెద్ద ఈద్గాహ్)లో నమాజె ఇస్తిస్కా ( వర్షం కొరకు చేయు ప్రత్యేక నమాజ్) నిర్వహించారు. జామియా మసీదు ఇమం మహిఫూజ్ ఆలం ముస్లింలతో ప్రత్యేకంగా ప్రార్థనలు చేయించారు. అబ్దుల్ ఖదీర్ అయూబ్ ఖాన్ మాట్లాడుతూ ప్రస్తుతము రాష్ట్రంలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొనడం వలన రైతులతో పాటు అన్ని వర్గాల ప్రజలు సాగునీటికి త్రాగునీటికి అనేక రకాల ఇబ్బందులకు గురి అవుతున్నారని తెలిపారు. ఆరుగాలం శ్రమించి వేల రూపాయల ఖర్చు పెట్టి, వ్యవసాయం చేయబోయిన రైతు సోదరులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని పేర్కొన్నారు.. వర్షాభావ పరిస్థితులు ఇలాగే కొనసాగితే మనందరం కరువుకోరల్లోకి అడుగుపెట్టే ప్రమాదముందని తెలిపారు. సదరు పరిస్థితుల దృష్ట్యా మనందరం సర్వ సృష్టికర్త అయినటువంటి అల్లాహ్ ప్రసన్నత వైపు మరలాల్సి ఉందన్నారు. ప్రత్యేక ప్రార్థనలు మరియు నమాజ్ ద్వారా అల్లాహ్ ను ప్రసన్నంతో వర్షాలు కురిసి రైతులతో పాటు అన్ని వర్గాల ప్రజలకు మంచి జరగాలని కోరారు. ఈ కార్యక్రమంలో జామియా మసీదు కమిటీ సభ్యులతో పాటు పట్టణంలోని అన్ని మసీదులకు చెందిన ముస్లిం సభ్యులు పాల్గొన్నారు.

## ఆగమన శాస్త్ర పూజలతో ధ్వజస్తంభ ఇత్తడి తాపడం





విస్సన్నపేట ఆగష్టు 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)స్థానిక మండలంలోని పుట్రేల మారెమ్మ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో ఇటీవల వేదపండితులు నిర్ణయించిన బ్రహ్మ ముహూర్తంలో ఆగమన శాస్త్ర పూజల అనంతరం ఆలయ అర్చకులు వేద పండితుల సమక్షంలో పుణ్యాహవాచనము ధ్వజస్తంభ సంప్రోక్షణ ప్రాణ ప్రతిష్ట పూర్ణాహుతి వంటి ఆగమోక్త పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ధ్వజస్తంభానికి ఇత్తడి తాపడం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ టి శ్రీనివాసరావు, ఈవో వి డి డి ప్రసాద్, గ్రామ టిడిపి అధ్యక్షులు అరిగే శ్రీనివాసరావు తదితరులు పర్యవేక్షించారు.

## ఓటర్ల నుంచి పత్రాల స్వీకరణ...

గుడ్లవల్లేరు:ఆగష్టు 20 :(వార్తా ప్రభ ప్రతినిధి) అనామలీస్ ఓటర్లు నుంచి ధవీకరణ పత్రాలను ఎంపీడీఓ ఎండీ ఇమ్రాన్ స్వీకరించారు. గురువారం అనామలీస్‌కు సంబంధించిన ధవ పత్రాలను మండలంలోని సింగలూరు, చంద్రాల ఓటర్ల నుంచి ఆయన అందుకున్నారు. మండల పరిధిలో గుర్తించిన మొత్తం



3,204 అనామలీస్‌ను ఓటర్ల నుంచి ధవపత్రాలను అందుకునే కార్యక్రమం మరికొన్ని రోజులు కొనసాగుతుందని చెప్పారు. అనామలీస్‌కు సంబంధించి సంబంధిత వివరాలను పరిశీలించి, నిబంధనల ప్రకారం పారదర్శకంగా విచారణ ప్రక్రియను పూర్తి చేస్తామన్నారు. గ్రామ కార్యదర్శులు ఏజేఎల్ నరసింహారావు, సుధారాణి తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబాలను దత్తత తీసుకొని అభివృద్ధి చేసే వినూత్న కార్యక్రమమే పి4

● ఎంపీడివో బొజ్జగాని శ్రీనివాసరావు ● త్వరితగతిన పి4 కుటుంబాల ఫైనల్ లిస్ట్ తయారుచేసి పంపించండి ● ప్లానింగ్ డిపార్ట్మెంట్ అధికారి అభినవ్ ● జి.కొండూరు కమ్యూనిటీ భవనంలో బంగారు కుటుంబాలు ఎంపికపై వివోఏ లు, ఎస్ హెచ్ జి లీడర్లకు అవగాహన





జి.కొండూరు ఆగష్టు 20 :(వార్తా ప్రభ ప్రతినిధి):నిరుపేద కుటుంబాలను దత్తత తీసుకొని అభివృద్ధి చేసే వినూత్న కార్యక్రమమే పి4(పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్ట్‌నర్‌షిప్)అని ఎంపీడివో బొజ్జగాని శ్రీనివాసరావు వెల్లడించారు.స్థానిక మండల ప్రజా పరిషత్తు కమ్యూనిటీ భవనంలో ప్లానింగ్ డిపార్ట్మెంట్,ఆంధ్ర ప్రదేశ్ వారి అనుసంధానంతో జీరో పావర్టీ మిషన్ లో భాగం గా గ్రామీణ పేదరిక నిర్మూలనా సంస్థ(వెలుగు) జి.కొండూరు మండల సమాఖ్య ప్రసిడెంట్, సంకీర్తన వివో చందా హైమావతి ఆధ్వర్యంలో వెలుగు మండల సమాఖ్య సిసి షేక్.హఫీజా పర్యవేక్షణలో బంగారు కుటుంబాలు ఎంపికపై వివోఏ లు, ఎస్ హెచ్ జి లీడర్లకు గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సదస్సు కు ఎంపీడివో బొజ్జగాని శ్రీనివాసరావు, ప్లానింగ్ డిపార్ట్మెంట్ అధికారి అభినవ్, మైలవరం నియోజకవర్గం యంగ్ ప్రొఫెషనల్ సివిఏపి యూనిట్ ప్రతినిధి యమ్.రవిబాబు ఎంపీటీసీ-1 వేములకొండ శైలజ విచ్చేశారు.ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీనివాసరావు మాట్లాడుతూ జీరో పావర్టీ (వతీశ్రీాశీజవతీఎ) విధానంలో ఆర్థికంగా వెనుకబడిన నిరుపేద కుటుంబాలను 'బంగారు కుటుంబాలు'గా పిలుస్తారని తెలిపారు. సమాజంలో ఆర్థికంగా ఉన్నత స్థితిలో ఉన్న దాతలు, సంపన్నులు లేదా సంస్థలను మార్గదర్శులు గా వ్యవహరించి ఈ నిరుపేద కుటుంబాలను దత్తత తీసుకోవడం జరుగుతుం దని తెలియజేశారు.గ్రామసభలు, సర్వేలు మరియు సచివాలయాల ద్వారా అట్టడుగున ఉన్న అత్యంత పేద కుటుంబాలను 'బంగారు కుటుంబాలు'గా గుర్తిస్తారని తెలిపారు.జి. కొండూరు మండల వ్యాప్తంగా గతంలో 2789 కుటుంబాలను పి4 కుటుంబాలుగా గ్రామ సచివాలయ సిబ్బంది గుర్తించడం జరిగిందని, వీటిలో అర్హత ఉన్న కుటుంబాలు అలాగే అర్హత లేని కుటుంబాలను గుర్తించి ఫైనల్ రిపోర్టు తయారు చేయడం కోసం గ్రామీణ పేదరిక నిర్మూలనా సంస్థ ద్వారా ఆ సంస్థ సిసి లు గ్రామాలలో గ్రామసభలు ఏర్పాటుచేసి వివోఏ లు, ఎస్ హెచ్ జి లీడర్లకు అవగాహన కల్పించడం ద్వారా నిజమైన పి4కుటుంబాలను గుర్తించడం జరుగుతుందని ఎంపీడీవో శ్రీనివాసరావు వెల్లడించారు.

### త్వరితగతిన పి4 కుటుంబాల ఫైనల్ లిస్ట్ తయారుచేసి పంపించండి

-ప్లానింగ్ డిపార్ట్మెంట్ అధికారి అభినవ్

త్వరితగతిన పి4 కుటుంబాల ఫైనల్ లిస్ట్ తయారుచేసి పంపించాలని ప్లానింగ్ డిపార్ట్మెంట్ అధికారి అభినవ్ వెలుగు సిబ్బందికి సూచించా రు. ఫైనల్ లిస్టు తయారు చేసినట్లయితే బిఫోర్ కుటుంబాలను దత్తత తీసుకోవడానికి కోటీశ్వరు లు ముందుకు వస్తారని అన్నారు. నిబంధనల ప్రకారమే పి4 కుటుంబాలను గుర్తించాలని తెలిపారు.జి.కొండూరు గ్రామంలో గుర్తించిన పి4 కుటుంబల వివరాలను ఆయన పరిశీలించారు.

### పేద కుటుంబాలకు, దాతలకు మధ్య ప్రభుత్వం వారధిలా ఉంటూ పర్యవేక్షిస్తుంది:రవి బాబు

ప్రభుత్వం నేరుగా ఆర్థిక సాయం అందించదనీ, కేవలం దాతలకు,పేద కుటుంబాల కు మధ్య వారధిలా ఉంటూ పర్యవేక్షిస్తుందని మైలవరం నియోజకవర్గం యంగ్ ప్రొఫెషనల్ సివిఏపి యూనిట్ ప్రతినిధి యమ్.రవిబాబు పేర్కొన్నారు.దాతలు ఆయా కుటుంబాలకు ఉపాధి అవకాశాలు కల్పించడం, విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు ఇవ్వడం లేదా వైద్య చికిత్సకు ఆర్థిక సాయం చేయడం ద్వారా ఆ కుటుంబాన్ని పేదరికం నుంచి బయటపడేలా చేస్తారని రవి తెలిపారు.అత్యంత పేద కుటుంబాలను మాత్రమే 'బంగారు కుటుంబాలు'గా గుర్తించడం జరుగుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమం లో జి.కొండూరు క్లస్టర్ల సిహెచ్.దైవ కుమారి,ఇ.దయామని,కె.కుమారి, పి.సరస్వతి, పి.దుర్గా భవాని తదితరులు పాల్గొన్నారు.

# ఒత్తిడిని జయించి.. విధుల్లో రాణిద్దాం

- ప్రశాంత మనసుతోనే మెరుగైన పనితీరు - జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ - విజయవంతంగా స్ట్రెస్ మేనేజ్‌మెంట్ కార్యక్రమం






విజయవాడ, ఆగష్టు 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వివిధ సేవలు అందించే ఉద్యోగులు మానసిక ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని.. ఉద్యోగుల్లో ఒత్తిడి తగ్గించి, సానుకూల పని వాతావరణాన్ని పెంపొందించేలా ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.గురువారం నగరంలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయ సమావేశ మందిరంలో ఆకర్ష ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వర్ణ వార్డు కార్యాలయాలతో పాటు పీజీఆర్ఎస్ విభాగానికి చెందిన 50 మంది ఉద్యోగులకు ఒత్తిడి నిర్వహణపై అవగాహన కార్యక్రమం జరిగింది. సైకాలజిస్టు నండూరి వెంకట సుబ్బారావు రోజువారీ వృత్తి జీవితంలో ఒత్తిడి నిర్వహణకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ పని ఒత్తిడిని గుర్తించడం, దాన్ని నియంత్రించుకోవడం, సానుకూల ఆలోచనా విధానాన్ని అలవర్చుకోవడం, సమయాన్ని సమర్థవంతంగా నిర్వహించుకోవడం వంటి అంశాలు చాలా ముఖ్యమైనవన్నారు. ఉద్యోగులు తమ రోజువారీ జీవితంలో కొంత సమయాన్ని ఆహ్లాదకరమైన కార్యక్రమాలకు యోగా, ధ్యానం వంటి వాటికి కేటాయించడం ద్వారా మానసిక ఒత్తిడిని తగ్గించుకోవచ్చని, అదేవిధంగా పని ప్రదేశంలో పరస్పర సహకారం, స్నేహపూర్వక వాతావరణం, సానుకూల దృక్పథం ఉద్యోగుల పనితీరును మరింత మెరుగుపరుస్తాయని తెలిపారు. ఉద్యోగుల మానసిక ఆరోగ్యాన్ని దృఢపరిచేందుకు జిల్లా యంత్రాంగం చేస్తున్న కృషిలో ఆకర్ష ఫౌండేషన్ కృషి, భాగస్వామ్యం అభినందనీయమని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. కార్యక్రమంలో సైకాలజిస్టు డా. టీఎస్ రావు, కార్యక్రమం నోడల్ అధికారి జి.జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారంలో మండల పరిషత్ పాలకవర్గం కీలకపాత్ర...

గుడ్లవల్లేరు:ఆగష్టు 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)మండలంలోని వివిధ గ్రామాల్లోని సమస్యల పరిష్కారంలో మండల పరిషత్ పాలకవర్గం కీలకపాత్ర వహించిందని ఎంపీడీఓ ఎండీ ఇమ్రాన్ తెలిపారు. ఎంపీపీ కొడాలి సురేష్ అధ్యక్షతన గురువారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల పరిధిలో అమలవుతున్న వివిధ అభివద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులు, పారిశుధ్యం, తాగునీటి సరఫరా, విద్య, ప్రజా ఆరోగ్యం తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. సంబంధిత శాఖల అధికారులు తమ శాఖల పరిధిలో చేపడుతున్న కార్యక్రమాలు, సాధించిన ప్రగతి, ప్రజలకు అందుతున్న సేవలపై సభ్యులకు వివరించారు. 2021 సెప్టెంబర్ 9వ తేదీన ఏర్పడిన మండల ప్రజా పరిషత్ పాలకవర్గం ఐదేళ్ల పదవీ కాలాన్ని పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ఎంపీపీ సురేష్, ఎంపీటీసీ సభ్యులను ఘనంగా సన్మానించారు. సభ్యులను శాలువాలు, పుష్పగుచ్ఛాలు, జ్ఞాపికలతో సత్కరించారు. ఐదేళ్ల పదవీకాలంలో మండల అభివద్ధి కోసం వారు అందించిన సేవలు, ప్రజా సమస్యల పరిష్కారానికి చేసిన కషి, అధికార యంత్రాంగానికి అందించిన సహకారాన్ని ఈ సందర్భంగా ఎంపీడీఓ ఇమ్రాన్ అభినందించారు. ఎంపీపీ సురేష్ నాయకత్వంలో ఎంపీటీసీ సభ్యులు సమన్వయంతో పని చేస్తూ ప్రజల సమస్యలను మండల పరిషత్ దష్టికి తీసుకురావడంలో అభివద్ధి కార్యక్రమాలకు




సహకరించడంలో కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. పదవులు, పదవీ కాలాలు ముగిసినా ప్రజల కోసం చేసిన సేవలు, అభివద్ధి కోసం అందించిన సహకారం చిరస్థాయిగా గుర్తుండిపోతుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, మండల పరిషత్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# జన చైతన్యమే ముఖ్య ధ్యేయం...



గుడ్లవల్లేరు :ఆగష్టు 20 :(వార్తా ప్రభ ప్రతినిధి) జన చైతన్యమే ముఖ్య ధ్యేయమని ఎస్.ఐ ఎన్.వి.వి.సత్యనారాయణ అన్నారు. జన చైతన్య కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఆదేశాల మేరకు, గుడివాడ డీఎస్పీ పాల శ్రీనివాస్ ఉత్తర్వులు మేరకు, గుడివాడ రూరల్ సర్కిల్ ఇనట?స్పక్టర్ సోమేశ్వరావు పరివేక్షణలో కౌతవరం కానూరు దామోదరయ్య జెడ్పీ హైస్కూల్లో సుమారు 250 మంది విద్యార్ధిని, విద్యార్ధులకు గురువారం అవగహన సదస్సు నిర్వహించారు. రహదారి భద్రత, మహిళల భద్రత, బాలలపై జరిగే నేరాలు వంటి వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బందం, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులతో కలిసి భోజనం చేసిన తహశీల్దారు మస్తానయ్య



చేజర్ల ఆగష్టు 20 (వార్తాప్రభ) మండలంలోని చీర్లవారికండ్రిగ ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని చేజర్ల మండల తహశీల్దారు ఆర్.మస్తానయ్య తనిఖీ చేశారు.విద్యార్థులకు అందుతున్న భోజన నాణ్యత పరిశుభ్రతను పరిశీలించిన ఆయన విద్యార్థులతో కలిసి భోజనం కాసేపు విద్యార్థులతో ముచ్చటించారు.విద్యార్థుల మధ్య కూర్చొని భోజనం చేయడం ద్వారా భోజన నాణ్యతపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు.విద్యార్థులకు ఎల్లప్పుడూ నాణ్యమైన రుచికరమైన భోజనం అందించాలని సిబ్బందికి సూచించారు.ఈ సందర్భంగా చేజర్ల తహశీల్దారు వారు చూపిన ఈ ఆత్మీయతపై పలువురు అభినందనలు తెలిపారు.

## వీఎల్ఎస్ఐలో విస్తృత ఉపాధి అవకాశాలు



విజయవాడ పశ్చిమ ఆగష్టు 20 :(వార్త ప్రభ ప్రతినిధి) వీఎల్ఎస్ఐ రంగంలో విస్తృత ఉపాధి అవకాశాలు ఉనాయని, వాటిని వినియోగించుకోవాలని సీటూసీ టెక్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ రాజేంద్రప్రసాద్ సోమల అన్నారు. పొట్టిశ్రీరాములు చలవాది మల్లికార్జునరావు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ఈసీఈ, ఏఐ తదితర విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో వీఎల్ఎస్ఐ రంగంలో అవకాశాలు అంశంపై సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ వీఎల్ఎస్ఐ రంగంలో నూతన సాంకేతికత విస్తరిస్తున్న నేపథ్యంలో వాటిపై నైపుణ్యాలను పెంపొందించుకోవాలన్నారు. మారుతున్న కాలానుగుణంగా విద్యార్థులు ఉపాధి అవకాశాలకు ప్రభావితం చేసే అంశాలపై పట్టు సాదించాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి చిట్టా అమర్‌సుధీర్, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ శరవణకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మానవత సంస్థ ఆవిర్భావ దినోత్సవం




రాజాం, ఆగష్టు 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)మానవతా సంస్థ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా రాజాం శాఖ ఆధ్వర్యంలో గురువారం , విద్యానికేతన్ స్కూల్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ప్రారంభించిన శాంతి ర్యాలీ ని మున్సిపల్ కమిషనర్ ఏ రామచంద్ర రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ రామచంద్ర రావు మాట్లాడుతూ మానవత్వం నశించిపోతున్న ఈ తరుణంలో మన సంస్కృతి, సాంప్రదాయాలను, ఎందరో పోరాటాన్ని, వారి త్యాగనిరతిని, ఆశయాలను భావితరాలకు చెప్పే విధంగా రాష్ట్రవ్యాప్తంగా మానవతా సంస్థ కృషి చేస్తోందని, విశ్రాంత ఉద్యోగులు, భావజాలం ఉన్న వ్యక్తులు ఈ సంస్థలో సేవలందిస్తున్నారని, శాంతి స్థాపనకు మానవత్వంతో మానవతా సంస్థ చేస్తున్న సేవలు ప్రశంసనీయమని అన్నారు. సంస్థ చైర్మన్ కొత్తా సాయి ప్రశాంత్ కుమార్ , డైరెక్టర్లు బి వి అచ్యుత్ కుమార్, పెంకి చైతన్య కుమార్, ఉల్లాకుల నీలకంటేశ్వర యాదవ్ , మక్కా అప్పలనాయుడు ,అధ్యక్షులు గట్టి పాపారావు, కార్యదర్శి శిష్టి లక్షున్నా యుడు , తదితరులు మాట్లాడుతూ ప్రపంచశాంతి వర్ధిల్లాలిజాతీయ సమైక్యత వర్ధిల్లాలిహింస వద్దు -శాంతి ముద్దుపచ్చదనం - పరిశుభ్రతపర్యావరణం పరిరక్షిద్దాంప్లాస్టిక్ వాడకం నిషేధించాలి అనే నినాదాలతో ప్లకార్డులు , శాంతి నినాదాలతో ఆకర్షణీయమైన ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు బొచ్చ జానకిరావు , శాసపు సత్యనారాయణ , .జయదేవ్, రెడ్డి శ్రీనివాసరావు, ఆర్ వి జె నాయుడు, పండూరు వేణుగోపాలరావు, విద్యానికేతన్ స్కూల్స్ విద్యార్థులు, సంస్థ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయాన్ని రిటైర్డ్ ఐఏఎస్ అధికారులు నేడు సందర్శించారు. దాదాపు 50 మంది రిటైర్డ్ అధికారులు తమ కుటుంబాలతో సహా సచివాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా తెలంగాణ తల్లి విగ్రహం ముందు అందరూ గ్రూప్ ఫోటో దిగిన చిత్రం - వార్తా ప్రభ, హైదరాబాద్

# సత్వర న్యాయం కోసమే మధ్యవర్తిత్వం

**-11వ అదనపు జిల్లా న్యాయమూర్తి కుముదిని**




**గుడివాడ,ఆగష్టు 20 (వార్తాప్రభ) :** పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించేందుకు మధ్యవర్తిత్వ మార్గమే ఉత్తమమని 11వ జిల్లా అదనపు న్యాయమూర్తి ఎం. కుముదిని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఉత్తర్వుల ప్రకారం మీడియేషన్ ఫర్ ది నేషన్ 3.0 కార్యక్రమంలో భాగంగా గురువారం గుడివాడ పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. మీడియేషన్ ప్రాధాన్యంపై ప్రజలకు అవగాహన నిమిత్తం.. స్థానిక కోర్టు భవనం దగ్గర నుండి ఏలూరు రోడ్ వరకు సాగిన ఈ ర్యాలీలో న్యాయమూర్తులు, న్యాయవాదులు, న్యాయశాఖ సిబ్బంది, కక్షిదారులు, పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ క్రమంలో 11వ అదనపు జిల్లా న్యాయమూర్తి ఎం. కుముదిని మాట్లాడుతూ మీడియేషన్‌ను అందరూ ఉపయోగించుకోవాలనీ, న్యాయవాదులు కక్షిదారులకు చెప్పి మీడియేషన్‌కు తమ కేసులను రిఫర్ చేయించుకోవాలనీ, పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించేందుకు మధ్యవర్తిత్వ మార్గమే ఉత్తమమని అన్నారు. రాజీకి అవకాశం ఉన్న కేసులను పరిష్కరించుకుంటే ఉభయ పక్షాలకు న్యాయం జరుగుతుందన్నారు. భవిష్యత్తులో వివాదాలకు తావుండదని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సివిల్ జడ్జి సీని యర్ డివిజన్ ఎస్ వాసుదేవ్, ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) పి. గాయత్రి, అడిషినల్ జ్యుడిషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ డి అరుంధతి, స్పెషల్ జ్యుడిషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ డి సుధాకర్ పాల్గొన్నారు.

# బీసీలకు 33 శాతం పైగా రిజర్వేషన్లపై గుడివాడ జనసేన హర్షం

**● సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు ధన్యవాదాలు తెలిపిన గుడివాడ జనసేన బిసి సెల్ నాయకులు..**



**గుడివాడ,ఆగష్టు 20 (వార్తాప్రభ) :** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 33 శాతం పైగా రిజర్వేషన్లు కల్పిస్తూ కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై జనసేన బీసీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. బీసీల రాజకీయ, సామాజిక, ఆర్థిక అభ్యున్నతికి ఈ నిర్ణయం ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. గురువారం స్థానిక సత్యనారాయణపురం లోని జనసేన పార్టీ కార్యాలయంలో గుడివాడ జనసేన పార్టీ అధ్యక్షుడు మజ్జి శ్రీనివాస్‌తో పాటు బీసీ సెల్ నాయకులు మీడియాతో మాట్లాడారు. బీసీలకు స్థానిక ఎన్నికల్లో 33 శాతం పైగా రిజర్వేషన్లు కల్పించే నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు జనసేన నాయకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో బీసీలను కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే చూశారని నాయకులు విమర్శించారు. బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పి, ఆచరణలో మాత్రం బీసీ వర్గాలకు తీరని అన్యాయం చేశారని ఆరోపించారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీలకు అన్ని రంగాల్లో సముచిత ప్రాధాన్యత కల్పిస్తూ ముందుకు సాగుతోందని జనసేన నాయకులు అన్నారు. ముఖ్యంగా స్థానిక సంస్థల్లో బీసీల రాజకీయ ప్రాతినిధ్యం పెరిగేలా 33 శాతం పైగా రిజర్వేషన్లు కల్పించడం చారిత్రాత్మక నిర్ణయమని మజ్జి శ్రీనివాస్ & బిసి సెల్ నాయకులు పేర్కొన్నారు. మీడియా సమావేశంలో సుంకర వెంకట్, లోయ రాజా, పోలుకొండ వెంకటేశ్వరరావు, జాజుల సురేష్, నరసయ్య, గేదెల గణేష్, గులివెందుల శ్రీనివాసరావు, గేదెల కళ్యాణి, కనకదుర్గా తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.

# ఒకే సమయంలో రెండు విద్యా కోర్సులు అనే అంశంపై సమీక్ష





**మైలవరం,ఆగష్టు 20 (వార్తాప్రభ) :** స్థానిక డాక్టర్ లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఐక్యూఏసీ (IQAC) విభాగం ఆధ్వర్యంలో గురువారం ఫ్యాకల్టీ ఫోరం కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సపావటు మాధవి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అధ్యాపకులకు, విద్యార్థుల విద్యావకాశాలకు సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించారు. కళాశాల ఆంగ్ల విభాగ అధిపతి శ్రీమతి బి. సుభాషిణి ముఖ్య వక్తగా హాజరై, ఒకే సమయంలో రెండు విద్యా కోర్సులు (Pursuing two academic programmes at a time) అభ్యసించే విధానం,దాని ప్రామాణిక నిబంధనలు (SOPs) అనే అంశంపై సమగ్రంగా వివరించారు. యూజీసీ (UGC) మార్గదర్శకాల ప్రకారం విద్యార్థులు ఒకే విద్యా సంవత్సరంలో రెండు డిగ్రీలు లేదా డిప్లొమా కోర్సులను ఏ విధంగా పూర్తి చేయవచ్చో, తరగతుల హాజరు, పరీక్షల నిర్వహణకు సంబంధించిన నియమ నిబంధనలను ఆమె అధ్యాపకులకు తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సపావటు మాధవి మాట్లాడుతూ విద్యార్థులు తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవడానికి, ఉపాధి అవకాశాలను విస్తృతం చేసుకోవడానికి ఈ ద్వంద్వ డిగ్రీ విధానం ఎంతగానో దోహదపడుతుందన్నారు. అధ్యాపకులు విద్యార్థులకు దీనిపై తగిన మార్గదర్శనం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐక్యూఏసీ కో-ఆర్డినేటర్ షేక్ కరీముల్లా, వివిధ విభాగాల అధ్యాపకులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# బీసీ కులగణనపై నమ్మించి మోసగించడం తగదు !

**-ఐక్య వేదిక అధ్యక్షులు రావులకొల్లు**

**గుడివాడ,ఆగష్టు 20 (వార్తాప్రభ) :** ఈసారి జనగణనలో బీసీల కులగణన చేపడతామని కేంద్ర మంత్రిమండలి తీర్మానాన్ని ప్రకటించిన ప్రధాని నరేంద్ర మోడీ, జనగణన ఫార్మేట్లో ఆ ఊసే లేకుండా బీసీల కుల గణన జరుపకుండా దేశంలోని 80 కోట్ల మంది బీసీలను మోసగించారని ఐక్య వేదిక అధ్యక్షులు రావులకొల్లు వెంకట మల్లేశ్వరావు అన్నారు. ఈరోజు స్థానిక బిసి సంఘం కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆ మేరకు కేంద్రం పై విమర్శించారు. ఇంకా వారు ఆనాడు మాటిచ్చి ఈనాడు మాట తప్పడం అనే కేంద్రం వైఖరి బీసీలను మభ్య పెట్టేదిగా ఉందన్నారు. ఏప్రిల్ 1, 2026 న మొదటి దశలో భాగంగా కుటుంబాల లెక్కింపు జరిపినప్పుడు, ఓబీసీ కుటుంబాలను కూడా లెక్కించాలన్న తమ డిమాండును కేంద్రం పట్టించుకోలేదన్నారు. దీనిపై పార్లమెంటులో ప్రతిపక్షాలు నిలదీయగా, రెండవ దఫా జరిగే జనగణలలో బీసీ కులగణన చేపడతామని హామీ ఇచ్చి కూడా అమలు జరపలేదన్నారు. రెండవ దఫా ఆగస్టు 14న కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్ లోని 40 ప్రశ్నల్లో మీరు ఎస్సీలా/ ఎస్టీలా/ ఇతరులా అని అడిగారే తప్ప, ఓబీసీలా అని గాని/ ఓసీలా అని గాని కాలమ్ పెట్టలేదన్నారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం తామిచ్చిన గెజిట్ నోటిఫికేషన్ సవరించి, తెలంగాణ, బీహార్ తరహాలో ప్రతి కులానికి ఒక యూనిక్ నెంబర్ కేటాయించి, ఓబిసి కులగణన జరపాలనారు.

ఎన్నికల వాగ్దానం మేరకు ఏ రకమైన న్యాయపర చిక్కులు లేకుండా బీసీలకు 34 శాతం స్థానిక సంస్థల రిజర్వేషన్లను చట్టబద్ధంగా అమలు జరపాలని మల్లేశ్వరరావు ఖరాఖండిగా తేల్చి చెప్పారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి గుళిపల్లి ప్రభాకర్, ఆగస్తి ఆదివిష్ణు, బోయిన సోమశేఖర్, నైనవరపు శేషు బాబు, మండాడి శ్రీను, పలువురు బిసి నాయకులు పాల్గొన్నారు.

# "వసుధ" కు గిడుగు వారి సాహితీ సేవా పురస్కారం !



**గుడివాడ,ఆగష్టు 20 (వార్తాప్రభ) :** వ్యావహారిక భాషోద్యమ నాయకుడు గిడుగు రామమూర్తి జయంతి సందర్భంగా విజయవాడ లోని మల్లెతీగ సాహితీ సేవా సంస్థ పలువురు సాహితీ మూర్తులకు అందజేయ నున్న మల్లెతీగ - గిడుగు సాహితీ సేవా పురస్కారానికి గుడివాడ కు చెందిన కవి, రచయిత, జర్నలిస్ట్, విశ్రాంత యూనియన్ బ్యాంకు అధికారి వసుధ బసవేశ్వర రావు ను ఎంపిక చేసినట్లు నిర్వాహకులు కలిమిశ్రీ తెలిపారు. ఈ నెల 23 వ తేదీన విజయవాడ బందరు రోడ్డు లోని ఠాగూర్ గ్రంథాలయంలో ఉదయం నుంచి జరగనున్న సృజనోత్సవ కార్యక్రమంలో "వసుధ" కు పురస్కారాన్ని అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. ఇందులో వసుధ తో పాటు మరో తొమ్మిది మందికి ఈ సేవా పురస్కారాలను అందజేస్తారు.

# పారిశ్రామికవేత్తల దినోత్సవం సందర్భంగా ఏఎన్నార్ కళాశాలలో వర్క్ షాప్..

**గుడివాడ,ఆగష్టు 20 (వార్తాప్రభ) :** స్థానిక అక్కినేని నాగేశ్వరరావు కళాశాలలో ప్రపంచ పారిశ్రామికవేత్తల దినోత్సవం సందర్భంగా కళాశాలలో రెండు రోజుల వర్క్ షాప్ ఆగష్టు 19 & 20 తేదీలలో నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.జె.ఎస్. కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమములో మొదటి రోజు గుడివాడకు చెందిన వ్యాపారవేత్త అయిన చిట్టూరి శివ తేజ, ఆంధ్ర బ్యాంకు రిటైర్డ్ బ్యాంకు మేనేజర్ వసుధ బసవేశ్వర రావు లు విద్యార్థులతో వ్యాపారానికి సంబంధించిన కొత్త లోచనలు, పారిశ్రామికవేత్త లక్షణాలు, లక్ష్య సాధన నిర్ణయ తీసుకోవడంలో, సమాచార మార్పిడి, బిజినెస్ లో రిస్క్ తేసుకోవటం, ఆధునిక సాధనాలు, బ్యాంకులు యొక్క పని తీరు వ్యాపారమునకు కావలసిన లోన్స్ బ్యాంకు యొక్క వివిధ పథకాలు, ఇన్సురెన్సు స్కిమ్స్, పి.ఎం.ఎస్.బి.వై., పి.ఎం. జె.బి.వై., ప్రధాన మంత్రి ముద్ర యోజన పథకముల గురించి విద్యార్థులకు తెలియజేశారు. రెండవ రోజు వర్క్ షాపులో మా పూర్వ విద్యార్థులు బాక్స్ ఆఫీస్ రెస్టారెంట్ ఓనర్స్ కొత్తపల్లి పూర్ణ ప్రశాంత్, చిత్తజల్లు దీరజ్ పాల్గొని విద్యార్థులతో వ్యాపారమునకు అవుసరము అయిన గోల్ సెట్టింగ్, వనరుల వినియోగం, బడ్జెట్ కేటాయింపు, వినియోగదారుల సమీకరణ, మార్కెట్‌పై దృష్టి, ఉత్పత్తుల నాణ్యత, వినియోగదారుల సంతృప్తి, మార్కెట్ పరిశోధన, నూతన ఆలోచనలు ఒక



విజయవంతమైన వ్యాపారముకు అవసరమని విద్యార్థులలో అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ & కరెస్పాండెంట్ కె.ఎస్. అప్పారావు, పాలకవర్గ అధ్యక్షుడు యల్.ఆర్.కే. ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ బి.ఎస్.ఎస్. పద్మజ, ఎం.బి.ఎ. విభాదిపతి డాక్టర్ ఎం.బి. సువర్చల, పారిశ్రామికవేత్తల విభాగం సమన్వయకర్త ఎం.భరత్ కుమార్, అధ్యాపకులు, ఎం.బి.ఎ., ఎం.సి.ఎ. డిగ్రీ బి.కాం విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# వైజాగ్ ఓపెన్ నేషనల్ కరాటే ఛాంపియన్‌షిప్‌కు ఫ్రాంక్ హైస్కూల్ విద్యార్థులు




**హనుమాన్ జంక్షన్,ఆగష్టు 20 (వార్తాప్రభ) :** ఈ నెల 22, 23 తేదీల్లో విశాఖపట్నంలోని స్వర్ణ భారతి ఇండోర్ స్టేడియంలో నిర్వహించనున్న ఓపెన్ నేషనల్ కరాటే ఛాంపియన్‌షిప్ పోటీలకు హనుమాన్ జంక్షన్ ఫ్రాంక్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌కు చెందిన విద్యార్థులు ఎంపికయ్యారు. సబ్‌జూనియర్ విభాగంలో కుమిటే, కటాస్ రెండు విభాగాల్లో విద్యార్థులు అసరపల్లి తేజేశ్వర్, తీక్షికా పోటీల్లో పాల్గొననున్నారు. జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ కే. ఇస్సాక్ ప్రజీవ్, ప్రిన్సిపాల్ పి. అరుణశ్రీ అభినందించారు. గ్రామీణ ప్రాంతానికి చెందిన ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహిస్తూ జాతీయ స్థాయి పోటీలకు తీసుకెళ్తున్న కరాటే కోచ్ కట్టా సుధాకర్‌ను, విద్యార్థుల తల్లిదండ్రులను కూడా వారు అభినందించారు. విద్యార్థులు జాతీయ స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని పాఠశాల యాజమాన్యం ఆకాంక్షించింది.

# ఎన్‌ఎంఎంఎస్ స్కాలర్‌షిప్‌కు ఎంపికైన విద్యార్థులకు డాక్టర్ మొర్రి పిచ్చయ్య అభినందనలు



**గిద్దలూరు,ఆగష్టు 20 (వార్తాప్రభ) :** జాతీయ ప్రతిభా పరీక్షలో ప్రతిభ కనబరిచి స్కాలర్‌షిప్‌కు ఎంపికైన గిద్దలూరు పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, యాదవ బజార్‌కు చెందిన ఎనిమిదో తరగతి విద్యార్థులు హమీద్, ఫర్వీన్‌లను డాక్టర్ మొర్రి పిచ్చయ్య అభినందించారు. ఈ సందర్భంగా డాక్టర్ మొర్రి పిచ్చయ్య మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిభా పరీక్షకు సిద్ధమయ్యేందుకు అవసరమైన స్టడీ మెటీరియల్‌ను ఉచితంగా అందించడం జరిగిందని తెలిపారు. విద్యార్థుల పట్టుదల, క్రమశిక్షణతో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సిబ్బంది అందించిన ప్రోత్సాహం, మార్గదర్శకత్వం ఈ విజయానికి ప్రధాన కారణమని పేర్కొన్నారు. విద్యార్థుల విజయాన్ని అభినందిస్తూ హమీద్, ఫర్వీన్‌లకు పెన్నులను బహూకరించి, భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలను సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం ద్వారా వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందుతుందని, ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు అవసరమైన విద్యా సహాయాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ఆయన అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు నారాయణ, ఉపాధ్యాయులు రంగస్వామి, జీవన్, లీలావతి, అరుణ, గౌహర్, వాహిద్ తదితరులు డాక్టర్ మొర్రి పిచ్చయ్యను సన్మానించి విద్యార్థులకు అందిస్తున్న ప్రోత్సాహాన్ని అభినందించారు. "ప్రతిభకు ప్రోత్సాహం -- విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాట" అనే స్ఫూర్తితో విద్యార్థులను ప్రోత్సహిస్తున్న డాక్టర్ మొర్రి పిచ్చయ్య సేవలను పలువురు ప్రశంసించారు.

# ఎన్నికల నేపథ్యంలో లింగగూడెంలో పోలీసుల 'పల్లె నిద్ర'...




**పెనుగంచిప్రోలు,ఆగష్టు 20 (వార్తాప్రభ) :** రా బోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని సున్నితమైన గ్రామాల్లో శాంతిభద్రతలను పటిష్టంగా నిర్వహించడంతో పాటు ప్రజల్లో భద్రతా భరోసా కల్పించేందుకు పోలీసులు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. ఇందులో భాగంగా పెనుగంచిప్రోలు మండలంలోని లింగగూడెం గ్రామంలో బుధవారం 'పల్లె నిద్ర' కార్యక్రమంనిర్వహించారు. జగ్గయ్యపేట సీఐ వెంకటేశ్వర్లు, పెనుగంచిప్రోలు ఎస్సై కే. అర్జున్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది గ్రామంలో రాత్రి బస చేశారు. ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ముందస్తు చర్యలు చేపట్టడం, గ్రామంలో శాంతియుత వాతావరణాన్ని కొనసాగించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలోని సున్నిత ప్రాంతాలను పరిశీలిస్తూ, ప్రజలతో మాట్లాడి వారి సమస్యలు, భద్రతకు సంబంధించిన అంశాలను తెలుసుకున్నారు. ఎన్నికల సమయంలో ప్రతి ఒక్కరూ ప్రశాంతంగా తమ ఓటు హక్కునువినియోగించుకోవాలనిఎలాంటి ప్రలోభాలు, బెదిరింపులు లేదా వివాదాలకు పాల్పడకుండా పోలీసులకు సహకరించాలనిసూచించారు. ఎన్నికలు ప్రశాంతంగా పారదర్శకంగా జరగడమే పోలీసుల ప్రధాన లక్ష్యం. గ్రామాల్లో ప్రజలకు భద్రతపై పూర్తి నమ్మకం కల్పించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటాం అని సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై అర్జున్ పేర్కొన్నారు. సున్నిత గ్రామాల్లో పోలీసులే ప్రజల మధ్య బస చేస్తూ భద్రతా చర్యలు చేపట్టడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. పోలీసుల 'పల్లె నిద్ర' కార్యక్రమం ప్రజల్లో భద్రతా భావాన్ని పెంపొందించడంతో పాటు ఎన్నికల సమయంలో శాంతిభద్రతల పరిరక్షణకు దోహదపడుతుందని అధికారులు తెలిపారు.

# ముగిసిన బి ఎల్ ఓ ల సమావేశం





**విస్సన్నపేట,ఆగష్టు 20 (వార్తాప్రభ) :** స్థానిక మండల రెవెన్యూ కార్యాలయంలో మండల తాసిల్దార్ కే లక్ష్మీ కళ్యాణి అధ్యక్షతన సమావేశం జరిగింది. కొత్తగా నమోదు చేసుకునే దరఖాస్తుదారుల వెరిఫికేషన్ త్వరగా పూర్తి చేయాలని ఆమె ఆదేశించారు. గతంలో ఎస్ ఐ ఆర్ కార్యక్రమంలో భాగంగా పూర్తి చేసిన జాబితాలను సంబంధిత సచివాలయాలలో ప్రదర్శించిన సమాచారాన్ని బూత్ లు వారీగా ఆమె అడిగి తెలుసుకున్నారు.

# కింగా...కింగ్ మేకరా ??

**వేణు రాజకీయ భవిష్యత్తుపై ఊహాగానాలు**



**పెడన,ఆగష్టు 20 (వార్తాప్రభ) :** బొడ్డు వేణుగోపాలరావు రాజకీయ భవిష్యత్తుపై పలు ఊహాగానాలు సాగుతున్నాయి. పెడన పురపాలక సంఘం చైర్మన్ గా ఆయన ఆయన భార్య చెరొక సారి పని చేశారు. అలాగే బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ గా కూడా వ్యవహరించారు. గతంలో పార్టీకి సంబంధించిన అన్ని విషయాలలోనూ చురుకుగా వ్యవహరించిన ఆయన ప్రస్తుతం కొంతకాలంగా సైలెంట్ గా ఉంటున్నారు. అసెంబ్లీ ఎన్నికల తర్వాత పార్టీ లో ఆయన చురుకుగా వ్యవహరించిన దాఖలాలు తక్కువగా ఉన్నాయి. శాసనసభ్యులు పాల్గొన్న పార్టీ,అధికార కార్యక్రమాలకు కూడా ఆయన దూరంగా ఉన్నారు. కారణాలు ఏవైనా కావచ్చు. అవి ఇక్కడ అప్రస్తుతం. రాజకీయాలకు పార్టీకి సంబంధం లేని కొన్ని వ్యవహారాలలో మాత్రం కనిపిస్తున్నారు. (హిందూ స్మశాన వాటిక అభివృద్ధి చేనేత క్లస్టర్ ఏర్పాటు ).అయితే ఇటీవల పట్టణభివృద్ధి కోసం నిధులు రాగా వాటి పనుల సంఖుస్థాపన లో ఎంపీ ఎమ్మెల్యే తో కలసి పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో మున్సిపల్ ఎన్నికల సందడి రానే వచ్చింది. ప్రత్యక్ష పద్ధతిలో జరిగే చైర్మన్ ఎన్నిక కు సంబంధించి రిజర్వేషన్ ఏ కేటగిరీకి చెందుతుందో త్వరలోనే తేలనున్న నేపథ్యంలో అనంతరం ఆయన పాత్ర ఏంటి....ఎలా ఉండబోతుంది. అసలు ఉంటుందా ఉండదా...మరోసారి కింగ్ అవుతారా... లేక కింగ్ మేకర్ గా మిగిలిపోతారా ...? ఈ సందేహానికి సమాదానం ఆయనను అడిగినా ఈ విషయంలో ఇప్పటికిప్పుడు సూటిగా సమాధానం చెప్పే పరిస్థితి ఉండదు. అందుకనే సమాదానం ఏంటనేది కాలానికే వదిలేద్దాం...

# "సూపర్ 6" అంటే సూపర్ హిట్

**● అంకెల గారడీతో కాకుండా సంక్షేమ,అభివృద్ధితో ఆకట్టుకుంటున్న కూటమి ప్రభుత్వం**

**● శాసనసభలో ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కీలక ప్రసంగం**



**నందిగామ,ఆగష్టు 20 (వార్తాప్రభ) :** గురువారం శాసనసభలో 'సూపర్ 6' హామీల అమలు మరియు ప్రజా సంక్షేమంపై నందిగామ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య గళమెత్తారు. అసెంబ్లీలో ప్రసంగించే అవకాశం ఇచ్చినందుకు స్పీకర్ (అధ్యక్షుల వారి)కి ధన్యవాదాలు తెలియజేస్తూ ఆమె తన ప్రసంగాన్ని ప్రారంభించారు. ఎలక్షన్ల సమయంలో ప్రతిపక్షాలు "సూపర్ 6" అంటే నెరవేరని 'సూపర్ డ్రీమ్స్' (కలలు) అని ప్రచారం చేశాయని, కానీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే తమ అమలుతో "సూపర్ 6" అంటే "సూపర్ హిట్" అని ప్రజలే స్వయంగా నిరూపించారని ఎమ్మెల్యే సౌమ్య స్పష్టం చేశారు. కాగితాలపై హామీలు ఇవ్వడం విజయం కాదని.. ఆ హామీలు ఒక కుటుంబ జీవితంలో నిజమైన మార్పుగా మారినప్పుడే అసలైన విజయం లభిస్తుందని పేర్కొన్నారు.

**తల్లికి వందనం :** గత ప్రభుత్వంలో ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుకున్నా ఒకరికే ఆర్థిక సాయం అందించేవారని.. కానీ తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి 'తల్లికి వందనం' ద్వారా చదువుకు ఆర్థిక సాయం చేస్తామన్న మాటను నిలబెట్టుకుందని తెలిపారు. జులై 22న 64,76,000 మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో సొమ్ము జమ చేయడం జరిగిందన్నారు. ప్రతి బిడ్డకు ?15,000 కేటాయించి.. అందులో ఆ ?13,000 నేరుగా తల్లి ఖాతాలో, ?2,000 పాఠశాలల నిర్వహణకు కేటాయించామని వివరించారు. అంగన్‌వాడీ టీచర్లు, ఆయాల పిల్లలకు, అలాగే తల్లి లేని అనాథ పిల్లలకు కూడా ఈ పథకాన్ని వర్తింపజేసి ముఖ్యమంత్రి గారు దార్శనికత చాటుకున్నారని కొనియాడారు.

**అన్నదాత సుఖీభవ (రైతు సంక్షేమం) :** ఖరీఫ్ సీజన్ ప్రారంభానికి ముందే (జూన్ 20న) 46 లక్షల మంది రైతు అన్నల ఖాతాల్లో 'అన్నదాత సుఖీభవ' సొమ్ము జమ చేశామని తెలిపారు.

**స్త్రీ శక్తి -- ఉచిత బస్సు ప్రయాణం :** ఉచిత బస్సు ప్రయాణ పథకం ప్రారంభించి ఆగస్టు 15 నాటికి ఏడాది పూర్తి చేసుకుందని తెలిపారు. ఒక్క ఏడాదిలోనే మన ఆడబిడ్డల ప్రయాణ ఖర్చుల రూపంలో ?87 కోట్లు ప్రభుత్వం భరించిందని పేర్కొన్నారు. ఉద్యోగాలు, కళాశాలలకు వెళ్లే మహిళలకు ప్రతినెలా ?1,500 నుండి ?2,000 వంకు ఆదా అవుతోందని, ఆ సొమ్మును వారి కుటుంబ అవసరాలకు, మందులకు, పుస్తకాలకు ఉపయోగించుకుంటున్నారని తెలిపారు.

**దీపం పథకం ఒ పింఛన్ల పెంపు :** 'దీపం' పథకం ద్వారా ఉచిత గ్యాస్ సిలిండర్లు అందించడం వల్ల పొగలేని వంట ఇల్లు ఏర్పడి, మహిళల ఆరోగ్యానికి రక్షణ లభించిందన్నారు. సాధారణ పింఛన్‌ను ?3,000 నుండి ?4,000 కు, దివ్యాంగులకు ?6,000 కు, తీవ్ర వైకల్యం ఉన్నవారికి ?15,000 వరకు పెంచి ఆదుకుంటున్నామని తెలిపారు.

**యువతకు శ్వాసత ఉపాధి & పెట్టుబడులు :** తాత్కాలిక ఊరట కంటే యువతకు 'శాశ్వత ఉపాధి' ముఖ్యమని భావించిన సీఎం చంద్రబాబు నాయుడు రెండేళ్ల కాలంలో వందల కంపెనీలు, లక్షల కోట్ల పెట్టుబడులను రాష్ట్రానికి తీసుకువచ్చారని చెప్పారు. 25 నెలల్లో 25 లక్షల కోట్ల పెట్టుబడులు రాగా.. మెగా డీఎస్సీ ద్వారా 15,490 ఉపాధ్యాయ పోస్టులు, వేలాది కానిస్టేబుల్ ఉద్యోగాలను భర్తీ చేశామన్నారు. దేశంలోనే తొలిసారిగా జాబ్ క్యాలెండర్‌ను ప్రకటించిన ఘనత తమ ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు.

**ప్రజల వద్దకే ప్రభుత్వం -- లెక్క చెప్పే ధైర్యం :** తమ ప్రభుత్వం రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంలో 'డోర్ టు డోర్' తిరుగుతూ కేవలం 21 రోజుల్లో 61 లక్షలకు పైగా కుటుంబాలను కలిసి ఇచ్చే ప్రతి రూపాయికి లెక్క చెప్పే ధైర్యాన్ని ప్రదర్శించామని చెప్పారు. ప్రధాని మోదీ ఆశీస్సులతో, సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సహకారంతో ఎన్డీయే కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో 'సూపర్ 6'ను దిగ్విజయం (సూపర్ హిట్) చేసిందని కొనియాడుతూ తన ప్రసంగాన్ని ముగించారు.

# విద్యార్థుల లో చైతన్యం రావాలి:ఎస్ ఐ పైడిబాబు



**కృత్తివెన్ను,ఆగష్టు 20 (వార్తాప్రభ) :** కృష్ణాజిల్లా పోలీసు వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా గురువారం చైతన్యం అనే కార్యక్రమం ద్వారా విద్యార్థులను చైతన్య పరచడం కోసం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పల్లిపాలెం నందు కృత్తివెన్ను మండల సబ్ ఇన్స్పెక్టర్ పైడి బాబు ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించరు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు డ్రగ్స్ మాదకద్రవ్యాల పట్ల అవగాహన కలిగి ఉండాలని ర్యాగింగ్ కు దూరంగా ఉండాలని చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని పలు విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది అనంతరం రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కొప్పినీడి సూర్యప్రకాష్ మాట్లాడుతూ విద్యార్థులు బాల్యం నుండే చక్కటి ప్రణాళికలతో అవగాహన కలిగి విద్యనభ్యసించాలని చెడు అలవాటుకు దూరంగా ఉండాలని జాతీయ భావం కలిగి ఉండాలని వారు చేసే పనులు తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చే విధంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ హెచ్ ఎం ఎస్ పాదం రేఖ త్రివేణి దుర్గా జ్యోతి పూర్ణచంద్రరావు మరియు కానిస్టేబుల్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, గృహ వసతి కల్పించాలి: ఎమ్మెల్యే గళ్ళా మాధవి



**అమరావతి, ఆగష్టు 20 (వార్తాప్రభ) :** రాష్ట్రంలోని అక్రిడిటేషన్ కలిగిన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు లేదా గృహ వసతి కల్పించాలని గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళా మాధవి ప్రభుత్వాన్ని కోరారు. అసెంబ్లీ వర్షాకాల సమావేశాల్లో జీరో అవర్‌లో జర్నలిస్టుల సమస్యలను ఆమె సభ దృష్టికి తీసుకువచ్చారు. ప్రజాస్వామ్యానికి నాలుగో స్థంభంగా జర్నలిస్టులు పనిచేస్తున్నారని, ప్రజా సమస్యలు, సామాజిక అంశాలు, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని గళ్ళా మాధవి అన్నారు. క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా జర్నలిస్టుల్లో ఎక్కువ మంది పరిమిత వేతనాలతో పనిచేస్తున్నారని, సొంత ఇల్లు నిర్మించుకోవడం వారికి పెద్ద సమస్యగా మారిందని చెప్పారు. జర్నలిస్టులకు నిర్దిష్టమైన పని వేళలు లేకపోవడం, వృత్తిపరమైన ఒత్తిళ్లు కూడా వారి కుటుంబ జీవితంపై ప్రభావం చూపుతున్నాయని ఆమె పేర్కొన్నారు. ప్రభుత్వం అందించే ఆరోగ్య కార్డులు, గృహ వసతి వంటి సదుపాయాలు జర్నలిస్టులకు, వారి కుటుంబాలకు సామాజిక భద్రత కల్పిస్తాయని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ వంటి ప్రాంతాల్లో జర్నలిస్టుల కోసం కాలనీలు ఏర్పాటు చేసిన విషయాన్ని ఎమ్మెల్యే గుర్తుచేశారు. అదే విధంగా విభజిత ఆంధ్రప్రదేశ్‌లోనూ జర్నలిస్టులకు గృహ వసతి కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, గృహ వసతి కల్పించాలనే ఉద్దేశంతో గతంలో జి.ఓ. నంబర్ 67, 107లను ప్రభుత్వం జారీ చేసిందని గళ్ళా మాధవి తెలిపారు. ఆ ఉత్తర్వులను అమలు చేస్తూ రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో అక్రిడిటేషన్ కలిగిన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు లేదా గృహ వసతి కల్పించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును అసెంబ్లీ వేదికగా కోరారు. జర్నలిస్టుల సంక్షేమానికి ప్రత్యేక దృష్టి సారించి, అర్హులైన ప్రతి జర్నలిస్టుకు పారదర్శకంగా గృహ వసతి కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

# మైలవరం నియోజకవర్గంలో రూ.13.44 కోట్లతో రహదారుల అభివృద్ధి..

● ఏపీ రూరల్ రోడ్స్ స్ట్రెంగ్తనింగ్ ప్రాజెక్ట్ కింద నిధులు మంజూరు ● మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు వెల్లడి ● కవులూరులో రూ. 1.65కోట్లతో సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే









**జి.కొండూరు,ఆగష్టు 20 (వార్తాప్రభ) :** మైలవరం నియోజకవర్గం లోని గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని మైలవరం శాసనసభ్యులు, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వసంత వెంకట కృష్ణప్రసాదు తెలిపారు.ఏపీ రూరల్ రోడ్స్ స్ట్రెంగ్తనింగ్ ప్రాజెక్ట్ కింద మైలవరం నియోజకవర్గానికి మొత్తం రూ.13.44 కోట్ల నిధులు మంజూరయ్యాయని ఆయన వెల్లడిం చారు. ఈ నిధుల్లో భాగంగా జి.కొండూరు మండలం కవులూరు గ్రామంలో ఐటీ రోడ్డు నుంచి కవులూరు వరకు సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.1.65 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న పనులకు ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు బుధవారం సాయంత్రం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు మెరుగుపడితే ప్రజల రాకపోకలు సులభతరం కావడంతో పాటు వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్లకు తరలించేందుకు, విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు, ప్రజలకు రవాణా సౌకర్యాలు మరింత మెరుగుపడతాయని పేర్కొ న్నారు. గతంలో ఇబ్బందులు ఎదుర్కొన్న రహదారులను గుర్తించి దశలవారీగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. కవులూరు–శాంతినగర్ రహదారి నిర్మాణంతో గ్రామ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం అందుబాటులోకి వస్తుందని, ముఖ్యంగా వర్షాకాలంలో ఎదు–రయ్యే ఇబ్బందు లు తగ్గుతాయని అన్నారు.నాణ్యతా ప్రమాణాల ను పాటిస్తూ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం కౌలూరు గ్రామంలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఈఈ రమణయ్య, డిఈ సరస్వతి,ఏఈ రాఘవ రెడ్డి, ఎంపీడీవో బొజ్జగాని శ్రీనివాసరావు, తహశీల్దార్ రిబ్కా రాణి, టిడిపి మండల పార్టీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వివేములకొండ వెంకటేశ్వరరావు, లంక నాగేశ్వరరావు,జిల్లా కార్యదర్శి పజ్జూరు రవికుమార్ కవులూరు గ్రామ టీడీపీ నాయకు లు, కార్యకర్తలు,మండలంలోని వివిధ గ్రామాల కు చెందిన టీడీపీ నాయకులు సుకవాసి శ్రీహరి, పచ్చిగోళ్ళ బాలకృష్ణ, మంగలంపాటి వెంకటేశ్వ రరావు,బూరుసు శివ,కాంట్రాక్టర్ పూర్ణ చంద్రరావు, స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, అధికారులు,కవులూరు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# యూపీఎస్సీ సివిల్స్ మెయిన్స్‌కు పటిష్ట ఏర్పాట్లు

● ప్రతి విషయంలోనూ అత్యంత జాగ్రత్తగా ఉండాలి ● అలసత్వానికి తావులేకుండా విధులు నిర్వర్తించండి ● అధికారులకు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశాలు




**విజయవాడ, ఆగష్టు 20 (వార్తాప్రభ) :** యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) సివిల్ సర్వీసెస్ మెయిన్ పరీక్షలు ఈ నెల 21వ తేదీ నుంచి 30వ తేదీ వరకు జరుగుతాయని.. ఈ నేపథ్యంలో పటిష్ట ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. గురువారం కలెక్టర్ లక్ష్మీశ యూపీఎస్సీ ఇన్స్పెక్షన్ ఆఫీసర్ ఎన్.రాజేశ్వరరావుతో కలిసి కలెక్టరేట్ శ్రీ పీవీఎస్ రెడ్డి హాల్‌లో సివిల్స్ మెయిన్స్‌పై ప్రత్యేక సమన్వయ సమావేశం నిర్వహించారు. కస్టోడియన్, లైజనింగ్ అధికారులతో పాటు వెన్యూ సూపర్వైజర్లు, రెవెన్యూ, వైద్య ఆరోగ్యం, పోస్టల్, ప్రజా రవాణా, విద్యుత్ తదితర శాఖల అధికారులు సమావేశంలో పాల్గొనగా పరీక్షల్ని విజయవంతంగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నగరంలోని ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ గవర్నమెంట్ జూనియర్ కళాశాలలో 124 మంది అభ్యర్థులు పరీక్షలు రాసేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ నెల 21న పేపర్–1 ఎస్సే, 22న జీఎస్–1, జీఎస్–2, 23న జీఎస్–3, జీఎస్–4, 29న భారతీయ భాష, ఇంగ్లిష్, 30వ తేదీన ఆప్షనల్ సబ్జెక్టులకు ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 గంటల నుంచి 5.30 గంటల వరకు పరీక్షలు జరుగుతాయన్నారు. పరీక్ష కేంద్రంలో అభ్యర్థులు ప్రశాంతంగా పరీక్ష రాసేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని.. బందోబస్తు, తాగునీరు, నిరంతర విద్యుత్ సరఫరా, వైద్య శిబిరం తదితరాలకు సంబంధించి ఆయా శాఖల అధికారులు అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. యూపీఎస్సీ నిబంధనలను తు.చ. తప్పకుండా పాటించేలా చూడాలన్నారు. మొబైల్ అప్లికేషన్ ద్వారా అభ్యర్థుల ముఖ ఆధారిత గుర్తింపు ప్రక్రియ విషయంలో జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. అభ్యర్థులు పరీక్ష కేంద్రాలకు సకాలంలో చేరుకునే విధంగా వివిధ ప్రాంతాల నుంచి పరీక్షా కేంద్రానికి బస్సులను నడిపే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజారవాణా శాఖ అధికారులను ఆదేశించారు. పరీక్ష నిర్వహణకు సంబంధించి 91549 70454 నంబరుతో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. సమావేశంలో డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం, విజయవాడ ఆర్డీవో వెన్నెల శ్రీను, సమన్వయ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు పి. గోవిందుపై దాడికి పాల్పడిన గుడివాడ కృష్ణను అరెస్టు చేయాలి

● జర్నలిస్టు సంఘాల ఆధ్వర్యంలో ధర్నా ● జర్నలిస్టులకు రక్షణ కల్పించాలని డిమాండ్



**విశాఖపట్నం, ఆగష్టు 20 (వార్తాప్రభ) :** పూసపాటిరేగ విశాలాంధ్ర విలేఖరి పి. గోవిందుపై దాడికి వ్యతిరేకంగా జర్నలిస్టులు కదం తొక్కి నిరసన గళమెత్తారు . కర్రలతో దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడిన గుడివాడ కృష్ణను తక్షణమే అరెస్టు చేయాలని జర్నలిస్టు సంఘాల నేతలు డిమాండ్ చేశారు. ఈ మేరకు నగరంలోని జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద గురువారం ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. పి. గోవిందు పూసపాటిరేగలో భూ అక్రమాలపై వార్తలు రాయడంతో కక్ష కట్టి భూ కబ్జాలకు పాల్పడుతున్న పి. గోవిందు ఈ దురాగతానికి దిగారన్నారు. అతను ఓ రాజకీయ పార్టీలో స్థానికనేతగా ఉన్నాడని తెలుస్తుందని తక్షణమే అతన్ని ఆ పార్టీ నుండి బహిష్కరించాలని కోరారు. గోవిందుపై దాడికి పాల్పడినట్టు ఫోటోలు, వీడియోలు ఉన్నప్పటికీ ఇప్పటివరకు అతన్ని అరెస్టు చేయలేదని ఆరోపించారు. జర్నలిస్టులకు రక్షణ కల్పించడంలో ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు . ఇది మీడియా స్వేచ్ఛపై దాడి అని , మీడియా స్వేచ్ఛను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు జర్నలిస్టులపై దాడుల నివారణ కమిటీలు గత 10 ఏళ్ళుగా పెండింగ్ లో ఉన్నాయని తక్షణమే ఆ కమిటీలను రాష్ట్ర ప్రభుత్వం పునరుద్ధరించాలని కోరారు .ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. రామచంద్ర రావు,ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు కె. రాము, ప్రధాన కార్యదర్శి కె .చంద్రమోహన్, జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు, లోకల్ న్యూస్ పేపర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పి. సత్యనారాయణ, ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు రాజు, అనిల్ , సూర్య ప్రకాష్ , జగదీష్, విశాలాంధ్ర బుక్ హౌస్ మేనేజర్ సనపల నరసింహం, విశాలాంధ్ర పత్రిక బ్యూరో చీఫ్ పి. రామకృష్ణ, కె.పరశురాం, గౌతమ్, కె .నరసింహం, దేవి శ్రీ,ఆర్, అబ్బాస్ , ఎర్రయ్య రెడ్డి, కిషోర్,పి. సతీష్ ,బి.ఏ .నాయుడు, శ్రీలత,ఎం. శ్రీహరి , రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# వడ్డెరలకు రాజ్యాధికారం కావాలి-చల్లా లక్ష్మణ్

● వడ్డెర్లను ఎస్టీ జాబితాలో చేర్చాలి ● ఇబ్రహీంపట్నం ఫెర్రీ పవిత్ర సంగమం వద్ద వడ్డెర్ల సమీక్షా సమావేశం







**విజయవాడ/ఇబ్రహీంపట్నం,ఆగష్టు 20 (వార్తాప్రభ) :** వడ్డెర సామాజిక వర్గం అభివృద్ధి చెందాలంటే అందుకు రాజ్యాధికారం ఒక్కటే సరైన మార్గమని ఆంధ్రప్రదేశ్ సూర్యావంశ వడియారాజుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షు లు చల్లా లక్ష్మణ్ అన్నా రు.ఇబ్రహీంపట్నం ఫెర్రీ పవిత్ర సంగమం వద్ద బుధవారం సాయంత్రం ఆంధ్రప్రదేశ్ సూర్యావంశ వడియారాజుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి వేముల నాగరాజు, గుంజి నాగరాజు ఆధ్వర్యంలో వడ్డెరుల సమీక్షా సమావేశం జరిగింది.ఈ సమావేశానికి చల్లా లక్ష్మణ్,సంఘం రాష్ట్ర యువజన అధ్యక్షులు ఎండి హెచ్ పవన్ కళ్యాణ్,సీనియర్ నాయకులు కృష్ణయ్య హాజరయ్యారు.రాష్ట్ర యువజన అధ్యక్షులు ఎండి హెచ్ పవన్ కళ్యాణ్ అధ్యక్షతన జరిగిన సమీక్ష సమావేశంలో చల్లా లక్ష్మణ్ మాట్లాడుతూ వడ్డెర సామాజిక వర్గాన్ని ఎస్టీ జాబితాలో చేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు.వడ్డెర్లు సామాజికంగా, ఆర్థికంగా, విద్యాపరంగా అత్యంత వెనుకబడి ఉన్నారని, వారికి ఎస్టీ రిజర్వేషన్లు వర్తింపజేస్తేనే నిజమైన న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. విద్యా రంగంలో కేజి నుండి పీజి వరకు రిజర్వేషన్ కల్పించాలని కోరారు.10 తరాల పేదరికాన్ని పోగొట్టాలంటే చదువే ఆయుధమని,ప్రతి వడ్డెర బిడ్డ బాగా చదువుకోవాలని పిలుపునిచ్చారు. ఆర్థికంగా ఎదగాలంటే కాంట్రాక్టు పనుల్లో వడ్డెరలకు మొబిలైజేషన్ అడ్వాన్స్ ఇవ్వాలని, వడ్డెర కాంట్రాక్టర్లకు ప్రాధాన్యత ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. సీనియర్ నాయకులు మల్లె కృష్ణయ్య మాట్లాడుతూ వడ్డెర సామాజిక వర్గం నేటికీ విద్య, ఉద్యోగ, వైద్య, ఆర్థిక, రాజకీయ రంగాల్లో వెనుకబడి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. మనలో ఐక్యత లేకపోవడం వల్లనే రాజకీయ పార్టీలు మనల్ని ఆర్థికంగా, రాజకీయంగా ఎదగనివ్వడం లేదని అన్నారు. తాతలు తండ్రులు ఎన్నో సంఘాలు పెట్టి, ఎన్నో ఉద్యమాలు చేసినా ఇప్పటివరకు మనకు సరైన అవకాశాలు దక్కలేదని పేర్కొన్నారు.వడ్డెర సామాజిక వర్గం అభివృద్ధి చెందాలంటే ముందు గా రాజ్యాధికారం సాధించాలని స్పష్టంచేశారు. అసెంబ్లీలో, పార్లమెంట్ లో మన సమస్యలను ప్రస్తావించే ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు మననుండే ఉండాలన్నారు.సంక్షేమ పథకాలు, కార్పొరేషన్ నిధులతో సరిపెట్టకుండా చట్టసభల్లో మన గళం వినిపించే ప్రజా ప్రతినిధులు కావాలని పిలుపునిచ్చారు.సమీక్షా సమావేశం అనంతరం ఉమ్మడి కృష్ణా జిల్లా వడియారాజుల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా నిమించడం జరిగింది.సూర్యావంశ వడియారాజుల సంక్షేమ సంఘం ఉమ్మడి కృష్ణాజిల్లా అధ్యక్షులుగా జి.కొండూరు గ్రామానికి చెందిన బూర్సు శివ ఏకగ్రీవంగా నియామకమయ్యారు.ఈ సందర్భం గా శివ మాట్లాడుతూ రాజకీయంగా ఎదిగితేనే ఆర్థికంగా బలపడతామని,ఆర్థికంగా బలపడితేనే సమాజం లో గౌరవం దక్కుతుందని అన్నారు.ప్రతి వడ్డెర బిడ్డ రాజకీయ చైతన్యంతో ముందు కు రావాలని, వర్గంలో ఐక్యత పెంచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షులు బత్తుల లక్ష్మీకాంతాయ్య,రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రటరీ గుంజి నాగరాజు, కొండపల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు ఇర్ల దుర్గారావు,గుంజి శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.


# దోమల నివారణకు ప్రతి శుక్రవారం డ్రైడే గా పాటించాలి..




**కాకినాడ,ఆగష్టు 20 (వార్తాప్రభ) :** రాష్ట్ర ప్రభుత్వం సూచనలు మేరకు దోమల నివారణకు ప్రతి శుక్రవారం డ్రైడే గా పాటించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ కె. అనిత పిలుపునిచ్చారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారి కార్యాలయము నందు "ప్రపంచ దోమల దినోత్సవం నిర్వహించడము జరిగినది". ఈ సందర్భాన్ని పురస్కరించుకొని మలేరియా నిర్మూలనపై "కలిసి చర్యలు చేపట్టడం: దోమల ముప్పును తట్టుకోగల సమాజాల నిర్మాణం" అనే నినాదాన్ని జిల్లా వ్యాప్తంగా అన్ని పీహెచ్సి / యూపీహెచ్సి పరిధిలో వైద్యాధికారుల ద్వారా వివిధ శాఖల మరియు వైద్య సిబ్బంది సమన్వయముతో అవగాహనా కార్యక్రములను ప్రజలను చైతన్య పరిచేలా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. కె. అనిత మాట్లాడుతూ 2027 నాటికి స్థానికంగా మలేరియా వ్యాప్తి లేకుండా పటిష్టమైన చర్యలు చేపట్ట వలసినదిగా వివిధ శాఖల సమన్వయంతో కృషి చేయాలనీ వైద్య సిబ్బందికి సూచించారు, తద్వారా 2030 నాటికీ ప్రపంచ వ్యాప్తంగా మలేరియా నిర్మూలన జరుగుటకు దోహదపడుతుందని వైద్య సిబ్బందికి సూచించారు. మరియు వారు మలేరియా నిర్ధారణ పరీక్షలు విధిగా చేయించుకొని పూర్తీ చికిత్స జరిగేటట్టు భాధ్యత వహించాలని వైద్య సిబ్బందికి సూచించారు. దోమలు వృద్ధిచెందే ఆవాసాలను గుర్తించి తగిన నివారణా చర్యలు చేపట్టాలని మరియు ఫ్రైడే డ్రై డే కార్యకామమును సమర్ధవంతముగా నిర్వహించి దోమ ద్వారా వ్యాపించే వ్యాధులను అరికట్టుటకు తగిన చర్యలు చేపట్టాలని సిబ్బందికి సూచించారు. ఈ సందర్భముని పురస్కరించుకొని జిల్లా మలేరియా అధికారి డా.డిహెచ్. ప్రత్యూష మాట్లాడుతూ అనాఫిలిస్ ఆడదోమ ద్వారా మలేరియా వ్యాప్తి చెందుతుందని సర్ రోనాల్డ్ రోస్ గారు గుర్తించిన ఈ రోజును ప్రపంచ దోమల దినోత్సవంగా పాటించడం జరుగుచున్నదని చెప్పినారు, మరియు దోమలు పుట్టకుండా మరియు కుట్టకుండా చేసి దోమలద్వారా వచ్చే మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, మెదడువాపు, బోదకాలు వంటి వ్యాదులనుంచి రక్షణ పొందుదామని చెప్పినారు. అనంతరం వైద్య ఆరోగ్య సిబ్బంది తో ర్యాలీ నిర్వహించడము జరిగినది, ఈ కార్యక్రమములో డిఎల్టీఓ డా.ఎస్. చలమయ్య,డిఐవో డా.కెవి. సుబ్బరాజు,డిఎంవో డా. డిహెచ్. ప్రత్యూష,ఎంవో ఎఫ్ఆర్టిసి డా. ఎమ్. రవి,ఆర్బీఎస్కె నోడల్ ఆఫీసర్ డా. వి. అరుణ, సంచార చికిత్స నోడల్ ఆఫీసర్ డా. ప్రశాంతి, హెల్త్ ఎడ్యుకేషన్ ఎక్సటెంక్షన్ ఆఫీసర్ కె. సూర్య చంద్రరావు,డిప్యూటీ డీఈఎంవో కె. కృష్ణప్రసాద్, సబ్ యూనిట్ ఆఫీసర్స్ పీఎస్. ప్రకాశరావు, ఎన్. రమేష్ మరియు మలేరియా, ఫైలేరియా ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# టిడిఆర్ బాండ్ల కుంభకోణం నిందితులపై చర్యలు చేపట్టాలి

–శాసనసభలో ప్రస్తావించిన శాసనసభ్యులు వనమాడి కొండబాబు



**కాకినాడ,ఆగష్టు 20 (వార్తాప్రభ) :** గత వైసీపీ ప్రభుత్వ హయాంలో కాకినాడ సిటి నియోజకవర్గం నందు గత పాలకులు చేపట్టిన టిడిఆర్ బాండ్ల కుంభకోణం నిందితులపై చర్యలు చేపట్టాలని కాకినాడ సిటి ఎమ్మెల్యే వనమాడి కొండబాబు బుధవారం శాసనసభలో ప్రస్తావించారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వ హయాంలో గత ప్రజాప్రతినిధులు ప్రభుత్వ,ప్రైవేటు స్థలాలపై టిడిఆర్ బాండ్లు పేరుతో సుమారు రూ.660 కోట్లు ప్రజాధనాన్ని దోచుకున్నారని, టిడిఆర్ బాండ్లు కుంభకోణంపై విజిలెన్స్ విచారణ కూడా చేపట్టడం జరిగిందని కానీ కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాల కావస్తున్న నేటి వరకు టిడిఆర్ బాండ్ల రూపంలో ప్రభుత్వ ధనాన్ని దోచుకున్న నిందితులపై ఎటువంటి చర్యలు తీసుకోవడం జరగలేదని, ఇప్పటికైనా టిడిఆర్ బాండ్లు కుంభకోణం చేపట్టిన నిందితులపై చర్యలు తీసుకోవాలని ప్రశ్నించారు. డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు సమాధానం ఇస్తూ గతంలో కూడా టిడిఆర్ బాండ్ల కుంభకోణంపై శాసనసభలో చర్చించడం జరిగిందని విజిలెన్స్ విచారణ కూడా చేపట్టడం జరిగిందని, త్వరలోనే నిందితులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు.

# బాపులపాడు జెడ్పీ హైస్కూల్‌లో కమిషనర్ ఆకస్మిక తనిఖీ



**హనుమాన్ జంక్షన్,ఆగష్టు 20 (వార్తాప్రభ) :** బాపులపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కమిషనర్ ఆఫ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పి. రంజిత్ భాషా గురువారం మధ్యాహ్నం ఆకస్మికంగా సందర్శించారు. ఆయనతో పాటు సమగ్ర శిక్ష అసిస్టెంట్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ కుముదిని సింగ్ కూడా పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో జరుగుతున్న 'మన బడి--మన భవిష్యత్' అభివృద్ధి పనులను కమిషనర్ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. బొమ్ములూరు నెక్స్‌జెన్ ఫీడ్స్ ఎండీ అడుసుమిల్లి సుబ్రహ్మణ్యం అందించిన రూ.10 లక్షల విరాళంతో నిర్మించిన సమావేశ మందిరాన్ని పరిశీలించారు. విద్యాభివృద్ధికి దాత అందించిన సహకారాన్ని, దాతృత్వాన్ని కమిషనర్ అభినందించారు. అనంతరం పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి, విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి వారి సమాధానాలను తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం నుంచి అందాల్సిన పుస్తకాలు, ఇతర విద్యా సామగ్రి తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో విద్యార్థులకు అనేక మౌలిక సదుపాయాలు కల్పిస్తూ అభివృద్ధికి కృషి చేస్తున్న పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ సుంకర స–ుభాష్ చంద్రబోస్, కన్వీనర్ వీరమాచినేని సత్యప్రసాద్‌ను కమిషనర్ అభినందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ముత్తేవి శ్రీనివాస్ పాఠశాలలో అమలవుతున్న వివిధ ప్రభుత్వ పథకాలు, చేపడుతున్న అభివృద్ధి పనులు, విద్యార్థులకు కల్పిస్తున్న సదుపాయాలను కమిషనర్ రంజిత్ భాషాకు వివరించారు. పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల సంక్షేమానికి తీసుకుంటున్న చర్యలను కమిషనర్ అభినందించారు.

# బాపులపాడు మండల నూతన ఎంఈఓ--2గా శ్రీనివాస్



**హనుమాన్ జంక్షన్,ఆగష్టు 20 (వార్తాప్రభ) :** బాపులపాడు మండల నూతన మండల విద్యాశాఖ అధికారి--2 (ఎంఈఓ--2)గా బాపులపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న ముత్తేవి శ్రీనివాస్ గురువారం మండల విద్యాశాఖ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి రామ్ బాల్ సింగ్ నూతనంగా బాధ్యతలు చేపట్టిన ముత్తేవి శ్రీనివాస్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. బాపులపాడు మండలంలో విద్యా ప్రమాణాల మెరుగుదలకు, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు, ప్రభుత్వం అమలు చేస్తున్న విద్యా కార్యక్రమాలను సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లేందుకు ఆయన కృషి చేయాలని ఆకాంక్షించారు. ఎంఈఓ--2గా బాధ్యతలు స్వీకరించిన ముత్తేవి శ్రీనివాస్ మాట్లాడుతూ మండలంలోని విద్యాభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. పాఠశాలల అభివృద్ధి, విద్యార్థుల ప్రగతి, ఉపాధ్యాయులకు అవసరమైన సహకారం అందించడంపై ప్రత్యేక దృష్టి సారిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ కార్యాలయ సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొని శ్రీనివాస్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada, Andhra Pradesh and Published from D.No.30-22-3/11, Beside Union Bank Of India, Kotha Vantena Road, Seetaramapuram, Vijayawada - 520004, A.P. Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188